
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 161 పేజీలు: 10+4 వెల: 6.50


టీమిండియా హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్ 3లో

క్రికెటర్ సిరాజ్‌కు ఇంటిస్థలం, ప్రభుత్వ ఉద్యోగం 7లో

'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోజిల్ ది ఫస్ట్‌కాల్డ్'తో సత్కరించిన పుతిన్



మాస్కోలో 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోజిల్ ది ఫస్ట్‌కాల్డ్'తో మోడీని సత్కరిస్తున్న పుతిన్

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌరపురస్కారం

**మాస్కో, జులై 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రష్యా దేశ అత్యున్నత పురస్కారం ప్రధానంచేసింది. రష్యాలో అత్యంత ముఖ్యమైన పౌరపురస్కారం అయిన "ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసిల్‌ది ఫస్ట్ కాల్డ్"ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధానిమోడీ మెడలో వేసి సత్కరించారు. భారత రష్యా దేశాలమధ్య మైత్రీబంధం, భాగస్వామ్యం మరింతగా పెంపొందేందుకు ప్రధానిమోడీ అవిరళ కృషిచేసారని పుతిన్ పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న ప్రధాని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, రష్యా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు జరిగిన సత్కారం 140 కోట్ల >>2

# రహదార్లకు అడ్డులేదు

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

### భారత్‌మాల పథకంలో ఆర్ఆర్ఆర్‌ను చేపట్టాలి

### మన్నెగూడ రహదారి పనులను మొదలుపెట్టండి

### తెలంగాణ డ్రైపోర్ట్-బందర్ పోర్టు-ఎక్స్‌ప్రెస్ వే

### ఎన్‌హెచ్ఎ అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ



మంగళవారం హైదరాబాద్‌లో ఎన్‌హెచ్ఎ అధికారులతో భేటీ అయిన సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఎ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్‌హెచ్ఐ ప్రాజెక్ట్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సిఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూసేకరణతో పాటు తలెత్తుతున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీశాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు >>2

## నేటి నుంచి రైతు భరోసా సదస్సులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై9:** రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో బుధవారం నుంచి తెలంగాణలో రైతు భరోసా సదస్సులు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వర్క్‌షాప్ జరుగనుంది. ఈ సదస్సుల్లో అన్నిమండలాల నుంచి వ్యవసాయ శాఖ అభిప్రాయాలు తీసుకో నుంది. రైతులు, రైతు సంఘాలప్రతినిధులు, ఇతరుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతు సదస్సులు నిర్వహిస్తూ... అభిప్రాయాలు సేకరించనున్నారు. బుధవారం ఖమ్మంలోని రైతుభరోసా సదస్సులో ముగ్గురు మంత్రులు పాల్గొననున్నారు.



## అనర్హుల నుండి రైతుబంధు రికవరీ!

### నోటీసులు ఇచ్చేందుకు సిద్ధం

### సర్కార్ కీలక నిర్ణయం

### ఖజానాకు నిధుల సమీకరణ యత్నం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఆదాయ వనరులను సేకరించేందుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా పన్నుల లీకేజీలను అరికట్టడం, భూముల విలువ పెంపు, భూముల తనఖా తదితర మార్గాల ద్వారా నిధులను సేకరించే పనిలో ఉన్న ప్రభుత్వం తాజాగా రైతు బంధు నిధులపైన కూడా దృష్టిసారించింది. గత ప్రభుత్వ హయంలో అక్రమంగా రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పొందిన వారినుండి ఆ సొమ్మును తిరిగి రికవరీ చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది.

ఇందులో భాగంగా ఆర్ ఆర్ యాక్టును (రెవెన్యూ రికవరీ యాక్ట్)ను ప్రయోగించాలని భావిస్తోంది. తద్వారా రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల మేర అదనపు నిధులను సేకరించేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సాగు భూములు కాని కొన్నింటికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో రైతుల బంధు పెట్టుబడి సాయాన్ని అక్రమంగా పొందిన వారి నుండి తిరిగి వసూలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం వెంచర్లకు, వ్యవసాయేతర భూములకు రైతు భరోసా (రైతు బంధు) ఇవ్వకూడదని ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది. దీనిపై రైతుల అభిప్రాయాలను ప్రస్తుతం వ్యవసాయ శాఖ సేకరిస్తోంది. ఇదే సమయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వేలాది మంది అనర్హులు రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పొందినట్లు నిర్ధారించింది.

40 ఏళ్ల క్రితమే ప్లాట్లు చేసి అమ్మేసిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నట్లు నమోదు చేయించి లబ్ధిపొందినట్లు ప్రభుత్వ ఆదేశాలో వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో ప్రభుత్వం అటువంటి వాటిపై కొరఢా ఝుళిపించేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టరు ఒక్క కేసులో దాదాపు 20 లక్షల రూపాయల వరకూ రికవరీ చేసేందుకు ఆదేశాలు ఇవ్వడం చర్చనీయంశమైంది. ఘట్కేసర్ మండలంలో ఒకరు 33 ఎకరాలను గతంలోనే అమ్మేసి, అందులో లేఅవౌట్లు వేసినా పట్టాదారు పాస్ పుస్తకంలో ఇంకా సాగు చేస్తున్నట్లు నమోదు చేయించి గడచిన ఐదేళ్లుగా 20 లక్షల రూపాయల వరకూ రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పొందినట్లు గుర్తించిన కలెక్టరు ఈ మొత్తంలో నాన్ అగ్రికల్చర్‌గా మారిన ల్యాండ్‌కు సంబంధించిన మొత్తం సొమ్ము 16.80 లక్షల రూపాయలన రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వసూలు చేయాలని లేఖ నంబరు 1/1115/2024 ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించడం ఇప్పుడు సంచలనం అయింది.

ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వెంచర్లు, ప్లాట్లుగా వేసి అమ్మేసిన, ఇల్లీగల్ అనుమతులు తదితర వాటి ద్వారా రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పొంది వారి నుండి జిల్లా కలెక్టర్లు తిరికి రికవరీ చేసేందుకు అవసరమైన ఉత్తర్వులను ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.



మంగళవారం మహబూబ్‌నగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## ఆగస్టు తర్వాతే 'స్థానికం'

### డిఎస్సీ పోస్టుపోన్ చేస్తే నిరుద్యోగులకే నష్టం

### నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే కెటిఆర్, హరీష్ ఆమరణ దీక్ష చేయాలి

### విద్యార్థుల శవాల మీద బిఆర్ఎస్‌ను నడిపించారు

### మహబూబ్‌నగర్‌లో కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 9 ప్రభాతవార్త:** ఆగస్టు నెలలో రుణమాఫీ చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో సమీక్ష ఏఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన పార్టీ ప్రధాన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు భుజాలపై జెండాలు మోసి పార్టీని నిలబెట్టి, మూడేళ్లపాటు తనవెంటే ఉండి, ఇవాళ సీఎం కుర్చీలో కూర్చోబెట్టారని కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. కార్యకర్తలు కష్టపడితే తామంతా ఉన్నతమైన పదవుల్లో ఉన్నామని రేపురానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపిలు కష్టపడి కార్యకర్తలను సర్పంచ్‌లుగా గెలిపించాలని ఆదేశించారు. 2009లో కెసిఆర్ ఎంపిగా గెలిపిస్తే పాలమూరును ఎండబెట్టాడని ఆరోపించారు. తాను కార్యకర్తల్లో ఒకడినే >>2

## 25వేల గ్రామ సమైక్య సంఘాలకు కోటి సాయం

### సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, జులై 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాలలో 25వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వర్లుఉ చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం వనమహోత్సవం, మహిళా శక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాంఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత >>2



ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కెటిఆర్. చిత్రంలో హరీష్, సురేష్‌రెడ్డి తదితరులు

## ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి రారమ్మంటున్న రేవంత్

### మా హయాంలో ఫిరాయింపులు లేవు, విలీనమే

### రాష్ట్రపతిని కలిసేందుకు ఢిల్లీ వచ్చాం, సుప్రీంలో కేసు వేస్తాం

### హస్తినలో హరీష్‌తో కలిసి మీడియాతో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు సురేశ్‌రెడ్డి, దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కెటిఆర్ మంగళవారంనాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దానిని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు. ఆయారాం... గయారం సంస్కృతికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఏపీలో పలుమార్లు ఫిరాయింపు లను ప్రోత్సహించిందన్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని తాము పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. బిజెపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తోందని ఆరోపిస్తోన్న రాహుల్‌గాంధీ తెలంగాణలో మాత్రం తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చేరికల విషయంలో నైతికత, అనైతికత అనే దానికంటే జరుగుతున్న చేరికలు చట్టబద్ధమా? కాదా? అనేది ముఖ్యం అన్నారు. నైతికత మాకే కాదు, అందరికీ ఉండాలన్నారు. పార్టీ ఫిరాయింపులకు, పార్టీ విలీనానికి తేడా ఉందన్నారు. ఈ విషయం అందరూ గుర్తించుకోవాలని చెప్పారు. మా >>2

## రైల్వే లంచం కేసులో మరో 'పెద్ద చేప'!

### విచారణ వేగవంతం చేసిన సిబిఐ 7లో

## ఫోర్జరీ సంతకాలతో రూ. 26 లక్షలు స్వాహా

**ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త:** ఖమ్మం డిఈవో కార్యాలయం సాక్షిగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఫోర్జరి సంతకాలు చేసి రూ.26 లక్షలు స్వాహా చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లాకలెక్టరేట్‌లోని డిఈవో కార్యాలయంలో సర్వశిక్ష అభియాన్ విభాగంలో రామకృష్ణ అనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గత కొంత కాలంగా ఫోర్జరి సంతకాలు చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించి తన ఖాతాలోకి మళ్లించుకున్నారు. అర్బన్ తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్‌లో డిఈవో, ఇతర అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఖాతాను ఓపెన్ చేశారు. పాఠశాలల హెచ్ఎం అదే >>2



## జలాశయాలు వెలవెల

### 'నైరుతి' వర్షించినా నిండని ప్రాజెక్టులు

### కృష్ణా గోదావరి బేసిన్‌లో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 779.15 టిఎంసిలు


### తెలుగురాష్ట్రాల ప్రస్తుత నీటి నిల్వ 213.16 టిఎంసిలు

### గతేడాది 285.75 టిఎంసిలు

### ఆలమట్టిలో 45.25 టిఎంసిల వరద నీరు చేరినా తెలుగు నేలపై కాలుమోపని కృష్ణమ్మ

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాలలో నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా వర్షించినా గోదావరి, కృష్ణా నది బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో నీళ్ళు చేరుకోకపోవడంతో సాగు, తాగు నీటి ఇబ్బందులు నానాటికి పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాలోని కృష్ణా, గోదావరి బేసిన్‌లో 779.15టింసిల గరిష్ఠ నీటి సామర్థ్యం కలిగిన బహుళార్థకసాధక ప్రాజెక్టులతోపాటు చిన్న మధ్యతరహా జలాశయాలు ఉండగావాటిలో కేవలం 213.16 టిఎంసిల నీటినిల్వలు మాత్రమే ఉన్నాయి. గత ఏడాది జూలై 9న మొత్తం జలాశయాల్లో 285.75 టిఎంసిల నీరు ఉండేది. గత ఏడాది కంటే 72.59 టి ఎంసిల నీరు తక్కువగా ఉంది. అంటే తెలంగాణలో జూన్ 1 నుంచి జూలై 9 వరకు సాధారణంగా 218.6మి.మి. వర్షాపాతం నమోదు కావాల్సి వుండగా 183.9మి,మి వర్షం కురిసింది. జోగులాంబ, వనపర్తి, నారాయణపేట జిల్లాలలో అత్యధిక వర్షాపాతం నమోదుకాగా మరో 12 జిల్లాలో అధిక వర్షాపాతం కురిసింది. మిగితా తెలంగాణ జిల్లాలో సాధారణ వర్షాపాతం కురిసింది. ఎక్కడ కూడా దుర్భిక్షపూరితమైన లోటు వర్షం నమోదు కాలేదు. చెరువులు, కుంటలు వంటి చిన్ననీటి తరహా జలాశయాల్లో >>2

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో భద్రతాలోపాలపై మంత్రుల సమీక్ష 6లో


మంగళవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత
# పౌరపురస్కారం

>> భారతీయులకు జరిగిన సత్కారమని, శతాబ్దాలుగా కొనసాగుతున్న రెండుదేశాల మైత్రీబంధానికి చిహ్నామని మోడీ అన్నారు. పుతిన్ నాయకత్వంలో భారత రష్యాల సంబంధాలు మరింత పటిష్టం అయ్యాయని ఇరుదేశాల ప్రజలమధ్య కూడా భాగస్వామ్యం మరింత పెరుగుతుందని మోడీ అన్నారు. భారత్ రష్యా భాగస్వామ్యం ఎంతో సంక్లిష్టమైనదని, శాంతిసుస్థిరతపైనే రెండుదేశాలకు ఎంతో నమ్మకం ఉందని ఈదిశగా ఉభయులం నిర్మాణాత్మక కృషిచేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఈదిశగానే పనిచేస్తామని ప్రధాని అన్నారు.
మోడీకి ప్రధానంచేసిన 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంధ్రూది అపోఎసిల్ ది ఫస్ట్ కాల్డ్'ను 1698లో ఏర్పాటు చేసారు. సార్‌పీటర్‌ది గ్రేట్ ఈ అవార్డును సెయింట్‌ఆంధ్రూ గౌరవార్ధాం ఏర్పాటుచేసారు. సెయింట్ ఆంధ్రూ మొట్టమొదటి జీసస్ అపోసిల్,రష్యా ప్యాట్రన్ సెయింట్ అని చెపుతారు. ప్రధానిమోడీకి ఈ పౌరపురస్కారం గ్రాండ్ హాల్ ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంధ్రూ వేదికగానే జరిగింది.

## ఫోర్జరీ సంతకాలతో రూ. 26 లక్షలు స్వాహా

>> విధంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి సంతకాలను సైతం ఫోర్జరి చేసి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఈ ఖాతాలోకి మళ్లించారు. గత పద్నాలుగు సంవత్సరాలుగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న అనుభవం ఉండటంతో బ్యాంకులో తన పలుకుబడిని ఉపయోగించి బ్యాంక్ సిబ్బంది సహాయ సహకారాలతో దాదాపు 26లక్షల నిధులు స్వాహా చేసినట్లు డిఈవో సోమశేఖర శర్మ గుర్తించారు.
పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినప్పటికి ఆయా పాఠశాలల అభివృద్ధి పనులు జరగకపోవడం కేటాయించిన నిధులు ఇంకా పాఠశాలలకు బదలాయింపు జరగకపోవడంపై పాఠశాలల హెచ్‌ఎం ఎస్‌ఎంసి సభ్యులు డిఈవో కార్యాలయానికి వచ్చి విచారించారు. దీంతో తేరుకున్న డిఈవో సోమశేఖర శర్మ వెంటనే స్పందించి సంబంధిత సెక్షన్‌ను పర్యవేక్షిస్తున్న రామకృష్ణను పిలిచి వివరాలు అడిగారు. దీంతో జరిగిన వ్యవహారం మొత్తం రామకృష్ణ వెల్లడించారు.
ఇంకా ఏ మేరకు నిధులు స్వాహా అయ్యాయో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించారు. ఫోర్జరి సంతకాలతో నిధులు స్వాహా చేసినట్లు గుర్తించారు. దీంతో డిఈవో సోమశేఖర శర్మ త్రిటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రామకృష్ణ ఆనారోగ్య సమస్యతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.

## ఎపికి డెప్యూటేషన్‌పై వెళుతున్న సుబ్బారాయుడు
### సిఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై9:** తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ స్టేట్‌కు డిప్యూటేషన్‌పై వెళుతున్న ఐపిఎస్ అధికారి ఎల్.సుబ్బారాయుడు మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను ఎపికి డిప్యూటేషన్‌పై వెళుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడికి రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్వీస్‌లో చక్కటి పనితీరుతో అక్కడి ప్రజల మన్ననలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## గుంతకల్లు సీనియర్ డిఎఫ్‌ఎంగా పగడాల వి.రామిరెడ్డి

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుతకల్లు సీనియర్ డిఎఫ్‌ఎంగా పగడాల వి.రామిరెడ్డిని నియమిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. భారతీయ రైల్వే చరిత్రలో సంచలనం సృష్టించిన సిబిఐ లంచం ఉదంతం కేసులో అరెస్టు అయిన సీనియర్ డిఎఫ్‌ఎంకుందా ప్రదీప్‌బాబు స్థానంలో, రైల్వే విధులు నిర్వహణకు ఎలాంటి అవరోధం ఏర్పడకుండా రైల్వే వర్క్‌షాపుల విభాగపు డిప్యూటీ ఎఫ్ అండ్ సిఏఓగా పని చేస్తున్న పగడాల వి.రామిరెడ్డిని నియమించారు.

## సమైక్య సంఘాలకు కోటి సాయం

>> అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, జిఏడి కార్యదర్శి రఘునందన్‌రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ, గృహనిర్మాణశాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, సెర్ప్ సిఈఓ దివ్య, మున్సిపల్ శాఖ డైరక్టర్ గౌతమ్, లా సెక్రటరీ తిరుపతిలు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:09/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 147812
2nd Prize Rs.1000000/- 478356
3rd Prize Rs.7000/- 97720
4th Prize Rs.3500/-
12085 12798 35817 44422 50619
70082 72330 84141 88998 97135
5th Prize Rs.200/-
0244 0514 3967 4730 4756
4808 5464 7499 8481 9621
6th Prize Rs.100/-
0053 0151 0949 0971 1401
2102 3724 6232 7327 8780
7th Prize Rs.50/-
061 199 275 347 410
554 670 750 842 943
8st Prize Rs.100000/- 147812
9st Prize Rs. 50000/- 47812
10st Prize Rs. 30000/- 7812
11st Prize Rs. 1000/- 812
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SA 889313
2nd Prize Rs.1000000/- 883593
3rd Prize Rs.7000/- 29672
4th Prize Rs.3500/-
01745 13327 42130 63146 69961
79011 80970 86932 90986 95027
5th Prize Rs.200/-
0457 1270 4451 4662 5131
6130 6377 7378 8479 9299
6th Prize Rs.100/-
0692 0869 2171 2326 3142
5276 5330 5453 6489 8809
7th Prize Rs.50/-
096 143 237 350 481
540 607 752 875 909
8st Prize Rs.100000/- 889313
9st Prize Rs. 50000/- 89313
10st Prize Rs. 30000/- 9313
11st Prize Rs. 1000/- 313
12st Prize Rs. 100/- 13
13st Prize Rs. 10/- 3

DrawDate on:09/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KL 927893
2nd Prize Rs.1000000/- 267517
3rd Prize Rs.7000/- 95544
4th Prize Rs.3500/-
09263 10317 10427 33076 36707
53523 53894 56707 81178 93679
5th Prize Rs.200/-
2246 3479 4383 4639 5418
5698 6675 7813 8041 9027
6th Prize Rs.100/-
1361 1921 2084 4028 4983
5674 6032 6510 7012 7942
7th Prize Rs.50/-
080 175 228 370 476
528 628 763 871 954
8st Prize Rs.100000/- 927893
9st Prize Rs. 50000/- 27893
10st Prize Rs. 30000/- 7893
11st Prize Rs. 1000/- 893
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 280969
2nd Prize Rs.1000000/- 127659
3rd Prize Rs.7000/- 48261
4th Prize Rs.3500/-
04902 19509 21881 37322 44348
51365 54882 79682 87282 92573
5th Prize Rs.200/-
0481 2114 3985 4533 4683
5678 6108 6499 7269 9896
6th Prize Rs.100/-
0571 1579 2959 4808 5013
6015 6071 6928 7052 9634
7th Prize Rs.50/-
035 143 263 390 486
538 658 776 835 931
8st Prize Rs.100000/- 280969
9st Prize Rs. 50000/- 80969
10st Prize Rs. 30000/- 0969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

DrawDate on:09/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- EJ 418625
2nd Prize Rs.1000000/- 519805
3rd Prize Rs.7000/- 16987
4th Prize Rs.3500/-
07399 32987 52453 55685 61851
75552 83073 99802 99824 99832
5th Prize Rs.200/-
0270 0581 0700 1138 1756
2049 3191 4777 6127 8961
6th Prize Rs.100/-
1672 2546 3691 4426 5071
5513 5646 6345 7715 8663
7th Prize Rs.50/-
021 137 234 318 469
510 678 753 826 927
8st Prize Rs.100000/- 418625
9st Prize Rs. 50000/- 18625
10st Prize Rs. 30000/- 8625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- KB 073166
2nd Prize Rs.1000000/- 993409
3rd Prize Rs.7000/- 80267
4th Prize Rs.3500/-
03623 12783 21284 32201 38943
52780 65428 78054 80924 81396
5th Prize Rs.200/-
0187 2488 2784 3148 4754
5024 6439 8978 9583 9974
6th Prize Rs.100/-
1872 2429 2935 2962 4332
5356 8021 8606 8921 9669
7th Prize Rs.50/-
043 105 260 380 491
558 667 751 820 925
8st Prize Rs.100000/- 073166
9st Prize Rs. 50000/- 73166
10st Prize Rs. 30000/- 3166
11st Prize Rs. 1000/- 166
12st Prize Rs. 100/- 66
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:09/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 872929
2nd Prize Rs.7000/- 65610
3rd Prize Rs.3500/-
15714 22195 38201 38259 66144
69888 73877 78538 84112 94838
4th Prize Rs.200/-
1708 2956 3751 4172 5035
5130 5195 8439 8756 9798
5th Prize Rs.100/-
0103 2212 2850 4978 5030
6638 6760 7081 8959 9636
6th Prize Rs.50/-
038 180 258 337 469
520 699 770 836 923

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 714108
2nd Prize Rs.7000/- 30932
3rd Prize Rs.3500/-
17603 18423 21104 35840 38915
40814 47706 73037 86120 94632
4th Prize Rs.200/-
1225 3680 3965 4038 4760
4824 4937 5347 6585 8522
5th Prize Rs.100/-
0112 0934 2231 2368 2777
3026 4538 6036 6342 8491
6th Prize Rs.50/-
054 131 256 311 424
506 624 745 836 913

DrawDate on:09/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 955513
2nd Prize Rs.7000/- 27255
3rd Prize Rs.3500/-
10772 11177 15609 28532 48435
60243 69376 73115 76952 97386
4th Prize Rs.200/-
0853 2571 3529 3971 4608
4963 5019 7651 7759 9518
5th Prize Rs.100/-
0355 0361 1609 4341 5131
5156 6064 6578 7790 8860
6th Prize Rs.50/-
068 139 220 373 485
549 606 738 891 975

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 772604
2nd Prize Rs.7000/- 78910
3rd Prize Rs.3500/-
06388 10405 12115 12941 16292
20021 30867 47526 56251 97868
4th Prize Rs.200/-
0920 3685 3934 4474 4723
6089 6102 8263 9030 9701
5th Prize Rs.100/-
1254 1547 2245 3489 6151
6315 8314 8340 8490 9548
6th Prize Rs.50/-
010 141 271 371 497
556 678 769 869 992

DrawDate on:09/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 347925
2nd Prize Rs.7000/- 82247
3rd Prize Rs.3500/-
14736 25154 36313 47168 58709
69265 69776 71689 82658 93340
4th Prize Rs.200/-
0399 1056 2831 3584 4047
4252 8089 9104 9147 9188
5th Prize Rs.100/-
1313 2932 2946 3892 4140
4809 5596 6862 6932 7984
6th Prize Rs.50/-
044 136 241 332 482
518 674 752 863 916

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 135934
2nd Prize Rs.7000/- 79676
3rd Prize Rs.3500/-
13421 24464 35676 46332 57398
68800 79194 81968 92428 92997
4th Prize Rs.200/-
2817 2851 3609 6168 7250
7266 7274 7613 8709 9212
5th Prize Rs.100/-
0643 1177 1453 4726 5099
6570 6606 7313 7785 9711
6th Prize Rs.50/-
074 159 270 354 470
547 608 708 873 929

# రహదార్లకు అడ్డులేదు

>> సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి.. అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్‌మాల పథకంలో ఆర్‌ఆర్‌ఆర్‌ను చేపట్టాలని ప్రధానమంత్రి మోడీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయా న్ని వారికి గుర్తుచేశారు. ఔటర్‌రింగ్ రోడ్,రీజనల్ రింగ్ రోడ్ మధ్య లో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సిఎం తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రైపోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందు కోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సిఎం విచారించారు. మహారాష్ట్ర,కర్ణాటకతో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు.మ రాష్ట్రంలో రహదారుల నిర్మానం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సిఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీంను ముఖ్యమంత్రి ఆదేశించారు. 1.మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ(ఎన్‌హెచ్-163జీ) కారిడార్ నిర్మాణానికి భూముల అప్పగింత 2. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల(ఎన్‌హెచ్-63) భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం 3. వరంగల్-కరీంనగర్(ఎన్‌హెచ్-563) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి,ఫ్లైయాష్ సేకరణ 4. ఎన్‌హెచ్-44తో కాళ్లకల్-గుండ్లపోచంపల్లి రహదారి ఆరు వరుసల విస్తరణకు భూ సేకరణ 5.జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతోతలెత్తుతున్న సమస్యల పరిష్కారం 6.ఖమ్మ-దేవరపల్లి,ఖమ్మం-కోదాడ రహదారుల నిర్మాణంలో పోలీస్ భద్రత ఏర్పాటు.

## ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి రారమ్మంటున్న రేవంత్

>> హయాంలో పార్టీల విలీనం జరిగిందన్నారు. పార్టీ ఫిరాయించిన కేకేపై రాజ్యసభ చైర్మన్ అనర్హత వేటు వేస్తారనే భయంతోనే ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేశారని చెప్పారు. రాష్ట్రంలో అయితే స్పీకర్ నిర్ణయం తీసుకోరనే భావనతో ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించడం లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ ఏకంగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఆటోమెటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగానలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెసన వాటిని నెరవేర్చలేదన్నారు. 2లక్షల ఉద్యోగాలు,రుణమాఫీ హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు,ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని,ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయంలో న్యాయనిపుణులుచ,రాజ్యాంగ నిపుణులతో చర్చించేందుకే తాను, హరీశ్‌రావు రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్నామని వివరించారు. సుప్రీంకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఇదే రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవరిస్తోందని మండిపడ్డారు. పార్టీ ఫిరాయించిన వారిని రాళ్లతో కొట్టిచంపాలని రవేంత్‌రెడ్డి చెప్పారని, మరి ఇప్పుడు ఎవరు ఎవరిని రాళ్లతో కొట్టాలో రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్‌గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారని... ఆచరణలో రాజ్యాంగానికి విరుద్దంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒక్కో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారని అంటూ మండిపడ్డారు.


అసోంలోని నాగోన్ జిల్లాలో మంగళవారం వరదబాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# జలాశయాలు వెలవెల

>> కూడా నీరు చేరకపోవడంతో సాగు,తాగునీటికి ఇంకా వేసవిని తలపిస్తునే ఉంది. గోదావరి,కృష్ణనదులు వాటి ఉపనదులపై ఉన్న చిన్న,మధ్యతరహా,భారీ ప్రాజెక్టులలో కూడా జలకళ లేక దశాబ్దాలుగా నీటి అడుగులో ముంపుకు గురైన ముంపు గ్రామాలు, దేవాలయాలు, కొండలు గుట్టలు దర్శనమిస్తున్నాయి. కృష్ణాపరివాహక ప్రాంతం ఇసుకరాశులు తేలి ఎడారిని తలపిస్తున్నది. లాల్‌బహుద్దూర్‌శాస్త్రీ ఆలమట్టి ప్రాజెక్టులో గత ఏడాదికంటే ఎక్కువ వరద నీరు వచ్చిచేరిందనే సంతోషం ఉన్నా జూరాల వరకు కృష్ణానది ప్రవాహం వచ్చిచేరుతుందాఅనే భయం తెలుగునెలపై నెలకొంది. ఆలమట్టి ప్రాజెక్టులోకి నైరుతి రుతుపవనాలు వర్షించిన నాటి నుంచి 45.25టిఎంసిల నీరు వచ్చిచేరింది. గత ఏడాది జూలై 9 19,59టిఎంసి నీరు మాత్రమే ఉంది. కానీ ఈ ఏడాది ఆలమట్టిలో ప్రస్తుతం 66.54టిఎంసిల నిల్వ ఉంది. ఎల్‌బిఎస్ ఆలమట్టి ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 129.72 టిఎంసిలు ఉంటుంది. అది నిండితే కానీ దిగువకునీరు వదలరు. కర్నాటకలోని నారాయణపూర్ జలాశయంలో కూడా 25.06 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గత ఏడాది జూలై 9న ఆ ప్రాజెక్టులో 17.52 టిఎంసి లనీరు ఉంది. దీని పూర్తిసామర్థ్యం 37.64టిఎంసిలు కాగా ఈ యేడు ఇప్పటి వరకు 6.78 టిఎంసిల సంచిత వరదనీరు ఈ ప్రాజెక్టులోకి వచ్చిచేరింది.ఉజ్జయిని 117.24 టింఎంసిల గరిష్ఠ నీటి సామర్థ్యం ఉన్నప్పటికి ప్రస్తుతం ఆ జలాశయంలో 43 టిఎంసిల నీరుతో డెడ్‌స్టోరేజితో ఉంది. ఉజ్జయిని ప్రాజెక్టులోకి కూడా నైరుతి రుతుపవనాలు వర్షించిన నాటినుంచి ఇప్పటి వరకు10.27 టిఎంసిల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. తుంగభద్రలో వరదనీరు వచ్చిచేరుతున్నది. తుంగభద్రత పూర్తి స్థాయి నీటిసామర్థ్యం105.79 టిఎంసిలు కాగా అందులో 20.85టిఎంసిలు మాత్రమే నీరు ఉంది. గత ఏడాది ఇదే రోజు ఇందులో మూడు టిఎంసిల నీరు మాత్రమే ఉండేది. జూరాలకు కూడా నైరుతి రుతుపవనాలు ఆరంభంలో మాత్రమే వరద వచ్చింది. ఈ సీజన్ మొత్తంలో ఇప్పటి వరకు 7.67టిఎంసిల నీరు వచ్చి చేరడంతో జూరాల జలకళతో సంతరించింది ఆయకట్టుకు,దానిపై ఆధారపడిన గ్రామాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. జూరాల గరిష్ఠ నీటి సామర్థ్యం 9.66 టిఎంసిలు కాగా అందులో ప్రస్తుతం 7.70టిఎంసిల నీరు వచ్చిచేరింది. శ్రీశైలం రిజర్వాయర్ గరిష్ఠనీటినిల్వ సామర్థ్యం 215.81టిఎంసిలు కాగా 36.66టిఎంసిలు నీరు మాత్రమే ఉంది. శ్రీశైలంలోకి కూడా 6.77 టిఎంసిల నీరు ఈ నైరుతి రుతుపవనసీజన్‌లో వచ్చిచేరింది. గత ఏడాది శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటికంటే 3.02టిఎంసిల నీరు ఎక్కువగా ఉంది. నాగార్జునసాగర్,పులిచింతల, కృష్ణాడెల్టా డెడ్‌స్టోరేజితో నీళ్ళులేక బోసిపోయినాయి. నాగార్జునసాగర్ జలాశయాల్లో ముంపుకు గురైన ప్రాంతాలన్ని తేలుతున్నాయి. నాగార్జునసాగర్‌లో 312.05 టిఎంసిల గరిష్ఠనీటి నిల్వలు 590 ఎఫ్‌ఆర్‌ఎల్ స్థాయిలో నిలుపుకొనే అవకాశం కలిగిన బహుళార్థకసాధక ప్రాజెక్టు కానీ ఇప్పుడు అందులో 503 ఎఫ్‌ఆర్‌ఎల్ ఫీట్ల ఎత్తులో 120 టిఎంసిలతో డెడ్‌స్టోరేజిలో నీరు ఉంది. గత ఏడాది ఇదేరోజున 148 టిఎంసిలనీరు ఉండేది.పులిచింతలలోగత ఏడాది 26.29 టిఎంసిలు ఉండగా మంగళవారం 0.48టిఎంసిలు మాత్రమే నీరు ఉంది.పులిచింతల గరిష్ఠనీటినిల్వ 45.77టిఎంసిలు, కృష్ణాడెల్టాలో గత ఏడాది 3.07టిఎంసిలు కాగా ఇప్పుడు 2.3 మాత్రమే ఉంది. గోదావరి బేసిన్‌లోని జలాశాయల్లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. నిజామ్‌సాగర్,కడెం, గోదావరి డెల్టా సిస్టమ్ జలాశయాలు మాత్రం డెడ్‌స్టోరేజికి చేరుకోలేదు. నిజామ్ సాగర్‌లో 17.80టిఎంసిల గరిష్ఠ నీటి పరిమాణంకు గాను ప్రస్తుతం 3.10టిఎంసి నీరు ఉంది. కడెంలో 7.60టిఎంసిల గరిష్ఠ నీటి పరిమాణంలో ఉండాల్సి ఉండగా అందులో ప్రస్తుతం 3.42టిఎంసి నీరు ఉంది. గోదావరి డెల్టాలో 2.93 టిఎంసిలకు గాను అంతే పరిమాణంలో నీరు ఉంది. గోదావరి నదిపై మహారాష్ట్రాలో ఉన్న గైక్వార్డు ప్రాజెక్టు డెడ్‌స్టోరేజిలో ఉంది. మహారాష్ట్రాలో అత్యధిక వర్షాలు కురుస్తున్నా గోదావరిలోకి వరద వచ్చిచేరడంలేదు. గైక్వార్డ్ ప్రాజెక్టులో 102.73టిఎంసిల గరిష్ఠ నీటి సామర్థ్యం ఉంది కానీ ప్రస్తుతం అందులో 29.18టిఎంసిలు నీరు ఉంది. గైక్వార్డు ప్రాజెక్టులో గత ఏడాది 46.66 టిఎంసిలు నీరు ఉండేది. ఈ సీజనల్‌లో 1.60 టిఎంసిల నీరు మాత్రమే ఈ ప్రాజెక్టులోకి కొత్తగా వచ్చిచేరింది. సింగూరు 29.91టిఎంసిల గరిష్ఠ నీటి సామర్థ్యం కలిగిన జలాశయం అయినప్పటికి అందులో ప్రస్తుతం 13.57టిఎంసిలు నీరు ఉండగా గత ఏడాది 17.87 టిఎంసిల నీరు ఉంది.ఈ సీజన్‌లో 0.83టిఎంసి నీరు వచ్చిచేరింది. శ్రీరాంసాగర్ జలాశయం 90.31టిఎంసిల గరిష్ఠనీటి సామర్థ్యం కలిగి ఉన్నా ప్రస్తుతం 11.97 టిఎంసిల నీరు ఉండగా, గత ఏడాది ఇదేరోజున 20.90టిఎంసిల నీటినిల్వ ఉంది. ఈ సీజన్‌లో కొత్తగా ఎస్సారెస్పీకి బాబ్లీ గేట్లు ఎత్తడం వల్ల అడపదడపా పడిన వానల వల్ల 5.98 టిఎంసిల నీరు వచ్చిచేరింది. మిడ్‌మానేరులో ప్రస్తుతం 5.58టిఎంసిలు ఉంది. మిడ్‌మానేరు గరిష్టనీటి సామర్థ్యం 27.50 టిఎంసిలు కాగా గత ఏడాది 16.4టిఎంసిలు నీరు అందులో ఉండేది. ఏడేళ్ల క్రితం మధ్యమానేరులో ముంపుకు గురైన వూళ్ళు మళ్ళీ అగుపించడంతో నిర్వాసితులు అక్కడికి వెళ్ళి తమ ఇళ్ళను గుడులను సందర్శించుకొని అబ్బురపడుతున్నారు. దిగువమానేరు గరిష్టనీటి సామర్థ్యం 24.07కాగా అందులో 5.22 టిఎంసిలనీరు మాత్రమే ఉంది. ఎల్‌ఎండి రిజర్వాయర్‌లో మునిగిపోయిన హైదరాబాద్-కరీంనగర్ పాత రహదారి తేలడంతో దానిపై వాహనదారులు ప్రయాణం చేయడానికి మక్కువ చూపుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లిలో 20.18టిఎంసిల గరిష్ఠ నీటి నిల్వసామర్థ్యంకు గాను 4.88 టిఎంసిల నీరు ఉంది. గత ఏడాది కంటే 72.59టిఎంసిల నీరు తక్కువగా ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 10-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి ఉ.7.52
మఖ ఉ.10.14
వర్జ్యం రా.7.11-8.58,
దు.ఉ.11.54-12.46
శుభసమయం : ఉ.9.00-9.20,
సా.5.50-6.35
రాహుకాలం - మ.12.00-1.30

## వారాఫలం

**మేషం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పలుకబడి కలిగిన వ్యక్తులను కలుస్తారు.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు. సంతానం నుండి ధనవస్తు లాభాలు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. విద్యా, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మీనం :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆగస్టు తర్వాతే 'స్థానికం'

>> అని, ఇవాళ కార్యకర్తల అండ బలంతోనే కెసిఆర్‌ను ఓడించాని మోడీని ఢీకొట్టానని పేర్కొన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ గతంలోనూ ఉద్యమం సమయంలో విద్యార్థుల శవాల మీద రాజకీయాలు చేసిందని చెప్పారు. ఓ శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ యాదయ్యతో పాటు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఇబ్బందులను తను కల్లారా చూశాను కాబట్టే జాబ్ క్యాలెండర్ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో కార్యకర్తలు ఈ విషయాన్ని యువతకు నిరుద్యోగులకు వివరించాలన్నారు. డీఎస్సీని పోస్టుపోన్ చేయాలని కోరుతున్నారని అందులో ప్రధానంగా కోచింగ్ సెంటర్ల మాఫియా, బిఆర్‌ఎస్ నాయకులే కలసి ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీని పోస్ట్‌పోన్ చేస్తే నిరుద్యోగులే నష్టపోతారని అందుకే చేయడం లేదని స్పష్టం చేశారు. గిరిజన బిడ్డ మోతిలాల్, మరో బిడ్డ జడ్సన్‌లాంటి వారే ఆందోళనలు ఆమరణ దీక్షలు ఎందుకు చేయాలని, నిరుద్యోగులపై అంత ప్రేమ ఉంటే మామ అల్లుళ్ళు కెటిఆర్, హరీష్‌రావు ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమరణ దీక్ష చేయాలని వాళ్లకు సెక్యూరిటీ తాను కల్పిస్తానని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్‌ఎస్‌లో చేర్చుకున్నప్పుడు లేని రాజనీతి ఇప్పుడు ఎందుకు గుర్తొస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడే ఇంకా ఏం కాలేదని ముందుంది ముసళ్ళ పండగ అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసి ఉచిత బస్సు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆగస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జితెందర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పర్ణికా రెడ్డి, వాకిటీ శ్రీహరి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, చిక్కుడు వంశీక ృష్ణ, రాజేశ్‌రెడ్డి, బండ్ల క ృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ద.మ.రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారిగా శ్రీధర్



సిపిఆర్వోగా పదవీబాధ్యతలను స్వీకరిస్తున్న ఎం.శ్రీధర్

**హైదరాబాద్ (తార్నాక), జులై 9, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా ఎ.శ్రీధర్ మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో పదవీబాధ్యతలను స్వీకరించారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టిఎస్) 2011 బ్యాచ్ కి చెందిన శ్రీధర్ గతంలో దక్షిణ మధ్యరైల్వేలో డిప్యూటీ జీఎంగా పనిచేశారు. ఇక్కడ ప్రస్తుతం ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా పనిచేసిన సిహెచ్. రాకేష్ డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (ట్రాఫిక్ అండ్ ఆర్‌పిఎఫ్) గా బదిలీ అయ్యారు. ఎం.శ్రీధర్ ఓ.యూ నుంచి ఎం.ఏ పట్టా పొందారు. గతంలో ఆయన సికింద్రాబాద్ డివిజన్, భద్రాచలం రోడ్‌లో ఏరియా ఆఫీసర్‌గా భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. రామగుండం ఏరియా ఆఫీసర్‌గా, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లో డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా సికింద్రాబాద్ డివిజన్‌లో ఆపరేషన్స్ మేనేజర్‌గా, హైదరాబాద్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా, నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్, ప్లానింగ్, అండ్ ఎఫ్‌ఐఎస్‌గా వివిధ భాధ్యతలను నిర్వహించారు. 2022లో ప్రతిష్ఠాత్మక జీఎం అవార్డు అందుకున్నారు.

## రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జులై 9, ప్రభాతవార్త:** కళాశాల ఫీజు కోసం తల్లి ఇచ్చిన డబ్బులను బెట్టింగులలో పోగొట్టుకొని ఓ బిటెక్ విద్యార్థి మనస్తాపంతో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా రవీంద్రనగర్‌కు చెందిన కొండూరు నితిన్ (21) గది అద్దెకు తీసుకొని ఉంటూ యంనంపేట్‌లోని శ్రీనిధి కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల ఫీజు చెల్లించాలని నితిన్ తల్లి రూ.1,03,000లు ఇవ్వగా బెట్టింగులు ఆడి డబ్బులు పోగొట్టు కోవడంతో ఫీజు కట్టలేక మనస్తాపం చెందాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది కళాశాల సమీపంలోని యంనంపేట్ దగ్గర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి రైల్వే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సికింద్రాబాద్ నుంచి జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

# వెదిర శ్రీరాంను విచారణకు పిలిచిన జస్టిస్ పిసి ఘోష్

### శుక్ర లేదా సోమవారాల్లో ఏదో ఒకటి ఎంచుకోవాలని కోరిన కమిషన్

### సబ్‌కాంట్రాక్టుల నిగ్గుతేల్చే దిశలో విచారణ కమిటీ అడుగులు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అక్రమాలను విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు శ్రీరాం వెదిరను విచారణకు రావాలని కోరింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలకు సంబంధించి గతంలో ప్రజెంటేషన్లు ఇవ్వడంతోపాటు వివిధ పత్రికల్లో కథనాలు రాయడంతో శ్రీరాం వెదిర నుంచి సమచారం సాంకేతిక పరమైన వివరాలు తీసుకోవాలని పిసిఘోష్ కమీషన్ నిర్ణయించింది. శుక్రవారం లేదా సోమవారం శ్రీరాం రావాలని కోరారు. కాళేశ్వరం ఆనకట్ట పంపుహౌజ్ స్థలమార్పిడి అంశంపై పిసిఘోష్ ఇప్పటికే బిఆర్‌కెఆర్‌భవన్‌లో రిటైర్డైన ఇఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ ఇఎన్‌సి హరీరామ్, సిఇ సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ సిఇవోఅప్పారావు, నీటిపారుదలశాఖ చీఫ్ ఆడిటింగ్ ఆఫీసర్ పద్మావతిసహా 14 మందిని జస్టిస్‌ఘోష్ ప్రశ్నించారు. మంగళవారం జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ముందు 20 డిప్యూటీ ఇఇలు ఇద్దరు అకౌంట్ ఆఫీసర్లు కూడా హాజరైనారు. వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాగ్మూలం స్వీకరిస్తామని తెలిపారు. బుధవారం ఎఇఇలు జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ముందు హాజరు కాబోతున్నారు. కాళేశ్వరం ఆనకట్టల పనుల్లో సబ్ కాంట్రాక్టర్లు కూడా పనులుచేశారని వారిని కూడా విచారణ పరిధిలోకి తీసుకొని రావడానికి కసరత్తు ప్రారంభించారు. సబ్‌కాంట్రాక్టు సంస్థలో పనిచేసి విభేదించి బయటకు వచ్చిన ఒక వ్యక్తి కూడా విచారణకు పిలిచి సమాచార సేకరణచేసి ఇతరులనుకూడా విచారణ చేయాలని చూస్తున్నారు. గతంలో నీటిపారుదల కార్యదర్శులుగా పనిచేసిన అధికారులను, సిడబ్ల్యుసి, ఎన్డీఎస్ఏ, సిడబ్ల్యు పిఆర్‌ఎస్, వ్యాప్కోస్ తదితర సంస్థల ప్రతి నిధులను కూడా విచారణకు పిలిచే ఆలోచనలో కమిషన్ ఉంది. నిపుణుల కమిటి నివేదికను పరిశీలించిన జస్టిస్ పిసిఘోష్ కూడా అందులో కొన్ని అంశాలపై వివరణ కోరింది. డాక్యుమెంట్లు ఉంటే వాటిని వివరించ గలమని తెలపడంతో నిపుణులకు ఆయా డాక్యుమెంట్లు ఇవ్వాలని కోరింది.

# టీమిండియా హెడ్‌కోచ్‌గా గౌతమ్ గంభీర్



**ముంబయి, జులై 9:** టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితులయ్యారు. ఈ మేరకు బిసిసిఐ ప్రధాన కార్యదర్శి జైషా సోషల్‌మీడియా ఎక్స్ వేదికగాప్రకటించారు. క్రికెట్ కెరీర్‌లో జట్టు కోసం ఎన్నోపాత్రలు పోషించిన గంభీర్ ఇండియన్ క్రికెట్‌ను మరింత ముందుకు తీసుకెళ్తారన్న నమ్మకం తనకుందన్నారు. ఆయన అనుభవం జట్టుకు ఎంతో ఉపకరిస్తుందని జైషా అన్నారు. బిసిసిఐ కూడా ఆయన అన్నివిధాల సహకరిస్తుందని అన్నారు. టి20 ప్రపంచకప్‌తోప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసింది. దీనితో కొత్తకోచ్‌గా గంభీర్‌ను బిసిసిఐ ఎంపిక చేసింది. గంభీర్ సారథ్యంలోనే భారత్ శ్రీలంక పర్యటనకు వెళ్లనున్నది. సహాయక కోచ్‌ల ఎంపిక విషయంలోకూడా బిసిసిఐ గంభీర్‌కు పూర్తిస్వేచ్ఛ ఇచ్చినట్లు తేలింది. మంగళవారం మధ్యాహ్నం వరకూ జీతభత్యాల విషయంలో బిసిసిఐ గంభీర్‌లమధ్య ఇంకా చర్చలు కొనసాగినట్లు సమాచారం. ఇవాళ ఉదయమే అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ ఈకారణంతోనే ఆలస్యమైనట్లు తెలుస్తోంది. వీరేంద్ర సెహ్వాగ్‌కు జోడీగా గంభీర్ టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. రెండుఐసిసి ట్రోఫీలు 2007 టి20 ప్రపంచకప్, 2011 వన్డే వరల్డ్‌కప్‌లు గెలిచిన జట్టులో గంభీర్ సభ్యుడు. ఐపిఎల్‌లో ఏడుసీజన్లు కోల్‌కత్తా కెప్టెన్‌గా వ్యవహరించిన గంభీర్ రెండుసార్లుజ ట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక 17వ సీజన్‌లోమెంటార్‌గా మళ్లీకోల్‌కత్తాకు ట్రోఫీ కట్టబెట్టాడు. దాంతో బిసిసిఐ పెద్దలు గంభీర్‌ను కోచ్‌పదవికోసం సంప్రదించారు. అయితే ఇప్పటివరకూ కోచ్‌గా మాత్రం గంభీర్‌కు పెద్దగా అనుభవంలేదు. 17వసీజన్ ఐపిఎల్‌తర్వాత బిసిసిఐ కార్యదర్శి జైషా గంభీర్‌ను కలిసాడు. ఆసమయంలోనే కోచ్‌గా నియామకం ఖరారయిందన్న వార్తలు వచ్చాయి.

# కేజ్రీవాల్‌పై ఇడి సప్లిమెంటరీ చార్జిషీట్

### ఢిల్లీ లిక్కర్ కేసు..

**న్యూఢిల్లీ, జులై 9:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను ఢిల్లీ ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

లిక్కర్ కేసులో ఇడి 7వ సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసింది. తాజా చార్జిషీట్‌లో కేజ్రీవాల్, ఆమ్‌ఆద్మీపార్టీలపై ఇడి అభియోగాలు మోపింది. ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా జులై 12వ తేదీకి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. మరో వైపు తనను సిబిఐ అరెస్ట్ చేయడం, మూడురోజుల కస్టడీకి తీసు కోవటంపై అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

దీంతోపాటు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఇక ఈ రెండు పిటిషన్లపై జులై 17న విచారణ జరగనుంది.

## ఏసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**రఘునాథపల్లి, జులై 9, ప్రభాతవార్త:** బిల్లులు క్లియరెన్స్ చేసేందుకు ఓ మాజీ ప్రజాప్రతినిధి భర్త వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కినట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గవ్వాని విజయ నాగేశ్వర్‌రావు గ్రామంలో అభివృద్ధి పనులు చేశారు. వాటి బిల్లులు పదవీకాలం పూర్తయిన రూ.1.5లక్షలు రాకపోవడంతో గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న పగిడి శివాజీ వద్దకు వెళ్లి బిల్లులు క్లియర్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ భర్త గవ్వని నాగేశ్వర్‌రావు వివరించినట్లు తెలిపారని, దీంతో సదరు కార్యదర్శి తనకు రూ.20వేలు లంచం ఇస్తే బిల్లులు వచ్చే విధంగా పనిచేస్తానని తెలిపాడన్నారు. ఈక్రమంలో గవ్వానినాగేశ్వర్‌రావు ఈవిషయాన్ని ఏసీబీ అధికారులకు తెలిపి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లి అడిగిన డబ్బులు ఇచ్చారు. అప్పటికే అక్కడ మాటువేసిన ఏసీబీ అధికారులు శివాజీని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. గతంలో కూడా రఘునాథపల్లి పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కూడా ఏసీబీ వలలో చిక్కినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సీఐలు జే.శ్యాంసుందర్, ఎస్.రాజు, ఎల్.రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిఇఇసెట్-2024 పరీక్ష

### రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్‌లో నిర్వహణ

### ఉదయం తెలుగు మీడియం..

### మధ్యాహ్నం ఇంగ్లీష్, ఉర్దూ మీడియం వారికి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐ.ఈడీ), డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే డీఈఈ సెట్-2024 పరీక్షను నేడు(బుధవారం జులై 10న) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డీఈఈ సెట్-2024 అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షను బుధవారం రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు తెలుగు మీడియం వారికి.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంగ్లీష్ మీడియంతోపాటు ఉర్దూ మీడియం వారికి పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థులను అనుమతించనున్నారు. అలాగే పరీక్షకి 15 నిమిషాల ముందే గేట్లను మూసివేయనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జూన్ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించారు. డీఈఈ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు 17 సంవత్సరాలు పూర్తయి ఉండాలి. సూచించారు. రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో 2024-26 సంవత్సరాలకి సంబంధించిన కోర్సుల్లో చేరడానికి డీఈఈసెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

# విద్యుత్ ఉత్పత్తిలో కెటిపిపి సరికొత్త రికార్డు

### 202 రోజులు 2,460 మిలియన్ యూనిట్ల సరఫరా

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి చేయడంలో రాష్ట్రంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కెటిపిపి) సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ థర్మల్ పవర్ ప్లాంట్ 202 రోజులు నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తిని సాధించి కీలక మైలు రాయిని అధిగమించింది.

ఇందులో మొదటి యూనిట్ 500 మెగావాట్ల సామర్థ్యం, రెండో యూనిట్ 600 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఈ 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్ 2023 డిసెంబరు 15 నుండి ఈ నెల 4వ తేదీ వరకూ నిరంతరాయంగా 202 రోజులు నడిచి 85.36 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్ఎఫ్) సాధించింది. ఇదే సమయంలో 2460.2 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. దీంతో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభుత్వ రంగ విద్యుత్ కేంద్రాల్లో 600 మెగావాట్ల విభాగంలో దేశంలోనే ఎక్కువ రోజుల పాటుగా నడిచిన యూనిట్‌గా నిలిచింది. గతంలో రాష్ట్రంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు చెందిన 600 మెగావాట్ల యూనిట్ 194 రోజులు నిరంతరాయంగా నడిచింది. అయితే ఈ రికార్డును ఇప్పుడు కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ తిరగరాసింది.

# గ్రూప్-4 మెరిట్ జాబితాలోని హియరింగ్ హ్యాండికేప్డ్ అభ్యర్థులకు 11 నుంచి పరీక్షలు

### సెప్టెంబర్ 4 వరకు కోఠిలోని ఇఎన్‌టి ఆసుపత్రిలో పరీక్షల నిర్వహణ

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రాత పరీక్షల ఫలితాల అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన మెరిట్ జాబితాలను ఇప్పటికే కమిషన్‌న తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వారిలో హియరింగ్ హ్యాండీకేప్‌లుగా ఉన్న వారికి ఈ నెల 11 నుంచి సెప్టెంబర్ 4 వరకు హియరింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో అభ్యర్థులకి హియరింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల 11 నుంచి సెప్టెంబర్ 4 వరకు ఏ రోజు ఎంత మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరు కావాలనే వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు. ఆయా తేదిల వారీగా అభ్యర్థులు పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. హియరింగ్ పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు తమ గ్రూప్-4 హాల్ టికెట్స్‌తోపాటు.. కమిషన్ సూచించిన ఇతర సర్టిఫికెట్స్‌తో పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022 డిసెంబర్ 1వ తేదిన నోటిఫికేషన్ నంబర్ 19-2022ను టీజీపీఎస్‌సీ జారీ చేసింది. జులై 2023లో పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఎస్టీ, ఎస్సీ గురుకులాల్లో బదలీలకు మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాల సొసైటీల్లో ఉద్యోగుల బదిలీకు సంబంధించి ఆ శాఖ అధికారులు మార్గదర్శకాలను విడుదల చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం జూన్ 30వ తేదీ నాటికి ఒకే చోట కనీసం రెండండ్ల సర్వీస్ పూర్తి చేసినవారు మాత్రమే బదిలీకి అర్హులుగా ఉంటారు. అలాగే జూన్ 30వ తేదీ నాటికి ఒకే చోట నాలుగు సంవత్సరాలకు మించి పనిచేసిన ప్రతీ ఒక్కరినీ బదిలీ చేయాల్సి ఉంటుంది. ఏ క్యాడర్‌లోనూ 40 శాతం మందికి మించి సిబ్బందిని బదిలీ చేయద్దని స్పష్టం చేసింది. ఇంకా స్పౌజ్ కేసులు, 2025 జూన్ 30వ తేదీ లోగా పదవీ విరమణ చేసేవారు, 70 శాతం వైకల్యం కలిగిన ఉద్యగులు, బుద్ధిమాంద్యం కలిగిన చిన్నారుల తల్లిదండ్రులు, వితంతువులు, దీర్ఘకాలిక రోగాలతో బాదపడుతున్న వారు, కఠిన ప్రదేశాల్లో దీర్ఘకాలంగా పని చేస్తున్న వారికి ప్రధాన్యత కల్పిస్తారు. అయితే ఈ మార్గదర్శకాల పట్ల సంక్షేమ శాఖల్లోని పలువురు ఉద్యోగులు తీవ్ర భ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఫైనాన్స్ జివో 80కు విరుద్ధంగా మార్గదర్శకాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

# ఫాంహౌస్‌లో అశ్లీల నృత్యాలు..

### పోలీసుల దాడి.. పలువురి అరెస్టు

**మొయినాబాద్, జులై 9, ప్రభాతవార్త :** అర్ధరాత్రి అమ్మాయిలు, అబ్బాయిలు అర్ధనగ్న నృత్యాలు, ముజ్రా పార్టీని చేస్తున్న ఓ ఫామ్‌హౌస్‌పై రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసులు దాడి చేసి భగ్నం చేసారు. ఆరుగురు పురుషులతోపాటు నలుగురు యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, హైద్రాబాద్ నగరం శివారు ప్రాంతమైన మొయినాబాద్ మండలంలోని సురంగల్ సమీపంలోని నజీభ్‌నగర్ గ్రామ రెవెన్యూలో సోమవారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది, మొయినాబాద్ సబ్‌ఇన్స్‌ఫెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన రెహమాన్ సిద్ద చోహన్, ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నారు, అతని భార్య ఆర్కెస్ట్రా సింగర్ గా పనిచేస్తుంది, కాగ రెహమాన్ సిద్ద చోహన్ మరో ఐదుగురు అబ్బాయిలతో కలిసి మొయినాబాద్ మండలంలోని సురంగల్ సమీపంలోని నజీభ్‌నగర్ రెవెన్యూలో ఉన్నటువంగటి ఆర్ఎస్ ఫామ్‌హౌస్‌ను అద్దెకు తీసుకున్నారు, రెహమాన్ సిద్దచోహన్ భార్యతోపాటు ఆర్కెస్ట్రా సింగర్‌గా పనిచేస్తున్న ఢిల్లీకి చెందినటువంటి ఇద్దరు అమ్మాయిలు హైద్రాబాద్‌కు చెందిన మరో ఇద్దరు అమ్మాయిలను తీసుకోని సోమవారం అర్ధరాత్రి ఫామ్‌హౌస్ కు వచ్చారు, అర్ధరాత్రి సమయంలో డీజె సౌండ్ పెట్టి అర్ధనగ్నంగా నృత్యాలు ముజ్రా పార్టీని చేస్తు, అసాంఘిక కార్య కలాపాలకు పేరొందిన ముజ్రా నృత్యాలు చేస్తుండగా పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసులు అర్ధరాత్రి రెండుగంటల సమయంలో ఫామ్‌హౌస్ పై దాడిచేసి భగ్నంచేశారు, అశ్లీల, అర్ధనగ్న నృత్యాలు చేస్తున్న అరుగురు అబ్బాయిలు, నలుగురు యువతులను పట్టుకోని వారి వద్ద ఉన్న 18160 రూపాయల నగదు, రెండు కార్‌లను, మ్యూజిక్ సిస్టమ్, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోని వారిని మొయినాబాద్ పోలీస్టేషన్‌కు తరలించారు, పట్టుబడ్డవారికి, డ్రగ్స్, నార్కోటెస్ట్ నిర్వహించగా టెస్టుల్లో ఎలాంటి, డ్రగ్స్, గంజాయిలు తీసుకున్నట్లుగా తేలలేదని తెలిపారు, కేవలం నాలుగు మందు బాటిల్లు దోరికినట్లు తెలిపారు, పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు,



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి పట్టుబడిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# స్టేషన్‌ఘన్‌పూర్‌కి చెందిన వెన్నెలను ఆదుకోవాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఐ నారాయణ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వరంగల్ జిల్లా స్టేసన్‌ఘన్‌పూర్‌కి చెందిన వెన్నెలలను, ఆమె కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ కోరారు. ఇండియా నుంచి ఎక్కువ మంది చదువుల కోసం విదేశాలకు వెళుతున్నారని. విదేశాలకు వెళ్లిన సందర్భంగా అక్కడ చదువుకుంటున్న సమయంలో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తూ చదువుకుంటారని.. చదువు ముగిసిన తరువాత కూడా వేరే ఉద్యోగం వెతుక్కొంటూ అక్కడే ఉంటున్న వారు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. అలా ప్రమాదాల బారిన పడిన తరువాత వారికి చికిత్స కోసం కోట్లు ఖర్చు అవుతుందన్నారు. వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కి చెందిన వెన్నెల అనే అమ్మాయి ప్రమాదానికి గురై గత రెండు నెలలుగా కోమాలో ఉందనానరు. వారికి చాలా నిరుపేద కుటుంబం అని.. ఇలాంటి వారిని కాపాడవల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

# అశ్వారావుపేట ఎస్ఐ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### ప్రభుత్వానికి డివైఎఫ్ఐ డిమాండ్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతిపై సమగ్రవిచారణ జరిపించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎస్ఐ మృతిపై విచారణ జరిపి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌ను సీఐతోపాటు మరికొంత మంది కానిస్టేబుళ్లు, ఇతర అధికారులు కులం పేరుతో దూషించడంతోపాటు పలుమార్లు అవమానించే విధంగా వ్యవహారించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే తోటి ఎస్ఐ పట్ల అమానుషంగా, అవమానకరంగా వ్యవహారించడం, కులం పేరుతో దూషించడం మూలంగానే ఎస్ఐ మనస్థాపానికి గురై ఆత్మహత్యకి పాల్పడ్డాడని, సీఐ పలుమార్లు ప్రైవేటు సెటిల్‌మెంట్ల విషయంలో ఎస్ఐని బలవంతంగా భాగస్వామ్యం చేయడం దానిని నిరాకరించడంతో ఎస్ఐ పట్ల కక్ష పెంచుకోవడం.. పలుమార్లు తన విధులకు ఆటంకం కలిగించడం, మెమోలు జారీ చేయడం, రకరకాల కారణాల చేత వేధింపులకి గురి చేయడం తీవ్ర మనస్థాపానికి గురైనట్టు తెలుస్తుందన్నారు. ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రమేష్, వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఐ భార్యకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి.. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో కులవివక్ష పేరుతో ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.


# అర్ధరాత్రి విద్యార్థిని బయటకు గెంటేసిన వెరిటసైనిక్ స్కూల్ యాజమాన్యం

### పాఠశాల ముందు ఆందోళన చేసిన తల్లిదండ్రులు, బంధువులు

**ములుగు, జులై 9, ప్రభాతవార్త:** 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని అర్ధరాత్రి పాఠశాల నుండి బయటకు గెంటేసిన సంఘటన ములుగు మండలం లక్ష్మక్కపల్లిలో చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రం పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టగా ఈ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన మహేష్ తన కుమారుడు జశ్వన్‌ను ములుగు మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వెరిటసైనిక్ రెసిడెన్షియల్ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించినట్లు తెలి పారు. ఆదివారం తమ కుమారున్ని చూడడానికి వచ్చి తినుబండారాలు ఇచ్చి వెళ్ళినట్లు పేర్కొన్నారు. పాఠశాలలోకి బయట తినుబండారాలు తీసుకురావద్దనే నియమం ఉండడంతో పాఠశాల యాజమాన్యం ఆదివారం అర్ధరాత్రి విద్యార్థి జశ్వన్‌ను తన లాకర్‌లో ఉన్న బట్టలు, పుస్తకాలను ఇచ్చి బయటకు గెంటేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కుమారుడు జశ్వన్ తమకు సమాచారం అందించమని పాఠశాల యాజమాన్యంను కోరినప్పటికీ సమాచారం ఇవ్వకుండా బలవంతంగా బయటకు గెంటేయడం వల్ల చేతికి గాయమైనట్లు తెలిపారు. అర్ధరాత్రి తమ కుమారుడు ఓ ఆటో వ్యక్తికి విషయం తెలుపగా అతను తమకు సమాచారం అందించడంతో తమ కుమారున్ని హైద్రాబాద్‌కు తీసుకురమ్మని వేడుకోవడంతో హైద్రాబాద్ వరకు తీసుకెళ్ళి అక్కడి నుండి క్యాబ్ బుక్ చేయగా అందులో తెల్లవారుజామున 4 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు తెలిపారు. ఒకవేళ తమ కుమారునికి జరగకూడనిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పాఠశాల యాజమాన్యంపై మండిపడ్డారు. అధిక ఫీజులు చెల్లించి ఉన్నతమైన విద్యను అందిస్తారనే ఉద్దేశ్యంతో హాస్టల్ వసతి గల పాఠశాలలో చేర్పిస్తే ఈ విధంగా చేయడం దారుణమన్నారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న వెరిటసైనిక్ రెసిడెన్షియల్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ములుగు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## తెలంగాణ మోడల్ హాస్టల్‌లో అల్పాహారం తిని

# 17 మంది విద్యార్థులకు అస్వస్థత



అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శిస్తున్న మెదక్ ఆర్డీవో రమాదేవి

**రామాయంపేట మున్సిపాలిటీ, జులై 9, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని కోమటిపల్లి తెలంగాణ మోడల్ హాస్టల్‌లో మంగళవారం నాడు ఉదయం అల్పాహారం తీసుకున్న 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఉప్మా అల్పాహారంగా తీసుకున్న వారు కాసేపటికే తీవ్రంగా వాంతులు చేసుకోవడంతో వెంటనే వారిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు విద్యార్థులకు చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న మెదక్ డీఈవో రాధాకిషన్, ఆర్డీవో రమాదేవి, జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వో అనిలా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కోమటిపల్లి మోడల్ హాస్టల్‌కు ఆర్డీవో వెళ్లి పరిసరాలను మరియు అక్కడ వంటగదిని ఆమె పరిశీలించారు. అలాగే హాస్టల్ విద్యార్థులతో కలిసి ఆమె భోజనపంక్తిలో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్వస్థతకు గురైన మోడల్ హాస్టల్ విద్యార్థులకు అల్పాహారంలో ఫుడ్ పాయిజన్ జరిగిందని కొందరు విద్యార్థులు తమకు చెప్పడం జరిగిందన్నారు.

హాస్టల్లో విద్యార్థులకు ఆహారం పెట్టడంలో హాస్టల్ ప్రిన్సిపాల్ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆమె సూచించారు. ఆమె వెంట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ అనిలా, మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ, మండల తహశీల్దార్ రజినీకుమారి, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌లు ఉన్నారు.

## జియో థర్మల్ విద్యుత్‌పై సింగరేణి దృష్టి

**హైదరాబాద్, జులై 9,ప్రభాతవార్త:** బొగ్గుతో పాటు, విద్యుత్, ఇతర ఖనిజాల ఉత్పత్తిపై సింగరేణి దృష్టి సారించింది. ఇందులో భాగంగా జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని కీలక నిర్ణం తీసుకుంది. ఈ విధానంలో భూమి లోపలి పొరల్లో నుండి లభించే వేడి నీటి ఆవిరితో విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రయత్నాలను ఆరంభించనుంది. ఇందుకు గాను వచ్చే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ (ఒఎన్‌జిసి)ను భాగస్వామ్యం చేసుకోనుంది. తద్వారా జియో థర్మల్ ప్లాంట్లను నిర్మించే ఆలోచన సింగరేణి యాజమాన్యం చేస్తోంది.

## యూత్‌కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు

**హైదరాబాద్, జులై 9,ప్రభాతవార్త:** తెలంగాణ యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5వరకు నిర్వహిస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిసూనత యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి పదవికాలం ముగియడంతో ఎన్నికల ప్రక్రియ చేపట్టామని తెలిపారు. తెలంగాణను ఐదు జోన్లుగా విభజించామని ఆయన వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం: కోస్గి, నారాయణపేట జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr.E1/NIT No.105 to 109/కోస్గి మునిసిపాలిటీ/2024-25, తేది: 09.07.2024
మునిసిపల్ కమిషనర్ కోస్గి మునిసిపాలిటీ, 2024-25, 15వ FC గ్రాంట్ క్రింద (05 నం.) టెండర్ ప్రకటన 1) నిట్ నం.105 నుండి 109/కోస్గి మునిసిపాలిటీ/2024-25 తేది: 09.07.2024 ప్రకారం రూ.12.50 లక్షలు 15వ FC గ్రాంట్‌కు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద టెండర్ కోరుతున్నారు. వివరాలు ఈ విధంగా: 1) మొత్తం పనుల సంఖ్య: 05 పని యొక్క సంఖ్య, 2) మొత్తం పనుల విలువ: రూ.12.50 లక్షలు, 3) బిడ్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 10.07.2024 ఉ.10.30 గం. వద్ద, 4) బిడ్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 20.07.2024 ఉ.11.30 గం. వద్ద, 5) బిడ్ తెరుచు తేది: 20.07.2024 సా.05.30 గం. వద్ద, 6) అధికారి పేరు, చిరునామా: మునిసిపల్, కమిషనర్ కోస్గి మునిసిపాలిటీ కార్యాలయంలో సంప్రదించుటకు: కోస్గి, ఫోన్: 9701788528, ది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కోస్గి, ఫోన్: 9866036562. సం/- కమిషనర్, కోస్గి మునిసిపాలిటీ
DIPR.No.1629-PP/CL/Advt/1/2024-25, తేది: 09.07.2024

> మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.
>
> -సెయింట్ థెరిస్సా

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పు పట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి తీవ్ర హానికలిగిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలు జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్నివిధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ చేసి విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో యేడెనిమిదేళ్లలో భారత్ జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతి రోజూ మూడువందల ఎకరాలకు పైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం అడవుల నుంచి యథేచ్ఛగా నరికివేస్తున్నారు. మరొకపక్క స్థానిక అవసరాల కోసం అటవీ సంపదను తరలించుకు పోతున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ ఒక విధ్వంసాన్నే సృష్టిస్తున్నదని చెప్పొచ్చు. ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసి పోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్నిరకాల ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి అమలు కావడంలేదు. కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తుందో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. డీజిల్, పెట్రోల్ వంటి ఇంధనాల వాడకం ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పెరిగిపోతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలన్నీ కలిసి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. భారత్‌లో ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పాటు ఎన్నోనగరాలు వాయు, నీటి కాలుష్యంతో మునిగి తేలుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. గత రెండు, మూడు రోజులుగా భారత్‌లో వివిధ రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న అతిభారీ వర్షాలు అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. జనజీవనాన్ని స్తంభింపచేస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మొన్న ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం ఏడు గంటల వరకు కేవలం ఆరు గంటల్లో రికార్డు స్థాయిలో ముప్పైసెంటీమీటర్ల వర్షం నమోదు అయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాల ప్రయాణానికి అంతరాయం కలిగింది. చివరకు రోడ్లన్నీ చెరువులను తలపిస్తుండడంతో శాసనసభ సమావేశాలకు గౌరవసభ్యులు హాజరు కాలేకపోవడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. అసొంలో వరదల కారణంగా ఇరవై ఐదు లక్షల మందికిపైగా ఇక్కట్లపాలు కాగా అరవైమందికి పైగా మృత్యువాతపడ్డారు. ఉత్తరాఖండ్‌లో వర్షాల కారణంగానే రహదారులు నీటి మునిగి కొండచరియలు విరిగిపడి అనేక ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. పిడుగుపాటుతో బీహార్‌లోని ఏడుజిల్లాల్లో పన్నెండుమంది మరణించారు. మరొకపక్క దక్షిణాదిలో వర్షాలు లేక పంటలు వాడుముఖం పట్టాయి. ఇంకొకపక్క ప్రపంచ వ్యాప్తంగా భూకంపాలు విలయాన్ని సృష్టిస్తున్నాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. ఏదిఏమైనా పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి జరగాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

> ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవడమే.
>
> ఆలివర్ గోల్డ్‌స్మిత్



> బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.
>
> లోవెల్



## ప్రజావాక్కు



### ఫీజులపై నియంత్రణ ఏది?

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నాయి. ప్లేక్లాస్‌నుంచి అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారు. రవాణా, పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టు, టైల పేరిట భారీగా నగదు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డిమాండ్‌ను బట్టి యేటా ఇష్టారీతిన 20 శాతం వరకు ఫీజులను పెంచేస్తున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఫీజులపై నియంత్రణకు ప్రభుత్వ చట్టం తీసుకురావాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాణ్యతలేని విద్యాప్రమాణాలు

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీలేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారంచేసి వాటిని అభివృద్ధిదిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకులనియామకాలు చేపట్టకపోవడం,రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలోపడిపోతున్నాయి.ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నతవిద్యాసంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### చెట్లు, చేమలు పెంచాలి

వృక్షోరక్షిత రక్షితః చెట్లు మానవాళికి జీవనాధారం. ప్రాణికోటికి ఆక్సిజన్ లభించేదివృక్షాల వలనే. అటువంటి చెట్లను స్వార్థపరులువిచ్చలవిడిగా నరికేస్తున్నారు. అందువల న భూతాపం పెరుగుతుంది. అరణ్యాలు పెరిగితే పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుంది. వర్షాలు కురుస్తాయి. పాడిపంటలతో దేశం మంచిగా ఉంటుంది.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### జగన్ తీరు సరికాదు!

ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనలో ఎన్నికల సంఘం ఆదేశాలతో మాచర్ల మాజీ శాసనసభ్యునిపై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించడం జరిగింది. ఆయన్ని పరామర్శించడానికి వచ్చిన పులివెందుల శాసనసభ్యులు జగన్‌మోహన్ రెడ్డి విలేఖరుల సమావేశం పెట్టి ఇవిఎంలు ధ్వంసం చేయడం వారిహక్కు అన్నట్లు ముఖ్యమంత్రికి హెచ్చరికలు చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఈ అంశంలో ముఖ్యమంత్రి ప్రమేయం లేదు. జగన్ మోహన్ రెడ్డి ప్రేలాపనలు హింసను, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టమవుతోంది. దీనిపై ఎన్నికల సంఘం వారు సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సదరు మాజీ శాసనసభ్యులు పోలీసు అధికారి మీద దౌర్జన్యం చేస్తే హత్యాయత్నం కేసునమోదు అయింది. అందుకు జగన్‌మోహన్ రెడ్డి వక్రభాష్యాలు చెప్పడం సిగ్గుచేటు!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అన్నీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలి. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటు భర్తీ రాయితీలు, విశాఖ రైల్వేజోన్, కేంద్రప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఎపిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఎపి ఎంపిలు కేంద్రప్రభుత్వంలో కీలకపాత్ర వహిస్తున్న నేపథ్యంలో హామీలు అన్నీ అమలయ్యేలా ఎంపిలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలో ప్రయాణించే వారికి ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేక పనుల కోసం రోజూ ఈ రోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగు చేయాలి లేదా కనీస ప్యాచ్ వర్క్ చేయాలి. వర్షాల కారణంగా రోడ్లు బాగాలేకపోతే ప్రమాదాలు జరుగుతాయి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వంతెనలా! పేకమేడలా?

**విదేశాలైన చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో అవినీతి తిమింగలాలకు మరణశిక్షలు విధిస్తుంటారు. మన దగ్గరమో పొట్టపగలేలా ప్రజల సొమ్మును మేసిన మహానుభావులే మహానేతలై మననెత్తిపై మనమే కూర్చోబెట్టుకుంటున్నాము. ఈ దౌర్భాగ్యమే అన్ని రకాల అక్రమాలకు తల్లివేరైన రాజకీయ అవినీతిని పెంచిపోషినంత కాలం మనదేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టిఎక్కడ ఎలాంటి బ్రిడ్జిలైనా, వంతెనలైనా సరే రకరకాల కోణాలలో అధ్యయనం చేసి, పొంచి ఉన్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని అన్నింటికీ తట్టుకునే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి కట్టాలి. ఆమేరకు వంతె నల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి. పర్యవేక్షణ పెంచాలి.**



మేకిరి దామోదర్

ఏనాడో శతాబ్దాల కాలం నాడు రాజులు కట్టించిన కోటలు, దేవాలయాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా మనకు దర్శనమిస్తున్నాయి. ఆంగ్లేయుల పాలనలో నిర్మితమైన వంతెనలు అనేకం ఇప్పటికీ భద్రంగానే ఉన్నాయి. కానీ ఈ మధ్య పనులు పూర్తికాని వంతెనలు, ప్రారంభానికి సిద్ధమైన వంతెనలు, కొన్నాళ్ల క్రితం వినియోగంలోకి వచ్చినవి స్వల్పకాలంలోనే పేక మేడల్లా, పిచ్చుక గూళ్ల కంటే అధ్వాన్నంగా కూలిపోతున్న పరిస్థితి చూస్తుంటే పనిమంతుడు పందిరి వేస్తే కుక్కతోక తగిలి కూలిందటఅనే సామెతలా ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి వచ్చాక కూడా ఈదుస్థితి పదేపదే పునరావృతం అవుతుందంటే సాంకేతిక పరిజ్ఞాన లోపమా? అవినీతి చీడపీడా? ఏదేమైనా వెరిసి దేశానికి తలవంపుగా మారుతుంది. ఇంతకంటే దుర్మార్గం ఏముంది? ఇలా బీహార్ రాష్ట్రంలో వరుసగా పేకమేడల్లా పడిపోతున్న వంతెనలు 15రోజుల్లో కుప్పకూలిన 10, వంతెన (బ్రిడ్జి)లు కూలుతున్న ఘటనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నిర్మాణ నాణ్యతపై తీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.పాలకులు వంకలు వెతుకుతుంటే, రాజకీయ దుమారం చెలరేగుతోంది. నిర్మాణ సంస్థలు, ఇసుక తవ్వకాలు, నాణ్యతాలోపాలే కారణం అంటున్న నిపుణులు. వంతెనలు నదులను దాటేందుకు ఎంతగానో ఉపయోగపడే నిర్మాణాలు అవి లేనప్పుడు నాటు పడవలమీద వెళ్తూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోయేవారు. వంతెనలు వచ్చాక వాటి మీద నుంచి కార్లు, బస్సులు, రైళ్లతోసహా అన్ని రకాల వాహనాలలో ప్రజలు చాలా సురక్షితంగా నదులు దాటుతున్నారు. ప్రయాణ మార్గానికి దగ్గరై, కాలం ఆదా అవుతుంది. కానీ ఈ మధ్య వరుసగా హఠాత్తుగా కూలుతున్న వంతెనలను చూశాక, ఇప్పుడు ప్రజలు వంతెనని ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. బీహార్లో వంతెనలు కూలుతున్న పరిణామం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఫ్లైఓవర్లపై వెళ్లాలంటే చాలా భయపడుతున్నారు. బీహార్లో ఒకే రోజు ఐదు వంతెనలు కూలిపోయాయి. వాటిలో శివాని జిల్లాలోని చాడీ నదిపై నిర్మించినవి రెండు ఉన్నాయి. అదే నదిపై నిర్మించిన మరొక వంతెనకు వెళ్లే రోడ్డు మార్గం వర్షానికి కొట్టుకుపోవడంతో ఇప్పుడు వారదికి దారి లేదు. బీహార్ రాష్ట్రంలోని మధుబని, సుపౌల జిల్లాలమధ్య కోశీ నది మీద 10 కిలోమీటర్ల పొడవున ఒక వంతెనను కడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన 'భారత్ మాల' ప్రాజెక్టులో భాగమైన ఈ బ్రిడ్జి మొన్న మార్చిలో కూలిపోయింది. ఇలా కొన్ని పాతవి, కొన్ని నిర్మాణ దశలో, మరికొన్ని ప్రారంభోత్సవం జరిగినవి కూలిపోవడం విచారకరం. నిర్దేశిత డిజైన్ ప్రకారం పనులు చేయకపోవడం, నాణ్యతలేని సామాగ్రిని వాడటం, ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటం తదితర కారణాలతోనే కొత్త నిర్మాణం ఉన్న



వంతెనలు పడిపోతున్నాయనేది ఇంజినీరింగ్ నిపుణుల పరిశీలన. పాత బ్రిడ్జిల నిర్మాణం బాధ్యతను గాలికి వదిలేయడం భావ్యమా! బీహార్ రాష్ట్రంలోనే కాదు, కీలక మౌలిక సదుపాయాల విషయంలో దేశమంతా ఇదేఅరాచకం.మూడు పువ్వులు, 36 కాయలుగా వర్ధిల్లుతుంది. వాస్తవంగా నాణ్యంగా నిర్మాణం చేపట్టే పనిమంతులకు మన దేశంలో లోటులేదు. ముఖ్యంగా వంతెనలు, ఫ్లైఓవర్లు వంటివి తరచూ పేకమెడల్లా కూలుతున్నాయి అంటే కారణంపాలకులు, అధికారులు, కాంట్రాక్టర్ల నడుమ పెనవేసుకుపోయిన చీకటి బంధాలు సామాన్య జనానికి యమపాశాలవుతున్నాయి. అక్రమాలలో ఆరితేరిన అవినీతి బృందాలు నాసిరకం పనులతో వందలకోట్లు ప్రజాధనాన్ని తుడిచిపెట్టుకుపోతున్నారు. మనదేశంలోనే ఎందుకిలా? న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో బ్రిడ్జ్ ఇంజినీరింగ్ స్ట్రక్చర్ విభాగానికి చెందిన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ రాజీవ్ కుమార్ గార్గ బృందం మనదేశంలో వంతెన (బ్రిడ్జి)లు కూలిపోతున్న వైనంపై కొంతకాలంగా అధ్యయనం చేస్తున్నారు. భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి విపత్తుల వల్ల మనదేశంలో కూలిపోతుందని ఆ బృందం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. వంతెనలకు సమీపంలో నదుల్లో ఇసుకను విపరీతంగా తవ్వివేయడం వల్ల వంతెన పునాదులు బలహీనపడుతున్నాయని, దానికితోడు నిర్మాణ సమయంలో వినియోగించే మెటల్, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడం వల్ల కూడా వంతెనలు కూలుతున్నాయని తేల్చారు. ప్రాథమికంగా వంతెన నిర్మాణానికి ఇచ్చే డిజైన్‌కు తర్వాత కట్టేటప్పుడు పాటించడానికి ఉన్నవ్యత్యాసాలు కూడా వంతెనలు కూలడానికి కారణమని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా 1977 తర్వాత 40యేళ్లలో 2130 వంతెనలు పడిపోయాయి. 2020-22 మధ్యకాలంలో జాతీయరహదారుల మీద సగటున నెలకు ఒకబ్రిడ్జి చొప్పున కూలిపోయిందని కేంద్రమే మొన్నడిసెంబరులో రాజ్యసభలో వెల్లడించింది. యేడాదిన్నర కిందట గుజరాత్‌లో మోర్బీలో తీగలవంతెన తెగిపడి 140మంది మరణించారు. పంజాగుట్ట, కోల్‌కోతా మొదలు మహారాష్ట్ర చిప్లూన్ వరకు ఎన్నోచోట్ల ఫ్లైఓవర్లు నేలమట్టమయ్యాయి. ఇటువంటి వార్తలు వినడమేతప్ప ఆయా నిర్మాణాల దుర్గతికి కారకులైనవారికి ఎప్పుడైనా శిక్షలుపడ్డాయా? ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప, తర్వాత ఎక్కడెక్కడ సర్దుకుపోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. కానీ విదేశాలైన చైనా, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాల్లో అవినీతి తిమింగలాలకు మరణశిక్షలు విధిస్తుంటారు.మన దగ్గరమో పొట్టపగలేలా ప్రజల సొమ్మును మేసిన మహానుభావులే మహానేతలై మననెత్తిపై మనమే కూర్చోబెట్టుకుంటున్నాము. ఈ దౌర్భాగ్యమే అన్నిరకాల అక్రమాలకు తల్లివేరైన రాజకీయ అవినీతిని పెంచిపోషినంత కాలం మనదేశం అభివృద్ధి చెందదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టిఎక్కడ ఎలాంటి బ్రిడ్జిలైనా, వంతెనలైనా సరే రకరకాల కోణాలలో అధ్యయనం చేసి, పొంచి ఉన్న ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని అన్నింటికీ తట్టుకునేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి కట్టాలి. ఆమేరకు వంతెనల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి. పర్యవేక్షణ పెంచాలి.ఇలా జరుగుతున్న వరుస దుర్ఘటన నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమగ్ర నిపుణులచే దర్యాప్తు జరిపించి దేశం,రాష్ట్రంలో ఉన్న అన్నింటిపై నాణ్యత, వాటి కాలపరిమితిపై అధ్యయనం చేసి, కాలంతీరిన వాటినిపునర్నిర్మాణం, నూతన నిర్మాణాల్లో నాణ్యతల అంశం ముమ్మాటికీ ప్రజాజీవనానికి, ప్రజాధనానికి భద్రత, బాధ్యత పాలకుల పైనే ఉందనే వాస్తవాన్ని విస్మరించరాదు. ●

# జనారణ్యంలో క్రూర మృగాల సంచారం

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల కాలంలో జన సంచారం కలిగిన ప్రాంతాలలో క్రూరమృగాలైన చిరుత పులి, పులి, ఎలుగుబంటి మొదలగు జంతువులు జనవాసాలలో వచ్చి అందుబాటులో ఉన్న పెంపుడు జంతువులను అనగా నక్క, మేక, పాడి పశువులను సైతం భక్షిస్తున్నాయి. వాటి ఉనికి తెలిసి మనుషులు భయకంపితులు అవుతున్నారు. ఒక్కోసారి మనుషులపై దాడిచేసి గాయపరచి, హతమార్చిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లాలి అంటే వణికిపోతున్నారు. అందుకని గుంపులుగా పొలం పనులకు వెళుతున్నారు. మేము చిరుతను చూశాం అని జనాలు చెబుతుండడంతో అటవీశాఖ అప్రమత్తమైంది. వెంటనే క్రూరమృగాలు సంచరించిన చోట వివరాలు సేకరించి వాటిని పట్టుకోవడానికి బోనులు సిద్ధం చేసింది. ఇంతవరకు పర్వాలేదు. కాని అవి మనుషులను చంపితే ఎవరు బాధ్యులు. ఒక్కోసారి వాటిని మనుషులు హతమారిస్తే అటవీ చట్టాల ప్రకారం కేసు బుక్ అవుతుంది. వన్యప్రాణులు కావచ్చు. క్రూరమృగాలు కావొచ్చు. వాటిని వేటాడి చంపితే జరిమానా, జైలు శిక్ష సదరు వ్యక్తికి పడతాయి. ఇక ఆ వ్యక్తి కోర్టు చుట్టూ తిరగవలసి వస్తుంది. ఇది తలకు మించిన భారంగా వ్యక్తులకు తోస్తుంది. దీన్ని అంటే అటవీ చట్టాలను సవరించాలి అని ప్రజలు కోరుతున్నారు. అటవీ శాఖ వారు క్రూరమృగాలను బంధించడానికి బోనులు ఏర్పాటు చేస్తున్నారు బాగానే ఉంది. అయితే బోనులో పడిన క్రూర జంతువులను ఏ జంతు ప్రదర్శనశాలలోవదిలితే బాగుంటుంది. అలాకాక వాటిని మళ్లీ దట్టమైన అడవులలో స్వేచ్ఛగా వదిలి పెడుతున్నారు. దీనితో సమస్య మళ్లీ మొదటికే వస్తోంది. బోనులో చిక్కిన వాటిని ఎందుకు అడవులలో వదలాలి. వాటిని 'జూ'లో వదలండి అనే వారి సంఖ్య మిక్కుటంగా ఉంది. అవి




మంచినీటి కోసమో, ఆహారం కోసమో అడవుల గుండా శివారు ఊర్లల్లోకి వచ్చి మనుషులు, పెంపుడు జంతువుల ప్రాణాలు తీస్తున్నాయి. కొందరు ధైర్యంతో వాటిని చంపితే కేసులు, అదే మనుషులను చంపితే ఇక ఆ కుటుంబానికి దిక్కు ఎవరు. క్రూరమృగాల బారినపడిన వారికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాల్సిందే. పుణ్యక్షేత్రాలలో ముఖ్యంగా తిరుమల అడవులలో ఇవి దారితప్పి వస్తున్నాయో, మరో కారణంగా వస్తున్నాయో తెలీదు. కాని పాదచారులను హడలెత్తిస్తున్నాయి. ఆ విధంగా ఓ చిన్నారిని పొట్టన పెట్టుకున్న సంగతి విదితమే. తరువాత మరెన్నో మార్లు క్రూరమృగాలు మనుషుల కంట పడిన సందర్భాలు ఉన్నాయి. వాటిని ఎదుర్కోవడానికి తిరుమల దేవస్థానం వారు కట్టెలు భక్తులకు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు కాలిబాటన నడిచి వెళ్లే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందని భోగట్టా.మహానంది పుణ్యక్షేత్రంలో కూడా చిరుత కనిపించింది. ఇదిలా ఉండగా ఈ మధ్య ఎలుగుబంట్లు దర్శనం ఇచ్చిన విషయం వెలుగులోకి వచ్చింది. ఇవి ఎందుకు జనవాసాలలోకి వస్తున్నాయి. వచ్చిన వాటిని అతికష్టంతో బోనులో బంధించి మళ్లీ అడవులలోకి పంపుతున్నారు. ఇలాగే బంధించిన వాటిని వదిలిపెడితే మళ్లీ జనవాసాలలోకి వచ్చి బేంబేలు కలిగిస్తున్నాయి. ఇవి నీళ్లు, ఆహారం లేక వస్తున్నాయి అని అటవీశాఖ వారు అంటున్నారు. కాని ఈ సమాధానంతో జనాలు అంగీకరించడం లేదు. వాటిని 'జూ'కు తరలించడమే శ్రేయస్కరం అని వాదిస్తున్నారు. పర్యావరణం రక్షించాలి.జంతువులు స్వేచ్ఛగా సంచరించాలి. అప్పుడే పర్యావరణ రక్షణ అని కొందరి వాదన. జూలో స్వేచ్ఛగా సంచరిస్తాయి అని ఎక్కువ మంది జనాల మాట. ఏదిఏమైనప్పటికీ క్రూర జంతువులను వివిధ జంతు ప్రదర్శన శాలలోనే స్వేచ్ఛగా వదిలి, అవి మళ్లీ జనవాసాలలోకి రాకుండా ఉండాలని, అప్పుడే ప్రజలకు రక్షణ ఉంటుందని ఎక్కువ మంది అభిప్రాయంగా ఉంది. దీనిపై అటవీ శాఖ, ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి. ●

# సస్పెన్షన్లు సరే.. శిక్షలు పడతాయా?

ఫిరోజ్ ఖాన్

రాష్ట్రంలో అధికార మార్పిడి తర్వాత ఎసిబి దాడులు పెరిగిపోయాయి. ఆరు నెలల్లో 70 మందికిపైగా లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మరికొందరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ఎసిబి అధికారులు పక్కా ప్రణాళికతో దాడులుచేస్తున్నారు. సాక్ష్యాధారాల కోసం వీడియోలు రికార్డు చేస్తున్నారు. అరెస్టులతో సరిపెట్టకుండా వారి ఆస్తులు, బినామీల వివరాలు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులు, బంగారం, భూములు, స్థిర, చరాస్తులను లెక్కగడుతున్నారు. ఎసిబి కేసు నమోదు కాగానే సంబంధిత శాఖలు వారిని సస్పెండ్ చేస్తున్నాయి. అయితే ఎసిబి కేసుల చరిత్రను పరిశీలిస్తే అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన వారిలో కొందరికి మాత్రమే శిక్షలు పడుతుండగా, మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండా మళ్లీ ఉద్యోగంలో చేరుతున్నట్లు తెలుస్తున్నది. మరికొందరిపై విచారణకు అసలు ప్రభుత్వం అనుమతికూడా ఇవ్వడం లేదు. దీంతో లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ వారిపై కచ్చితంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం, ఎసిబి వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. సాధారణంగా ఎసిబి అధికారులు రెండు రకాల కేసులు నమోదు చేస్తారు. ఇందులో మొదటిది లంచం అడుగుతున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత ఉద్యోగులను లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం. దీన్ని ట్రాప్ కేసు అని పిలుస్తారు. రెండోది ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. అవినీతి చేసి ఆస్తులు సంపాదించినట్టు కంప్లయింట్ వస్తే మొదట వివరాలు సేకరించి, ఆ తర్వాత వారి ఇండ్లు, బంధువులు, బినామీల ఇండ్లపై ఒకేసారి దాడులు చేశారు. డబ్బు, పత్రాలు, బంగారం అన్నీ స్వాధీనం చేసుకుంటారు. ఆ తర్వాత వారి జీతం, ఇతర అధికారిక ఆదాయాలూఅన్నీ లెక్కవేసి, అంతకంటే ఎక్కువ ఉంటే అది ఎలా వచ్చిందో విచారణ జరుపుతారు. సరైన కారణాలు చెప్పకుంటే ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసు పెడతారు. రెండేళ్ల క్రితం వరకు ఎసిబి ట్రాప్ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. 2016లో ఎసిబి 89 ట్రాప్ కేసులు నమోదు చేస్తే 2017లో 65 ట్రాప్‌లు నమోదు చేసింది. 2018లో 152, ఇంకా 2019లో 168 ట్రాప్ కేసులు పెట్టింది. ఆ తర్వాత ట్రాప్ కేసుల సంఖ్య బాగా తగ్గింది. 2020లో 65, ఇంకా 2021లో 68 ట్రాప్ కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు పూర్తిస్థాయి వివరాలు అందించడానికి ఎసిబి అధికారులు నిరాకరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. లంచం తీసుకుంటూ లేదా ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఎసిబికి పట్టుబడుతున్న వారిలో చాలా మందికి శిక్షలు పడడం లేదనే చర్చ జరుగుతున్నది. సగంమందిపైనే నేర నిరూపణ జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. అప్పటికప్పుడు శాఖాపరంగా సస్పెన్షన్‌కు గురైనా ఆ తర్వాత ఏడాదికో, రెండేళ్లకో ఎలాగోలా విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వంద మందిలో 52 మందిపై కేసులు రుజువు అవుతుండగా, తెలంగాణలో



వందలో 63 మంది కేసులు రుజువు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా వుంటే ట్రాప్ కేసుల్లో 65 శాతం శిక్షలుపడుతుంటే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో 12 శాతం కూడా శిక్షలు పడనట్లు తెలుస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రెండువేలకు పైగా ఎసిబి కేసులు ఇంకా పెండింగ్‌లోనే ఉండడం గమనార్హం. ఎసిబి కేసుల్లో చిన్నస్థాయి ఉద్యోగులకే శిక్షలు పడుతున్నాయని, వారిపైనే చర్యలు తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. ప్రభుత్వ అధికారులపై ప్రాసిక్యూషన్ జరపాలంటే సర్కారు అనుమతి కావాలన్న నిబంధన కొందరికి వరంగా మారుతున్నదని, ఎసిబికి పట్టుబడినవారు తమ పలుకుబడిని ఉపయోగించి, రాజకీయనేతల ద్వారా ఒత్తిళ్లు చేయించి ఉన్నతాధికారులు ప్రాసిక్యూషన్‌కు అనుమతివ్వకుండా చూసుకుంటున్నారనే చర్చ సైతం ఉన్నది. దీనివల్ల కేసులు ఏళ్లతరబడి పెండింగ్లో పడిపోతున్నాయి.కొన్ని కేసులైతే కోర్టు విచారణకు వెళ్లకుండానే మూసివేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో ఒక్క రెవెన్యూశాఖలోనే 50కిపైగా ఎసిబి కేసులను మూసివేశారనే చర్చ ఉన్నది. నిబంధనల ప్రకారం ఎసిబి నివేదికపై ట్రాప్‌కేసులో పట్టుబడ్డవారిపై మూడు నెలల్లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆరునెలల్లో ప్రభుత్వం విచారణ జరిపిచర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో నెలల తరబడి విచారణ సాగుతుండడంతో చాలామంది తప్పించుకుంటున్నారనే చర్చ ఉన్నది. యేడాదికిపైగా విచారణ కొనసాగితే కేసు వీగిపోయేఅవకాశాలే ఎక్కువగా ఉంటాయని నిపుణులుచెబుతున్నారు. సాక్ష్యాలు తారుమారు కావడం, సాక్ష్యులు ఏటో వెళ్లిపోవడం, బాధితులు,నిందితులమధ్య ఒప్పందాలు కుదరడం,ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణను ప్రభావితం చేయగలగడం ఇలా అనేక కారణాలతో కేసులు నీరుగారిపోతాయని పేర్కొంటున్నారు.మరోవైపు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి ఎసిబి కేసులున్నా అవి తేలకుండానే కొందరు మళ్లీవిధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. కోర్టుల్లో కేసులు నడుస్తున్నా సర్వీసు నిబంధనల వంకతో ఎసిబి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు తిరిగివిధుల్లో చేరిపోతుండటం విమర్శలకు తావిస్తున్నది.ఎసిబి దాడులను పరిశీలిస్తే కొన్నిశాఖల్లో అవినీతి పేరుకుపోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అవినీతి కేసుల్లో ఎక్కువగా రెవెన్యూశాఖ అధికారులు,సిబ్బంది పట్టుబడుతుండగా మున్సిపల్ శాఖ రెండో స్థానంలోఉంది.పోలీసు,పంచాయతీరాజ్ ఉద్యోగులూ ఎసిబికి చిక్కుతున్నారు. అంతేకాకుండా దేవాదాయ, కమర్షియల్ ట్యాక్స్, వ్యవసాయశాఖ అధికారులుకూడా అధిక సంఖ్యలో ఎసిబికి పట్టుబడుతున్నారు. 2017లో ఎసిబి65 కేసులు పెట్టగాఅందులో 17 రెవెన్యూశాఖకు చెందినవే. 2018లో 147 ఎసిబి కేసులు నమోదైతే 34కేసుల్లో పట్టుబడ్డవారు రెవెన్యూఉద్యోగులే కావడంగమనార్హం. ప్రతియేటా రెవెన్యూ ఉద్యోగుల సంఖ్యనే ఎక్కువగా ఉండట విశేషం. 2018లో 173కేసులు నమోదైతే ఇందులో54మంది రెవెన్యూ శాఖకు చెందినవారు ఉండగా,25మంది మున్సిపల్,18మంది పోలీసు డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఉద్యోగులున్నారు. తెలంగాణ అవినీతి నిరోధకశాఖ హెల్ప్‌లైన్ సేవలు ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. లంచంకోసం అధికారులు వేధిస్తే ఈ నంబర్‌కుఫోన్ చేసి ఫిర్యాదుచేయవచ్చు.అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు యేటేటా తమ ఆస్తిపాస్తులను రిటర్న్స్‌రూపంలో చూపించాల్సిఉండగా అది జరగడం లేదు.దీన్ని కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.అవినీతికి పాల్పడేఅధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసేచట్టం తీసుకురావాలనే డిమాండ్ ఉన్నది. ●

# మూడు రెట్లు వేగంతో పని చేస్తా

## రష్యాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

### టీమ్ ఇండియా విజయ రహస్యం కూడా అదే: ప్రధాని




**మాస్కో, జులై 9:** ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ప్రవాస భారతీయుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మన ఎదుగుదలను ప్రపంచం గుర్తిస్తోందని అన్నారు. రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారని, మూడు రెట్ల వేగం తో పనిచేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్లమంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. 'ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది' అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మ విశ్వాసం దేశానికి అతి పెద్ద ఆయుధమని అన్నారు. సవాళ్లను సవాల్ చేయడం తన డీఎన్‌ఏలోనే ఉందన్నారు. 'ఇటీవల టీమ్ ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపుకోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈరోజుల్లో యువత చివరి క్షణం వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకు సాగే వారినే విజయం వరిస్తుంది' అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంలో సినిమాలది కీలకపాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమా రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోడీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 'భారత్– రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యా చలి కాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్వాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను' అని తెలిపారు.



## రష్యా కళాకారులకు మోడీ ప్రశంసలు

### రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని సంభాషణ

**మాస్కో, జులై 9:** ప్రధాని నరేంద్ర మోడీ రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని భారతీయులను కలిశారు. వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రవాస భారతీయులతో పలు ప్రశ్నలడిగి, వారితో ఉత్సాహంగా ముచ్చటించారు. తనకు స్వాగతం పలికేందుకు ప్రదర్శించిన రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని మోడీ సంభాషించారు. మాస్కోలో భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి చేసే ప్రసంగానికి ముందు త్రివర్ణ పతాకాన్ని చేబూనిన భారతీయులు చప్పట్లతో మోడీ, మోడీ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తన ప్రసంగంలో మోడీ ఒక శుభవార్త పంచుకున్నారు. రష్యాలో కొత్త కాన్సులేట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. కజాన్, యెకటెరిన్‌బర్గ్‌లలో భారత కాన్సులేట్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది పర్యాటకం, వ్యాపార వాణిజ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఎన్నాళ్ల నుంచి డ్యాన్స్ నేర్చుకుంటున్నారని కళాకారులను ప్రధాని మోడీ ప్రశ్నించారు. కొంతమంది పదేళ్లు, మరికొంత మంది 30ఏళ్లు అని సమాధానమిచ్చారు. కొంత మంది భారతదేశంతో, మోడీతో తమకున్న అనుభవాన్ని పంచుకున్నారు. ఇస్కాన్ మాస్కో ప్రెసిడెంట్, సాధు ప్రియాదాస్, రామ్ కృష్ణ మిషన్ నుండి స్వామి ఆత్మలోకానంద తదితరులు మాట్లాడారు. రష్యాలోని మాస్కోకు చేరుకున్న ప్రధాని మోడీ తన పర్యటనను కొనసాగిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రష్యా ఉప ప్రధాని డెనిస్ మంత్రోవ్ స్వాగతి పలికారు. ఈ సందర్భంగా తన ఇంటికి వచ్చిన మోడీకి పుతిన్ ఘనస్వాగతం పలికారు. మోడీని ప్రశంసల్లో ముంచెత్తారు.

## అత్త ఇంటికి జగన్నాథుడు..రథయాత్రలో అద్భుత ఘట్టం

**భువనేశ్వర్, జులై 9:** ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. మంగళహారతితో రథయాత్ర ప్రారంభమయింది. జై జగన్నాథ్ అంటూ భక్తులు నినాదాలు చేస్తుండగా రథయాత్ర మొదలయింది. భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాల తాళ్లను ముందుకు లాగారు. డప్పు దరువుల మధ్య బలభద్రుడి రథంతో జగన్నాథుడు తన అత్త అయిన గుండిచా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి జగన్నాథుని పూజలు అందుకున్న జగన్నాథుడు, సుభద్రలు గుండిచా ఆలయంలోకి ప్రవేశించనున్నారు. 53 ఏళ్ల తర్వాత ఈ సారి పూరీలో రథయాత్ర రెండు రోజుల పాటు జరుగుతోంది. కాగా ఒడిశాలోని ఝూర్సుగూడ జిల్లాలో రథయాత్ర సందర్భంగా శ్యామ్ సుందర్ కిషన్ (45) అనే భక్తుడు రథం చక్రాల కింద పడి మృతి చెందాడు. కుకుజుంఘా గ్రామంలో జగన్నాథ రథాన్ని లాగుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరో వైపు పూరీలో జరిగిన రథయాత్రలో కొంతమంది



సోదరి దేవి సుభద్ర ఆసీనురాలైన రథం కూడా గుండిచా ఆలయానికి చేరుకుంది. మంగళవారం తెల్లవారుఝాము వరకు రథాలపైనే ఆసీనులై పోలీసులతో సహా 130 మంది గాయపడ్డారు. వారిలో సగం మంది చికిత్స తర్వాత డిశ్చార్జి కాగా, 40 మందికి చికిత్స కొనసాగుతోంది.

## అమెరికాలో వెట్టి చాకిరి.. నలుగురు తెలుగువారు అరెస్టు



**వాషింగ్టన్,జులై 9:**అమెరికాలో నలుగురు తెలుగువాళ్లు అరెస్టయ్యారు. మానవ అక్రమ రవాణాతో పాటు పలువుర్ని నిర్భందించి తమ కంపెనీల్లో వెట్టి చాకిరి చేయిస్తున్నందుకు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో దాదాపు 100 మందికి పైగా నిర్భదించింది వారితో బలవంతంగా పనిచేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. టెక్సాస్‌లో రాష్ట్రం గిన్స్‌బర్గ్ లేన్‌లోని 1000వ బ్లాక్‌లో ఓ ఇంట్లో అనుమానాస్పద కార్యక్రలాపాలు జరుగుతున్నాయని కొద్దిరోజుల క్రితం ప్రిన్స్‌టన్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఈ ఏడాది మార్చి 13న వధ్యాహ్నం 3గం.ల ప్రాంతంలో సంతోష్ కట్కూరి నివాసంలో ప్రిన్స్‌టన్ పోలీసులు, సీఐడీ విభాగం సోదాలు నిర్వహించారు. 15 మంది యువతులను ఆ ఇంట్లో గుర్తించారు. వారితో కట్కూరి ఇతరషెల్ కంపెనీల్లో సంతోష్ భార్య ద్వారక గుండా బలవంతంగా పనిచేయిస్తున్నట్లు నిర్ధారించారు. వారి నుంచి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సోదాల అనంతరం జరిపిన విచారణలో ప్రిన్స్‌టన్‌తో పాటు మెలిసా, మెక్‌కిన్నీ తదితర ప్రాంతాల్లోనూ ఇలాగే బాధితులతో బలవంతంగా వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు గుర్తించారు.

ఆయా ప్రాంతాల్లోనూ ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ఇతర కీలక డాక్యుమెంట్లను సీజ్ చేశారు. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం.. నిందితులు అక్రమంగా కంపెనీలు నెలకొల్పి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అరెస్టు వారెంట్ జారీచేశారు. దీంతో వారిపై హ్యూమన్ ట్రాఫికింగ్, గృహ నిర్బంధం తదితర కేసులు నమోదు చేశారు.



## బెంగళూరులోని విరాట్ కోహ్లీ పబ్‌పై పోలీసు కేసు

**బెంగళూరు, జులై 9:** నిబంధనలు ఉల్లంఘించి అర్ధరాత్రి దాటిన తర్వాత నడుపుతున్న పబ్‌లపై బెంగళూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇందులో విరాట్ కోహ్లీకి చెందిన పబ్ కూడా ఉంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి చెందిన పబ్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా దానిని నిర్వహిస్తుండటంతో ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో కోహ్లీకి చెందిన వన్8 కమ్యూన్‌తో పాటు మరి కొన్ని పబ్‌లు నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాటి నుంచి పెద్ద శబ్దంతో సంగీతం వినిపిస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వాటికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత కూడా నిర్వాహకులు వాటిని తెరిచే ఉంచినట్లు గుర్తించామని పోలీసుల తెలిపారు. 'దీనిపై మేం దర్యాప్తు చేస్తున్నాం. బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటాం' అని వెల్లడించారు. ప్రస్తుతం వన్8 కమ్యూన్ మేనేజర్‌పై కేసు నమోదైంది. ఇతర మెట్రో సిటీ లైన ఢిల్లీ, ముంబయి, పుణె, కోల్‌కత్తాలో కూడా వన్8 కమ్యూన్ బ్రాంచ్‌లు ఉన్నాయి.

## లైసెన్స్‌రద్దయిన 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం : పతంజలి ఆయుర్వేద్




**న్యూఢిల్లీ, జులై 9:** లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను ఆపేశామని పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సుప్రీంకోర్టుకు వెలడించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పతంజలి ఉత్పత్తుల లైసెన్స్‌లు రద్దు చేసిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 5,606 ఫ్రాంచైజీ స్టోర్లకు 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పతంజలి మంగళవారం సుప్రీం కోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. ఈ ఉత్పత్తులను వెనక్కి పంపించాలని స్టోర్లకు సూచించినట్లు చెప్పింది. అదేవిధంగా లైసెన్స్ రద్దు అయిన ఈ 14 ఉత్పత్తులకు సంబంధించి ప్రకటనలు సైతం నిలిపివేయాలని పలు మీడియా సంస్థలకు తెలిపామని పతంజలి అఫిడవిట్‌లో పేర్కొంది. ఇక తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. పతంజలి నకిలీ ప్రకటన కేసు విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణ చెప్పిన క్షమాపణలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తప్పుదోవ పట్టించేలా పతంజలి వాణిజ్య ప్రకటనలు ఇచ్చిందని నిర్ధారణ కావడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆ సంస్థపై చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఈ సంస్థకు సంబంధించి 14 రకాల ఉత్పత్తుల తయారీ లైసెన్సును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం లైసెన్స్ రద్దు చేసిన 14 రకాల తమ ఉత్పత్తుల అమ్మకాలు నిలిపి వేసినట్లు పతంజలి సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది.

# ట్రంప్‌ను ఓడించాలంటే నేనే ఉత్తమం

## నాటకాలాపండి.. ముమ్మాటికీ నేనే అభ్యర్థిని

### డెమోక్రాట్లకు బైడెన్ లేఖ



**వాషింగ్టన్, జులై 9:** డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిని తానేనని జో బైడెన్ పునరుద్ఘాటించారు. తన అభ్యర్థిత్వంపై పార్టీలో అంతర్గత నాటకాలు, వదంతులను ఇక కట్టిపెట్టాలన్నారు. బరి నుంచి తాను వైదొలగాలని డిమాండ్ చేస్తున్న దాతలు, కొందరు డెమోక్రాట్ సభ్యులకు ఆయన సోమవారం ఈ మేరకు రెండు పేజీల లేఖ రాశారు. తన విషయంలో వీరు వ్యక్తపరుస్తున్న ఆందోళనలు ఏమిటనేది తెలుసుకున్నానని, వాటినేమీ గాలికి వదిలేయలేదని స్పష్టం చేశారు. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించేందుకు తానే ఉత్తమం అనే గట్టి నమ్మకంతో ఉన్నానని, అలాంటి విశ్వాసం లేకపోతే ఎన్నికల గోదాలోకి దూకేవాడిని కాదని చెప్పారు. బరిలో తాను ఉన్నానని, వెనుదిరిగిపోయేదే లేదని తేల్చి చెప్పారు.

**మూడున్నరేళ్ల పనితీరును 90 నిమిషాల చర్చతో తీసేయలేరు:** మూడున్నరేళ్లుగా తాను కనపరిచిన పనితీరును 90 నిమిషాల చర్చా కార్యక్రమంతో తీసిపారేయలేరని బైడెన్ అన్నారు. 'నేను వైదొలగాలని అంటున్న వారు కొద్దిమంది మాత్రమే. ఆర్థిక రంగాన్ని గాడిలోపెట్టి, నిరుద్యోగాన్ని తగ్గించి, ప్రపంచంలో అమెరికా స్థానాన్ని పునరుద్ధరించగలిగాను. 'ప్రైమరీల' ఎన్నికల్లో నాకు అనుకూలంగా ఇంతవరకు లక్షల మంది ఓట్లు వేశారు. మరి వైదొలగాలని కొంతమంది శాసనకర్తలు నన్ను ఎలా డిమాండ్ చేస్తున్నారు? నేను తప్పుకోను. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా ధర్మం. పార్టీ అభ్యర్థిని నిర్ణయించాల్సింది వారే గానీ మరొకరు కాదు. సొంత పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోకుండా దేశంలో ప్రజాస్వామ్యానికి అండగా మనం ఎలా నిలబడగలం? నేను అలా చేయను. చేయలేను' అని స్వరం పెంచి స్పష్టం చేశారు. ట్రంప్‌ను ఓడించడమే ఇప్పుడు తమ ఏకైక కర్తవ్యమని చెప్పారు. సంకల్పం ఏమాత్రం సడలినా అది ట్రంప్‌నకు లబ్ధి కలిగిస్తుందన్నారు.

**తప్పుకోవాలంటున్న సొంత పార్టీ**

పోటీ నుంచి బైడెన్ తప్పుకోవాలని పాలక డెమోక్రటిక్ పార్టీ ముఖ్యులే భావిస్తున్నారు. పార్లమెంట్‌లో కీలక కమిటీల నాయకులైన అయిదుగురు డెమోక్రటిక్ పార్టీ ప్రముఖులు తాజాగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి అభిప్రాయాన్ని బహిరంగంగా కానీ, పరోక్షంగాగానీ వ్యక్తపరిచిన డెమోక్రటిక్ నాయకుల సంఖ్య పదికి చేరింది. వీరంతా న్యాయవ్యవస్థ, సాయుధ దళాలు, ఇంటెలిజెన్స్ కమిటీలలో సభ్యులే.

# హత్రాస్ తొక్కిసలాటకు అసలు కారణం? సిట్ నివేదిక ఏం చెప్పిందంటే!

**లక్నో,జులై 9:** సంచలనం సృష్టించిన హత్రాస్ తొక్కిసలాట ఘటనపై సిట్ నివేదిక సమర్పించింది. ఇందులో కుట్ర కోణాన్ని కొట్టిపారేయలేమని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లోని హథ్రస్‌లో బోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక కనీస ఏర్పాట్లు చేయలేదు. ఎలాంటి పోలీసులు వెరిఫికేషన్ లేకుండా వాలంటీర్లను నియమించుకున్నారు. భద్రతాపరమైన ఏర్పాట్లు కూడా లేవు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు వారు బయటకు వెళ్లేందుకు బారికేడ్లు కూడా పెట్టలేదు. ప్రమాదం జరగ్గానే నిర్వాహకుల కమిటీలోని సభ్యులు అక్కడి నుంచి పారిపోయారు' అని సిట్ తన నివేదికలో వెల్లడించింది. అటు స్థానిక పోలీసులు, యంత్రాంగం కూడా ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోలేదని సిట్ తెలిపింది. సత్సంగ్ జరిగే వేదిక ప్రాంగణాన్ని తనిఖీ చేయకుండా కనీసం సీనియర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సబ్‌డి



బృందం విస్తృత విచారణ జరిపింది. ఆ నివేదికను మంగళవారం యూపీ ప్రభుత్వానికి సమర్పించింది. తొక్కిసలాటకు నిర్వాహకులదే బాధ్యత అని, స్థానిక యంత్రాంగం కూడా ఉదాసీనంగా వ్యవహరించిందని పేర్కొంది.' తొక్కిసలాట ఘటననై ప్రత్యక్షసాక్షులు చెప్పిన వివరాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా ప్రమాదానికి ఈవెంట్ ఆర్గనైజర్ల నిర్వహణ వైఫల్యమే కారణమని ప్రాథమికంగా తెలిసింది. వాస్తవాలను దాచిపెట్టి నిర్వాహకులు సత్సంగ్ కార్యక్రమానికి అనుమతులు తీసుకున్నారు. షరతులు పాటించలేదు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలను ఆహ్వానించి.. వారికి స్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆ కార్యక్రమానికి అనుమతులిచ్చారని సిట్ తెలిపింది. సర్కిల్ ఆఫీసర్, రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్, ఔట్ పోస్ట్ ఇన్‌ఛార్జ్ అందరూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపింది. వీరిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. అయితే ఈ ఘటనలో కుట్రకోణాన్ని కూడా తాము కొట్టిపారేయలేమని, దానిపై సమగ్ర దర్యాప్తు అవసరమని సిట్ అభిప్రాయపడింది.

ఈ నివేదిక ఆధారంగా యూపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానిక సబ్ డిస్ట్రిక్ మేజిస్ట్రేట్, సర్కిల్ అధికారితో పాటు మరో నలుగురిని మంగళవారం సస్పెండ్ చేసింది.

## పర్వతారోహణకు వెళ్లి అదృశ్యం..

### 22 యేళ్ల తర్వాత చెక్కుచెదరని స్థితిలో మృతదేహం లభ్యం

**లిమా, జులై 9:** 22 యేళ్ల క్రితం పర్వతారోహణకు వెళ్లి అదృశ్యమైన ఓ అమెరికా పర్వతారోహకుడి మృతదేహం ఇటీవల బయటపడింది. ఈ ఘటన పెరులో చోటుచేసుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా మంచు కరిగిపోవడంతో అతడి మృతదేహం బయటపడిందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 2002లో అమెరికాకు చెందిన విలియం స్టాంప్‌ఫ్ల్ (59) అనే పర్వతారోహకుడు పెరూలోని హుస్కరన్ పర్వతాన్ని అధిరోంచారు. దీని ఎత్తు 6,700 మీటర్లు (22,000 అడుగులు). పర్వతం ఎక్కుతుండగా, కొంతసేపటి తర్వాత అతడు అదృశ్యమయ్యాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా అతడి ఆచూకీ దొరకలేదు. దీంతో పర్వతారోహకుడి కుటుంబం అతడిపై ఆశలు వదులుకుంది. కాగా తాజాగా వాతావరణంలో మార్పులువల్ల పర్వతం మీద ఉన్న మంచు కరుగుతూ వస్తోంది. అలా కరుగుతున్న సమయంలో 22యేళ్ల క్రితం అదృశ్యమైన పర్వతారోహకుడి మృతదేహం బయటపడింది. అయితే ఇన్నేళ్లు పర్వతారోహకుడి శరీరంపై మంచు దట్టంగా పేరుకుపోవడంతో అతడి శరీరం మునుపటిలానే ఉంది. ఒంటిపైన ఉన్న దుస్తులు, షూ, పాస్‌పోర్టు ఏమాత్రం చెక్కుచెదరలేదు. మృతదేహం వద్ద దొరికిన పాస్‌పోర్టు ఆధారంగా వారి కుటుంబసభ్యులను సంప్రదించామని, మృతదేహాన్ని వారికి అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఈశాన్య పెరూలోని హుస్కరన్, కాషాన్ వంటి పర్వతాలను దేశీయ, విదేశీ పర్వాతారోహకులు అధిరోహిస్తుంటారు. కాగా ఇటీవల ఇజ్రాయెల్, ఇటలీకి చెందిన ఇద్దరు పర్వతారోహకులు హుస్కరన్ పర్వతాన్ని అధిరోహిస్తూ మృతి చెందారు.

## రాయబరేలీ హనుమాన్ ఆలయంలో రాహుల్ పూజలు




**రాయబరేలీ, జులై 9:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తన సొంత నియోజకవర్గమైన రాయబరేలిలో మంగళవారంనాడు పర్యటించారు. బ్రచావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తనసొంత నియోజకవర్గమైన రాయబరేలి మంగళవారం నాడు పర్యటించారు. బ్రచావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యక పూజలు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతారని, పార్టీ కార్యకర్తలతో కూడా సమావేశమవుతారని కాంగ్రెస్ జిల్లా విభాగం అధ్యక్షుడు పంకజ్ తివారీ తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడుగా నియమితులైన తర్వాత రాహుల్‌గాంధీ తన సొంత నియోజక వర్గానికి రావడం ఇదే మొదటిసారి. కాగా, ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలి నుంచి 3.90 లక్షల ఓట్ల ఆధిక్యంతో రాహుల్ గెలిచారు. కేరళలోని వయనాడ్ నుంచి కూడా భారీ మెజారిటీతో గెలిచినప్పటికీ ఆ నియోజకవర్గాన్ని ఆయన వదులు కున్నారు. వయనాయడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 సీట్లు గెలుచు కోగా, వయనాడ్‌కు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ సంఖ్యాబలం 98కి తగ్గింది.

## ఎన్డీయే నెలరోజుల పాలనపై కాంగ్రెస్ ఫ్యాక్ట్‌షీట్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిబాధ్యతలు స్వీకరించి సరిగ్గా నెలరోజులు పూర్తిచేసుకుంది. ఈ నేపథ్యంలో మోడీ పాలనపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈనెలరోజుల్లో మోడీ పాలనలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న పది కీలక అంశాలు రైలుప్రమాదం నీట్ పేపర్‌లీక్, జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు ఇలా పలు అంశాలను కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా సోషల్ మీడియాలో ప్రస్తావించింది. పశ్చిమబెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం, జమ్ముకాశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు, ఎనిమిది మంది సైనికులు మృతి, పదిమందిప్రజలు దుర్మరణం, నీట్‌పేపర్ లీక్, నీట్‌పీజీ రద్దు,యుజిసి, నెట్‌ఫేపర్ లీక్, జాయింట్ షిఎస్ఐఆర్ నెట్‌రద్దు, పాలు కూరగాయలు,పప్పులు, ఉప్పులు, గ్యాస్‌ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కాంగ్రెస్ పార్టీ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. అలాగే రికార్డుస్థాయిలో రూపాయి పతనం అయిందని, నిరుద్యోగం ఈ ఎనిమిది నెలల్లో రికార్డుస్థాయిని తాకిందని, ద్రవ్యోల్బణం గత 15 నెలల రికార్డును అధిగమించిందని వెల్లడించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు ఓటర్లు పట్టం కట్టారు. దీనితో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం కొలువు తీరింది. జూన్9న ప్రధానిగా మోడీతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. అయితే లోక్‌సభలో మొత్తం 543 స్థానాల్లో ను తమ పార్టీకి 400కిపైగా స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి ఎన్నికల్లో ప్రచారంచేసుకుంది. కానీ ఆపార్టీకి ఎన్నికల్లో కేవలం 240 స్థానాలుమాత్రమే వచ్చాయి. ఇక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 293 స్థానాలు గెలవాల్సి ఉంది. దీనితో ఎన్డీయేభాగస్వామ్య పక్షం తెలుగుదేశం, జెడిఎస్, జెడియు, ఎల్జేపీ పార్టీలమద్దతో మోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే ఎన్నికల్లో ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 స్థానాలు గెలుచుకుని దశాబ్దం అనంతరం ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. మరోవైపు దేశంలో వరుసగామూడుసార్లుప్రధాని పదవిని అధిష్టించిన వ్యక్తిగా ప్రధాని మోడీ నిలిచారు.

## బహుబాషా గాయని ఉషాఉతుప్ భర్త కన్నుమూత



**కోల్‌కత్తా, జులై 9:** బహుబాషా గాయని ఉషా ఉతుప్ భర్త జానీచాకో ఉతుప్ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 78 ఏళ్ల ఉతుప్ కోల్‌కత్తాలోనే ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించారు. టివి చూస్తున్న సమయంలో ఆయనకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు పూర్తిచేసారు. ఉషా ఉతుప్‌కు కుమారుడు సన్నీ, కుమార్తె అంజలి ఉన్నారు.



# బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో భద్రతా లోపాలపై మంత్రుల సమీక్ష

## తోపులాట వెనుక కుట్ర కోణం ఉంది : మంత్రి సురేఖ

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం సందర్భంగా జరిగిన తోపులాట వెనుక కుట్రకోణం దాగి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. పోలీసు శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పోలీసు శాఖను ఆమె ఆదేశించారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం సందర్భంగా జరిగిన తోపులాట, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ సచివాలయంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మంత్రి పొన్నం దేవాలయానికి వచ్చిన సమయంలో కొందరు రాజకీయ ప్రేరేపిత అల్లరిమూకలు కావాలని తోపులాటకు దిగి శాంతిభద్రతల సమస్య తలెత్తేలా కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బల్కంపేట బోనాల ఉత్సవాల్లో పోలీసుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని అరాచక శక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తించాయని ఆరోపించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బోనాల ఉత్సవాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు గాను దేవాదాయ శాఖ సిబ్బందికి వాకీ టాకీలు అందజేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బల్కంపేట కల్యాణం సందర్భంగా ఈ గొడవలు జరిగే సమయంలో తోపులాట జరిగిందని, దానిని నివారించేందుకు ఆ కాసేపు అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించానని స్పష్టం చేశారు.

అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ప్రతి శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా, మూడు రోజుల పాటు జరిగే బల్కం పేట ఎల్లమ్మ కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పట్టువస్త్రాలు సమర్పించేందుకు సతీ సమేతంగా మంత్రి పొన్నం దేవాలయానికి వెళ్లారు. ఆ సమయంలో వాళ్ల వెంట నగర మేయర్ విజయలక్ష్మి కూడా ఉన్నారు. అయితే, ఒక్కసారిగా గుడిలో తోపులాట జరగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి అలిగి గుడి బయటే కూర్చున్నారు. తమ విషయంలో ప్రోటోకాల్ పాటించలేదని అధికారులపై విసుగు చెందారని, ఎవరు నచ్చజెప్పినా వినలేదన్న ప్రచారం జరిగింది.

## బిఎడ్ అర్హత ఉన్న ఉపాధ్యాయులకు పిఎస్‌హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలి

### ప్రభుత్వానికి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 11, 12లను సవరిస్తూ బీఈడీ అర్హత ఉన్న ఉపాధ్యాయులకి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లుగా పదోన్నతికి అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూ-టీఎస్ కోరింది. అలాగే గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పీఎస్‌హెచ్ఎం పోస్టులను 10 వేలకి పెంచాలన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరిగిందని సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు తెలిపారు.

## రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంట్లో బంగారం చోరీ

**హైదరాబాద్ (నార్సింగి), జులై 9, ప్రభాతవార్త :** ఓ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంట్లో దొంగలు పడ్డారు. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట మండలం గంధంగూడ కిస్మత్‌పూర్‌కాలనీ రోడ్ నెంబర్-8లో రవి బాబు అనే రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఉంటున్నారు. గత వారంలో ఆయన తన ఇంటికి తాళంవేసి విజయవాడలోని బంధువుల వద్దకు వెళ్లి, తిరిగి 8వ తేదీ రాత్రి వచ్చేసరికి తలుపులకున్న తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకెళ్లి చూడగా 15 తులాల బంగారం నగలు కనిపించలేదు. దీంతో ఆయన నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ విభాగానికి చెందిన పోలీసులంతా వచ్చి ఆధారాలు సేకరించారు. రవిబాబు ఇంట్లో సీసీ కెమెరాలు లేవు. ఇంటి ముందున్న రోడ్డు, పక్కింటివారు ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో రికార్డు అయిన పుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 15 తులాల బంగారు నగలు పోయినట్లు సమాచారమందిందని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

## సిటీ పోలీసు విభాగంలో ఎస్‌పిఒల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో స్పెషల్ పోలీసు ఆఫీసర్లుగా పనిచేసేందుకు ఇష్టపడే మాజీ సైనికులతో పాటు పారా మిలటరీ బలగాల్లో పనిచేసిన వారి నుంచి పోలీసు శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది, మొత్తం 120 పోస్టులు ఖాళీగా వుండగా విశ్రాంత అధికారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. ఈ పోస్టుల్లో తెలంగాణ వారికి ప్రాధాన్యత ఇస్తామని నగర సాయుధ బలగం అదనపు పోలీసు కమిషనర్ సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు మాజీ సైనికులయితే ఆగస్టు 2024 ఒకటవ తేదీ నాటికి 58 ఏళ్ల కంటే తక్కువగా వుండాలని, పారా మిలటరీ బలగాల్లో పనిచేసి రెండేళ్లలోపు పదవీ విరమణ చేసివుంటే వారికి 61 ఏళ్ల వరకు మినహాయింపు వుంటుందని ఆయన తెలిపారు. ఎంపికైన వారికి నెలకు 26 వేల గౌరవ వేతనం వుంటుందని, ఎలా ంటి సెలవులు వుండవని ఆయన తెలిపారు. దరఖాస్తు చేయదలచుకున్న వారు డిశ్చార్జ్ బుక్, డిశ్చార్జ్ సర్టిఫికేట్, రిటైర్‌మెంట్ ఆర్డర్, ఆధార్, పాన్ కార్డ్, టెక్నికల్ ప్రొఫిషియన్సీ సర్టిఫికేట్, డ్రైవర్ అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో 18వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు సమర్పించాలని ఆయన కోరారు.

# ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్ ప్రారంభం

## దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి సీతక్క

**ములుగు, జులై 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రి సీతక్కకు జిల్లా అధికార యంత్రాంగం సాదర స్వాగతం పలుకుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.లతో కలిసి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లాల్లో కలెక్టరేట్, ఏరియా ఆసుపత్రి, ఐటిడిఏ, రామప్ప దేవాలయం ఆవరణలలో మొత్తంనాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్లరూపాయలు రుణాలు బ్యాంక్ లింకేజీ ద్వారా అందించడం జరుగుతుందని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరామహిళా శక్తి క్యాంటిన్‌లను ప్రారంభానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, నూతనమైన ఆహార పధార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలు మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరిఫాంలు, సోలార్ లైట్స్ అదే విధంగా 60 లక్షల పాఠశాల ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టిదామని పేర్కొన్నారు.



ఎంపి ఈటల రాజేందర్‌ను శాలువా కప్పి సన్మానిస్తున్న బిజెపి నాయకులు

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

### సిఎంకు ఎంపి ఈటల రాజేందర్ సూటిప్రశ్న

**హైదరాబాద్ (నాచారం), జులై 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి మాటలు ఏమయ్యాయని ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. అతితక్కువ కాలంలోనే ప్రజాగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి గురౌతున్నారని ఆయన అన్నారు. బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షతన మంగళవారం మల్లాపూర్‌లో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రగల్బాలను చూస్తే ఆనాటి ఆ వ్యక్తేనా నేడు సీఎంగా ఉందని అనుమానం కలుగుతుందన్నారు. నేటికి కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర లేదన్నారు. తనను భారీ మెజార్టీ గెలిపించిన ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు ఐదు సంవత్సరాలు సేవకుడిగా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఈటలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పోతగాని గోపాల్ గౌడ్, రామ్‌ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మున్సిపాలిటీలకు ఒకే చట్టం ఉండాలి

## బల్దియా కోసం విడిగా ఉన్న చట్టాన్ని రద్దు చేయాలి

## సిఎం రేవంత్ రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్ని మున్సి పాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్లకు ఒకే చట్టం వుండాలని, గ్రేటర్ హైదరాబాద్ కోసం వున్న ప్రత్యేక చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి మం గళవారం నాడు లేఖ రాశారు. 1955లో హైదరాబాద్ నగర పాలక సంస్థ ఏర్పాటు కాగా ఆ తరువాత 2007లో రంగారెడ్డి, మెదక్ జిల్లాలలోని 12 మున్సిపాలిటీ లు, ఎనిమిది గ్రామ పంచాయతీలను కలిపి 625 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని అయితే దీనివల్ల ఆశించిన ఫలి తాలు రాలేదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో హైదరాబాద్ కాకుండా 13 మున్సి పల్ కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీలు వున్నాయని ఆయన వెల్లడించారు. అయితే హైదరాబాద్‌కు ఒక చట్టం ఇతర మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు మరో చట్టం వుందని, ఇది సరైంది కాదని ఆయన తెలిపారు. ఇదే సమయంలో హైదరాబాద్ సహా ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల కోసం వున్న చట్టాలు ఇప్పటి పరిస్థితులకు ఎంతమాత్రం సరితూగేలా లేవని పద్మనాభ రెడ్డి తెలిపారు. హై దరాబాద్ వరకే తీసుకుంటే ఇక్కడ అనేక అక్రమాలు జరుగుతున్నా సిబ్బంది చూసీచూడనట్లు వుండడం, లేదా లంచాలకు మరిగి మిన్నకుండడం చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకున్నా వారిని హైదరాబాద్‌ను దాటి బదిలీ చేయలేక పోతున్నారని ఆయన తెలిపారు. ఇతర ప్రాంతాలలో గల మున్సిపాలిటీలు, మున్సిపల్ కా ర్పొరేషన్లలోనూ ఇలాంటి పరిస్థితులే వున్నాయ, అక్రమాలకు ఫుల్‌స్టాప్ పడాలంటే రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్లకు ఒకే చట్టం వుండాల ని ఆయన కోరారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాలని, అన్ని మున్సిపాలిటీలలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పద్మనాభ రెడ్డి కోరారు.

## డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

### కొత్త నేర చట్టాలపై అవగాహన అవసరం

### రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** డ్రగ్స్ వినియోగం, నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఆదేశించారు. మంగళవారం ఆబ్కారీ భవన్ సమావేశ మందిరంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ, ఈ మేరకు టీజీనాబ్‌తో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునే దిశగా మరింతగా కృషి చేయాలని సూచించారు. రంగారెడ్డి ఎక్సైజ్ పరిధిలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెంట నిఘా పెంచాలనీ, గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు, రవాణా వినియోగంపై నిఘా పెట్టాలని సూచించారు. ప్రధానంగా నగర శివార్లలోని హయత్‌నగర్, రామోజీ ఫిల్మ్‌సిటీ రోడ్డు సమీపంలో, ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా నిఘా పెట్టాలని సూచించారు. ప్రస్తుతం వచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగించుకోవాలనీ, కొత్తగా నమోదు చేసే కేసులపై చట్టంలోని నిబంధనలను పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ఉజ్వల రెడ్డి, కృష్ణప్రియ, ఫతియాజోద్దీన్, నవీన్‌కుమార్, విజయభాస్కర్‌తో పాటు సిఐలు, ఎస్సైలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం పాల్గొన్నారు.

# విద్యార్థి, నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

## 15న సెక్రటేరియేట్ ముట్టడి : ఎంపి ఆర్.కృష్ణయ్య



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, ఎంపి ఆర్‌కృష్ణయ్య, రాజారాం యాదవ్ తదితరులు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా,విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్‌టేబుల్‌సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. అశోక్‌నగర్ క్రాస్ రోడ్స్‌లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్‌గాంధీ ..ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించుకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తలుచుకుంటే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడం అసాధ్యం కాదన్న ఆయన ..కెసిఆర్ ప్రభుత్వం ఒక్కజీవోతో 45వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.

రాజారాంయాదవ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన చేస్తామని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6నెలలు గడిచినా ఎందుకు కాలయాపన చేస్తుందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలివినోద్‌కుమార్, హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, అడ్వకేట్ శారధగౌడ్, రాంకోటి ముదిరాజ్, రామ్మూర్తి గౌడ్ ఎల్చాల దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల విషయంలో నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### టిజెస్ అధినేత ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండ రాం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ప్రముఖ విద్యావేత్త ప్రొ.హరగోపాల్‌తో కలసి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డిని కలిసి ప్రస్తుతం జరుగుతున్న వివాదంపై చర్చించారు. డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రొ.కోదండరాం టీజీపీఎస్సీ చైర్మన్‌ను మంగళవారం కలిశారు. విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్నిఈ సందర్భంగా కోదండరాం వ్యక్తంచేశారు.

## ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌కు 96,301 మంది దరఖాస్తు

### 20,048 మంది వెబ్ ఆప్షన్లు.. 19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 96,301 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి ఈ నెల 12 వరకు అవకాశం కల్పించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 13 వరకు కొనసాగనుంది. సోమవారం నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 20,048 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, ఎప్ సెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## జూపార్కులో యానిమల్ కీపర్‌పై సింహం దాడి

**హైదరాబాద్ (చార్మినార్), జులై 9, ప్రభాతవార్త :** విధి నిర్వాహణలో ఉన్న ఓ యానిమల్ కీపర్‌పై సింహం దాడి చేసిన సంఘటన నెహ్రూ జూలాజికల్ పార్కులో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో యానిమల్ కీపర్ సయ్యద్ హుస్సేన్ తృటిలో తప్పించుకున్నాడు. జూపార్కు అధికారుల కథనం ప్రకారం....పాతబస్తీకి చెందిన సయ్యద్ హుస్సేన్ (45) గత పదిహేను సంవత్సరాలు నుంచి హైదరాబాద్ పాతబస్తీ నెహ్రూ జూలాజికల్ పార్కులో అవుట్ సోర్సు పై యానిమల్ కీపర్‌గా పని చేస్తున్నాడు. జూపార్కులోని ఎనిమిది సంవత్సరాల ఆఫ్రికన్ సింహం (శిరీష) గత రెండు సంవత్సరాలు కాలం పక్షవాతం జబ్బుతో బాధ పడుతున్నది. పక్షవాతం వల్ల సింహం వెనుక రెండు కాళ్లు చచ్చుబడి పోయాయి. ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో యానిమల్ కీపర్ సయ్యద్ హుస్సేన్ ఆఫ్రికన్ సింహం ఎన్‌క్లోజర్‌కు పరిశుభ్రం చేయటానికి వెళ్లాడు. పరిశుభ్రం చేసిన తర్వాత ఎన్‌క్లోజర్‌కు చెందిన గడిని సరిగ్గా పెట్టలేదు. ఎన్‌క్లోజర్‌లో ఉన్న ఆఫ్రికన్ సింహం గడిని తోసుకుంటు బయటకు వచ్చింది. ప్రక్క ఎన్ క్లోజర్‌లో పరిశుభ్రం చేస్తున్న యానిమల్ కీపర్ సయ్యద్ హుస్సేన్‌పై సింహం దాడి చేసింది. ఈ సంఘటనలో సయ్యద్ హుస్సేన్ కడుపు భాగంతోపాటు వీపు వెనుగా భాగం గీసుకు పోయాయి. సయ్యద్ హుస్సేన్ పరుగెత్తుకుంటూ వెళుతుండగా అతని వెనుకాల ఆఫ్రికన్ సింహం అతడిని వెంబడించింది. పక్షవాతం కారణంగా సింహానికి చెందిన వెనుక కాళ్లు చచ్చుబడి ఉన్నాయి. ముందు ఉన్న రెండు కాళ్లతో సింహం యానియల్ కీపర్‌పై దాడి చేయటానికి ప్రయత్నించగా సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అరగంట సేపు సింహం ఎన్‌క్లోజర్ బయట ఉంది. యానిమల్ వైద్యులు సింహానికి మత్తు మందు ఇచ్చిన తర్వాత సిబ్బంది సింహాన్ని ఎన్‌క్లోజర్‌లోకి తీసుకెళ్లారు. గాయపడిన సయ్యద్ హుస్సేన్ ఉస్మానియా లో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్నాడు.



ప్రజావాణికి హాజరైన వారి నుంచి సమస్యలు తెలుసుకుంటున్న జి.చిన్నారెడ్డి. దివ్యాదేవరాజన్

## వేగవంతంగా ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 9, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 618 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి163,పౌరసరఫరాలశాఖకు సంబంధించి 89, విద్యుత్ శాఖకు సంబంధించి 56,హౌజింగ్ కు సంబంధించి 63, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 36దరఖాస్తులు రాగా ఇతర శాఖలకు సంబంధించి 211దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాట వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

# మహాలక్ష్మి మహిళలకు ఆధార్ స్థానంలో స్మార్ట్ కార్డులు

## కండక్టర్ల ఇబ్బందులకు ఇక చెక్

## అన్ని బస్‌సర్వీసుల్లో డిజిటల్ చెల్లింపులు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం ఇకపై వారికి స్మార్ట్ కార్డులు జారీ చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం వినియోగించు కోవాలంటే స్థానికతను రుజువు చేసే ఆధార్ కార్డు, ఓటరు కార్డు, పాన్ కార్డు చూపిస్తు న్నారు. అయితే, వీటి వల్ల కొన్నిసార్లు కండక్టర్లు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా మహిళల ఫోటో ఆధార్ కార్డులో ఒక రకంగా ప్రస్తుతం మరొక రకంగా ఉండటంతో కండక్టర్లు మహిళా ప్రయాణికులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఏదో ఒక చోట చోటు చేసుకుంటున్నాయి.

ఇకపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు స్మార్ట్‌కార్డులు జారీ చేయాలనే ఆలోచనకు టీజీఎస్‌ఆర్టీసీ శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇందులో భాగంగా ఉచిత ప్రయాణం లబ్దిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందనీ, ఇది పూర్తి కాగానే స్మార్ట్‌కార్డుల జారీని ప్రారంభించే యోచనలో టీజీఎస్ ఆర్టీసీ ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధా నాలను కూడా ఖరారు చేసి త్వరలోనే ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు అందజేస్తున్న బస్‌పాస్‌ల మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకానికి సంబంధించిన స్మార్ట్ కార్డులను కూడా జారీ చేయనున్నారు. ఇకపై అన్ని బస్‌పాస్‌లను కూడా స్మార్ట్‌గా మార్చేయనుంది టీజీఎస ఆర్టీసీ.. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేయాలని టీజీఎస్‌ఆర్టీసీ యోచిస్తోంది.

ప్రస్తుతం ఈ విధానం కేవలం హైదరాబాద్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. కండక్టర్లు ప్రయాణికులకు టికెట్ జారీ చేసిన సమయంలో చిల్లర సమస్య పెద్ద తలనొప్పిగా తయారైంది. ప్రయాణికులు తగినంత చిల్లర ఇవ్వకపోవడంతో కండక్టర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం హైదరాబాద్ బండ్లగూడ డిపోలోని బస్సులో డిజిటల్ చెల్లింపుల విధానం విజయవంతంగా అమలులో ఉంది. డిజిటల్ చెల్లింపుల కోసం ఇంటిలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్‌ను వినియోగిస్తున్నారు. ఈ డిపోలో గత మూడు నెలలుగా ఈ విధానాన్ని అమలు చేస్తుండటంతో చిల్లర సమస్యలు తలెత్తడం లేదు. అక్కడ ప్రయోగం విజయవంతం కావడంతో పాటు వేరే సమస్యలు రాకపోవడం, చిల్లర బాధలు కూడా తీరడంతో తెలంగాణవ్యాప్తంగా దీన్ని ప్రవేశపెట్టాలని టీజీఎస్‌ఆర్టీసీ భావిస్తోంది. ప్రయాణికుడి వద్ద నగదు లేకపోయినా డెబిట్ కార్డు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి పేమెంట్ యాప్స్ ద్వారా బస్సులో చెల్లించి టికెట్ తీసుకోవచ్చు. ఇలా వస్తే ఇకపై చిల్లర సమస్య అనేది ఉండదని టీజీఎస్‌ఆర్టీసీ భావిస్తోంది.

# బహుళరంగాల్లో ద్వైపాక్షిక వాణిజ్యం భేష్

**2030 నాటికి 100 బిలియన్ డాలర్ల లక్ష్యం**

**ఉక్రెయిన్‌యుద్ధంలో చిన్నారుల మృతిపై మోడీ ఆందోళన**

**ప్రధాని మోడీ, రష్యా పుతిన్ ద్వైపాక్షిక భేటీలో కీలక అంశాలు**



మంగళవారం మాస్కోలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

**మాస్కో, జులై 9:** భారత్ రష్యాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2030 సంవత్సరం నాటికి 100 బిలియన్ డాలర్లలక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఇరువురు దేశాధినేతలు ప్రకటించారు. ప్రధానిమోడీ తన రష్యాపర్యటనలో ఆదేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన తర్వాత ఇరువురునేతలు సంయుక్తంగా ఈ ప్రకటన విడుదలచేసారు. ప్రధాని మోడీ 22వ వార్షిక ద్వైపాక్షిక సదస్సులో పాల్గొనేందుకు రష్యా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఆదేవిధంగా రష్యా మిలిటరీలో నిర్బంధంగా పనిచేస్తున్న భారతీయులకు విముక్తి కల్పించాలన్న మోడీ విజ్ఞప్తికి పుతిన్ వెంటనే అంగీకరించారు. వెంటనే వారికి విముక్తి లభిస్తుందన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా విదేశీయులను కూడా యుద్ధంలో పాలు పంచుకోవాలని పుతిన్ ఆదేశాలతో నిర్బంధంగా వారిని సైన్యంలోకి చేర్చారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ రష్యా మాకు అత్యంత స్నేహపూర్వక దేశమని అన్నారు. ఈ భేటీ సందర్భంగామోడీ మాట్లాడుతూ రష్యాలో మరో రెండు భారత కాన్సులేట్ కార్యాలయాలు ప్రారంభిస్తామని ప్రకటించారు. కొద్దివారాల్లోనే రష్యా మిలిటరీలో ఉన్న భారతీయులను విడుదలచేస్తామని పుతిన్ ప్రకటించారు. అలాగే పుతిన్‌మోడీ భేటీపై అమెరికా వ్యక్తంచేసిన ఆందోళనను కొట్టివేస్తూ తమకు అత్యంత స్నేహపూర్వకదేశం రష్యా అని అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు కొరత ఏర్పడినపుడు రైతులు సమస్యల బారిన పడకుండా అడ్డుకున్నామని రష్యాతో తమ సంబంధాలే ఇందుకు దోహదం చేసాయని మోడీ అన్నారు.

**బాంబులు బుల్లెట్లతో శాంతి స్థాపన కష్టమే: మోడీ**

బాంబులు బుల్లెట్లమధ్య శాంతి చర్చలు విజయవంతం కావని ప్రధాని మోడీ అన్నారు. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న దండయాత్రపై మాట్లాడిన ఆయన అమాయక చిన్నారుల మరణాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నదన్నారు. ద్వైపాక్షిక చర్చల్లో రష్యా అధ్యక్షుడితో భేటీలోనే ఆయన పలు కీలక అంశాలు పుతిన్ దృష్టికి తెచ్చారు. ఉక్రెయిన్ యుద్ధంపై స్వేచ్ఛగా చర్చించుకోడం సంతోషకరమని, పరస్పర అభిప్రాయాలు గౌరవించుకున్నామని, యుద్ధమైనా, సంక్షోభం అయినా ఉగ్రచర్య అయినా ప్రాణనష్టం జరిగితే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ బాధపడతారన్నారు. యుద్ధభూమిలో పరిష్కారాలు సాధ్యం కావని బాంబులు బుల్లెట్లమధ్యజరిగే శాంతి చర్చలు విజయవంతం కావని, చర్చలద్వారానే శాంతిమార్గం కొనసాగాలని అన్నారు.



## టీం ఇండియా క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం

**తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన సిరాజ్: సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** టీ-20 ప్రపంచకప్ 2024 విజేత జట్టులోని హైదరాబాదీ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నజరానా ప్రకటించింది. క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ పరిసరాలోన స్థలం గుర్తించాలని అధికారులను సిఎం ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దేశానికి,మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు,గౌరవాన్ని తెచ్చిన ఆల్‌రౌండర్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌ను సిఎం అభినందించారు.టీ-20 వరల్డ్ కప్‌ను గెలుచుకున్న అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్ మంగళవారం ఉదయం సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌ను ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. మహ్మద్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడుగా పేరు సంపాదించుకున్నారని సిఎం రేవంత్ ప్రశంసించారు. అనంతరం సిఎం రేవంత్‌కు టీమిండియా జెర్సీని బహూకరించారు. టీ20 ప్రపంచకప్ 2024 సాధించినందుకు సిరాజ్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. ఆ తర్వాత శాలువతో హైదరాబాదీ క్రికెటర్‌ను సత్కరించారు. కాసేపు టీ 20 ప్రపంచకప్‌లో భారత్ ప్రయాణం, ఫైనల్‌లో విజయం,సభ్యుడిగా ఎలా సంబరాలు చేసుకున్నారు.విజయం సాధించినప్పుడు టీమిండియా ప్లేయర్ల భావోద్వేగాలను సిఎం రేవంత్ అడిగి తెలుసుకున్నారు. ఇలా కాసేపు ఇరువురు ముచ్చటించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్ సహా పలువురు ఉన్నారు.

## పెరిగిన ఇంజినీరింగ్ సీట్లు 98,296

**గత యేడాది 86,106 సీట్లు**

**కన్వీనర్ కోటాలో 70,307..**

**152 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపు.. వాటిలో 91,143..**

**మొదటిరోజు 8,823 మంది వెబ్‌ఆప్షన్లు**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ సీట్లు గత ఏడాది కంటే పెరిగాయి. ఈ యేడాది రాష్ట్ర వ్యాప్తంగా 98, 296 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వాటిలో 70,307 సీట్లు కన్వీనర్ కోటా సీట్లు ఉండగా.. మిగిలినవి మేనేజ్‌మెంట్ కోటా సీట్లుగా అందుబాటులో ఉన్నాయి. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12వేల సీట్లు అదనంగా పెరగనున్నాయి. గత ఏడాది ఇంజినీరింగ్‌లో 86,106 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో కన్వీనర్ కోటాలో 62,079 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది కన్వీనర్ కోటాలో సుమారు 8వేల సీట్లు పెరిగాయి. తగ్గాయి. గత ఏడాది కన్వీనర్ కోటాలో 62,079 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది 70,307 సీట్లు అందుబాటులో ఉండనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో 152 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపును ఇచ్చారు. వాటిలో 91,143 సీట్లు అందు బాటులో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ, యూనివర్సిటీ, యూనివర్సిటీ కాన్స్టిట్యూయంట్ కాలేజీలు 19 ఉండగా.. వాటిలో 5343 సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1260 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 173 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 98,296 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 70,307 సీట్లు కన్వీనర్ కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**బ్రాంచ్‌ల వారీగా సీట్లను పరిశీలిస్తే..**

రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచ్‌ల్లో కలిపి కన్వీనర్ కోటాలో 70,307 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ఈఏపీ సెట్-2024 కౌన్సెలింగ్ అధికారులు ప్రకటించారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో 21,599 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డాటాసైన్స్‌లో 1365 సీట్లు, సివిల్ ఇంజినీరింగ్‌లో 3231 సీట్లు, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (డాటాసైన్స్)లో 6516 సీట్లు, సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ)లో 1418 సీట్లు, సీఎస్ఈ(ఏఐఎంఎల్)లో 11,196 సీట్లు, ఈసీఈలో 10,398 సీట్లు, ఈఈఈలో 4202 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ)లో 3705 సీట్లు, మెకానికల్ ఇంజినీరింగ్‌లో 2979 సీట్లు అందుబాటులో ఉన్నాయి.



ధర్నాలో ప్రసంగిస్తున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

## హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్‌ను వదలం

**తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దోచుకుంటోంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసే వరకు వదిలి పెట్టేదిలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఇందిరాపార్కు ధార్నచౌక్‌లో తెలంగాణ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కానరాని కాంగ్రెస్ గ్యారంటీలు, కదం తొక్కిన మహిళల పేరుతో నారీ భేరీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను అమలుచేయక పోవటంతో నేడు మహిళా మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ ఆడబిడ్డలు కదం తొక్కారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏ ఊరు వెళ్తే అక్కడ దేవుళ్లపై ఒట్లు పెట్టి కాలం వెళ్లదీసే ప్రయత్నం చేయటం తప్ప ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలుచేసే ఆలోచన చేయటం లేదని ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఏడు నెలలు గడిచినా అమలు చేయకుండా కాంగ్రెస్ కాలక్షేపం చేస్తోందని, ప్రతి నెలా మహిళలకు రెండు వేలు ఇస్తామని, గ్యాస్ సిలెండర్ ఐదు వందలకే ఇస్తామని, రైతులకు ప్రతి ఏటా 15వేలు పంట పెట్టుబడిసాయం, కూలీలకు 12వేలు, 18 ఏళ్ల వయసు నిండిన అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని హామీలిచ్చారు కానీ అమలులో మాత్రం అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కర్నాటక మాదిరి ప్రజలకు అనేక హామీలిచ్చి, కేవలం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలుచేసే వరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ చింతల రాంచంద్రారెడ్డి, బీజేపీ మహిళా అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, మాజీ మేయర్ బండా కార్తికారెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సమత, డాక్టర్ నిర్మలారెడ్డి, సుధ, కార్పోరేటర్‌లు రచనశ్రీ, సుచిత్ర, దీపికారెడ్డి, రాధ, బంగారు శృతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కల్తీవైన్ తయారీ.. మహిళ అరెస్టు

**90 లీటర్ల కల్తీవైన్ సీజ్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 9, ప్రభాతవార్త:** గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో కల్తీ వైన్ తయారు చేస్తూ విక్రయిస్తున్న మహిళను ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, ముషీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణలు వివరాలు వెల్లడించారు. తార్నాక విజయపూరి కాలనీకి చెందిన గెరాల్డిన్ మిల్స్(54) గృహిణి గత కొంతకాలంగా తన ఇంట్లో ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా రహస్యంగా ద్రాక్షపండ్లు, చెక్కరతో కల్తీవైన్ తయారు చేస్తూ వాటిని లీటర్, రెండు లీటర్ల బాటిళ్లలో నింపి విక్రయిస్తోంది. కొంతమంది ముందస్తుగా ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున ఆమె ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించగా 112 బాటిళ్లలో నింపిన 90 లీటర్ల కల్తీ ద్రాక్ష వైన్‌ను పట్టుకున్నామని తెలిపారు.

## సాగుభూమి వివాదంలో 'గిరిజన' రైతు ఆత్మహత్యాయత్నం

**రఘునాథపాలెం, జులై 9, ప్రభాతవార్త:** మారుమూల గిరిజన ప్రాంతంలో పోడుసాగు భూమి సాగు చేసుకుంటున్న ఓ గిరిజన రైతుకు కానిస్టేబుల్‌కు మద్య చోటు చేసుకున్న ఘర్షణ వాతావరణంలో తనపై దౌర్జన్యం చేస్తున్నారనే మనస్థాపం చెంది పురుగులు మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రజబ్‌అలీ గ్రామానికి చెందిన బోడ ప్రసాద్, ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గ్రామస్థులు కథనం ప్రకారం ప్రసాద్, లలిత దంపతులకు సుమారు 15ఎకరాల భూమిని 15ఏళ్లుగా పోడును సాగుచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈ భూమికి సర్వహక్కులు తనకే ఉన్నాయని, మద్యలో కానిస్టేబుల్ జోక్యం చేసుకొని దౌర్జన్యం చేయడంతో పలుమార్లు అటవీశాఖ పోలీస్ దృష్టికి తీసుకువెళ్లిన న్యాయం జరగలేదని బాదిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ ఏడాది ఓ కానిస్టేబుల్ సదరు భూమికి సంబంధించిన తనకు పట్టా వచ్చిందని ప్రసాద్ కుటుంబపై దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కానిస్టేబుల్ రజబ్‌అలీనగర్ గ్రామానికి చెందిన వ్యక్తి కాగానే అతనికి పోడు సాగు పట్టా ఎలా వచ్చిందని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరాతీశారు. ఈ విషయంలో తనకు అన్యాయం జరుగుతుందని భావించిన రైతు ప్రసాద్ తనపైనే దౌర్జన్యం చేశారని తీవ్ర మనస్దాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.

## గ్రేటర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు

**ప్లాట్లు, భవనాల రిజిస్ట్రేషన్లతో రూ.4,670.52 కోట్ల ఆదాయం**

**ఏడు నెలల్లో జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్ల సంఖ్య 2,18,160**

**ఆమోదించిన భవన నిర్మాణ అనుమతులు 7,809**

**రిజిస్ట్రేషన్ల సంఖ్య, ఆదాయం పెరిగాయి: సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుందని, భవనాలు, లేఅవుట్ల అనుమతులతో పాటు ప్లాట్లు,భవనాల రిజిస్ట్రేషన్లు పెరుగుతున్న తీరు అందుకు నిదర్శనమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు.తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హెచ్‌ఎండిఏ పరిధిలో ప్రాంతంలో జరిగిన రిజిస్ట్రేషన్ల సంఖ్య, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయం రెండూ పెరిగాయని, కొత్త భవనాల నిర్మాణాలకు అనుమతుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల కోడ్‌తో దాదాపు మూడు నెలల పాటు ఆర్థిక లావాదేవీలు స్తంభించినప్పటికీ గత ఏడాదితో పోలిస్తే స్థిరాస్థి రంగం పుంజుకోవటం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు,మెట్రో రైలు విస్తరణ, సికింద్రాబాద్ నుంచి జాతీయ రహదారులకు అనుసంధానం చేసే రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో రాబోయే రోజుల్లో సిటీ రూపురేఖలు మారిపోనున్నాయి. మరోవైపు రీజినల్ రింగ్ రోడ్డు వరకు హెచ్‌ఎండిఏ పరిధిని విస్తరించే ప్రణాళికలు, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులపై ప్రభుత్వం దృష్టి సారించడంతో స్థిరాస్థి రంగానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. గతంతో పోలిస్తే జిహెచ్‌ఎంసీ,హెచ్‌ఎండిఏ పరిధిలో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరిగింది. కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అంటే 2023డిసెంబర్ నుంచి జూన్ నెలాఖరు వరకు ఏడు నెలల్లో ప్లాట్లు భవనాల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.4,670.52 కోట్ల ఆదాయం వచ్చింది. అంతకు ముందు ఏడు నెలల్లో అంటే మే 2023 నుంచి నవంబర్ 2023 వరకు వచ్చిన ఆదాయం రూ.4,429.23 కోట్లు, అంటే రూ.241.29 కోట్ల ఆదాయం పెరగటం గమనార్హం. రోజురోజుకు విస్తరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్‌లో స్థిరాస్థి రంగం వృద్ధికి ఇది సంకేతం. గత సంవత్సరం (డిసెంబర్ 2022 నుంచి జూన్ 2023 వరకు)ఇదే వ్యవధితో పోల్చినా రూ.270.86 కోట్లు ఎక్కువ అని వివరించారు. గత ఏడు నెలల్లో జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్ల సంఖ్య 2,18,160... ఇది గత ఏడాది ఇదే వ్యవధిలో 1,93,962 రిజిస్ట్రేషన్లు జరిగాయి. అంటే 12.5శాతం పెరిగాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 54,111 ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగింది. గత ఏడాది ఇదే వ్యవధిలో 50,535 ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అప్పటితో పోలిస్తే 7శాతం పెరుగుదల నమోదైంది. డిసెంబర్ 7 నుంచి జూన్ 30 వరకు జిహెచ్‌ఎంసీ,హెచ్‌ఎండిఏ పరిధిలో అనుమతి ఇచ్చిన భవనాల దరఖాస్తుల సంఖ్య 18,077, గత ఏడాది మే నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు ఇచ్చి భవన అనుమతుల సంఖ్య 17,911. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలో ఏడు నెలల్లో ఆమోదించిన భవన నిర్మాణ అనుమతులు 7,809,అంతకు ముందు ఏడు నెలలతో పోలిస్తే 13.17శాతం పెరిగిందని వివరించారు.

## డిఎపి 80 వేల టన్నుల కోసంన కేంద్రానికి లేఖ

**వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** రాష్ట్రానికి 80 వేల టన్నుల డిఏపిని సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకు లేఖ రాసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్, మే రెండు నెలల్లో 1.12 లక్షల టన్నుల డిఏపి అవసరం ఉండగా, రాష్ట్రానికి కేవలం 43 వేల టన్నులు మాత్రమే వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని జూలై

## కొనసాగుతున్న కామన్ పిజి ఎంట్రన్స్‌పరీక్షలు

**మూడో రోజు 88.91 శాతం హాజరు**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కాగా.. మంగళవారం మూడో రోజు పరీక్షలు కొనసాగాయి. మూడో రోజు పరీక్షలకి 88.91 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మూడో రోజు పరీక్షలకి 6778 మందికి కేటాయించగా వారిలో 6026 మంది హాజరయ్యారు. పరీక్షలకి కేటాయించిన వారిలో 88.91 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహిస్తున్నారు.

## అసభ్య పోస్టులపై పోలీసులకు మేయర్ ఫిర్యాదు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా వీడియోలు పోస్ట్ చేస్తున్నారని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ సైబర్ క్రైం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. తన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే విధంగా వీడియోలు వున్నాయని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూడా ట్రోల్ చేస్తున్నారని ఆమె తెలిపారు. మేయర్ ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు.

## గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు టోకరా.. సైబర్ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** గల్ఫ్ దేశాలలో ఉన్నత ఉద్యోగాల పేరిట అమాయకులకు ముఖ్యంగా దక్షిణాది నగరాలకు చెందిన వారిని నిండా ముంచుతున్న ఓ సైబర్ నేరగాడిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి లాప్‌టాప్‌లతో పాటు ఇం కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి స ంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత మంగళ వారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని కోఠికి చెందిన ఓ నిరుద్యోగిని ఢిల్లీలోని మయూర్ విహార్ ప్రా ంతానికి చెందిన నిషాంత్ రాయ్ (31) సౌదీ అరేబియాలో ఓ జిజాన్ వర్సిటీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 4.71 లక్షల రూపాయలను కాజేశాడు. దీనిపై బాధితు డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేయగా నిషాంత్ రాయ్ మోసం రట్టయ్యింది, ఇత డిని సైబర్ క్రైం పోలీసులు ఢిల్లీలో అరెస్టు చేసి హైద రాబాద్‌కు తరలించి రిమాండుకు తరలించా రు. కాగా ఈ మోసగాడు వెబ్‌సైట్లలో నిరుద్యోగుల ప్రొఫైల్స్‌ను తీసుకుని అందులో కొందరిని చా లా కాలంగా తెలివిగా మోసం చేస్తున్నట్లు తేలింది. నిందితుడి వద్ద ఆరు లాప్‌టాప్‌లు, ఆరు సెల్ ఫోన్లు, ఐదు వైర్‌లెస్ సెట్లు, ఆరు డెబిట్ కార్డులు జప్తు చేశారు.

## మూడో మ్యాచ్‌లో ఉమన్ ఇండియా ఘనవిజయం

**పది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి**

**మహిళా టి20 సిరీస్ సమం**



**చెన్నై, జులై 9:** సిరీస్ డిసైడర్ అయినమూడో టి20లో భారత మహిళల జట్టు పంజా విసిరింది. బౌలింగ్‌యూనిట్ అద్భుతంగా రాణించడంతో దక్షిణాఫ్రికాకు దడపుట్టింది. అద్భుత విజయంతో సిరీస్‌ను 1-1తో సమంచేసి ట్రోఫీని పంచుకుంది. చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో గెలిచింది. వర్షం కారణంగా మ్యాచ్ రద్దుకావడంతో చెరో విజయంతో సిరీస్ 1-1గా ముగిసింది. తొలుత బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 17.1 ఓవర్లలో 84 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా కేవలం 10.5 ఓవర్లలో వికెట్లునష్టపోకుండానే లక్ష్యం ఛేదించింది. స్మృతి మంధాన 40 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేసి అర్ధశతకంచేసింది. షెఫాలివర్మ 25 బంతుల్లో మూడు ఫోర్లతో 27 పరుగులుచేసి మంచి సహకారం అందించింది. ముందు బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికాకు భారత్ బౌలర్లు చుక్కలుచూపించారు. ఓవైపు పరుగులు కట్టడిచేస్తూనే కీలక వికెట్లను పడగొట్టారు. కెప్టెన్ ఓల్వార్డ్ తొమ్మిది పరుగులుచేసి స్వల్పస్కోరుకే వెనుదిరిగింది. తజ్మిన్‌బ్రిట్స్ (20) మరిజన్నే(19) అన్నెకబోచ్ (17)పర్వాలేదనిపించారు. ఈ నలుగురూ ఔట్ అయినతర్వాత క్రీజులోకి వచ్చినవారంతా పెవిలియన్‌కు క్యూకట్టారు. ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేకపోయారు. దీనితో తొలి మ్యాచ్‌లో విజృంభించినదక్షిణాఫ్రికా కేవలం 84 పరుగులకేపరిమితం కావాల్సి వచ్చింది. భారత బౌలర్లలో పూజావస్త్రాకర్ నాలుగు వికెట్లు తీయగా రాధాయాదవ్‌మూడు అరుంధతిరెడ్డి, శ్రేయంకపాటిల్, దీప్తిశర్మలు తలో వికెట్‌తీసారు. ఈ పర్యటనలో మూడువన్డేల సిరీస్ ఏకైక టెస్టులో సఫారీజట్టును భారత్ చిత్తుగా ఓడించిన సంగతి తెలిసిందే.

## టెక్సాస్‌ను ధ్వంసం చేసిన బెరిల్ తుఫాన్

**టెక్సాస్, జులై 9:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో బెరిల్ తుపాను విధ్వంసం సృష్టిస్తోంది. బెరిల్‌కారణంగా వీస్తున్న బలమైన గాలులు, కుండపోత వర్షం కారణంగా సోమవారం టెక్సాస్‌లో ముగ్గురు మృత్యువాత పడ్డారు. విద్యుత్ ప్రసారానికి అంతరాయం ఏర్పడటంతో 2.7 మిలియన్లకుపైగా ప్రజలు అంధకారంలోకి వెళ్లిపోయారు. వరదనీటి తాకిడివల్ల రహదారులు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. వేలాదిగా వ్యాపారాలు మూతపడ్డాయి. అలాగే 1300కిపైగా విమానసర్వీసులు అధికారులు రద్దుచేసారు. ఇక గతవారం బెరిల్ హరికేన్ జమైకా, గ్రెనడా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్‌లో భీభత్సం సృష్టించింది. ఇది టెక్సాస్‌కు చేరుకునలోపే మెక్సికో, కరీబియన్‌లలో కనీసం 11 మందిని పొట్టనపెట్టుకుందని టెక్సాస్ లెఫ్టినెంట్ గవర్నర్ డాన్ పాట్రిక్ తెలిపారు. హ్యూస్టన్ మీదుగా వెళ్లడానికి ముందు ఈప్రమాదకరమైన తుపాను తీరప్రాంతమైన టెక్సాస్ పట్టణం మాటగోర్డాను తాకింది. తుపాను కారణంగా హ్యూస్టన్ మీదుగా వెళ్లడానికి ముందు ఈప్రమాదకరమైన తుపాను తీరప్రాంతమైన టెక్సాస్ పట్టణం మాటగోర్డాను తాకింది. తుపానుకారణంగా హ్యూస్టన్‌ప్రాంతంలో ఇళ్లపైల చెట్లు కూలిన ఘటనలో 53 ఏళ్ల వ్యక్తి 74 ఏళ్ల వృద్ధురాలు మృతిచెందారు. అలాగే హ్యూస్టన్ నగరానికి చెందిన ఒక ఉద్యోగి పనికి వెళుతున్న సమయంలో అండర్‌పాస్‌లో మునిగిపోయి చనిపోయినట్లు ప్యాట్రిక్ చెప్పారు.

## కెసిఆర్‌ది చీకటి పాలన.. అప్పులేని ప్రభుత్వశాఖలు లేవు

**ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**




**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** కెసిఆర్ పాలనలో చీకటిపాలన జరిగిందని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన లో మీడియాతో మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రజాస్వామిక వ్యతిరేక పాలన చేశారని ఆయన అన్నారు.బిజెపి ఐటి ఇడి లతో బెదిరించి ఎమ్మెల్యేలు లను బిజెపిలతో జాయిన్ చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వంద రోజుల్లో మేము ఇచ్చిన హామిలను అమలు చేశాము అని ఆయనఅన్నారు. వంద రోజుల్లో మేము ఇచ్చిన హామీలనుఅమలు చేశామని తెలిపారు. కెసిఆర్ చీకటిపాలనలో రాష్ట్రంలోఎంత అప్పు ఉందనేది ఎవరికి తెలవనివ్వదు. ప్రభు త్వంలో అప్పులులేనిశాఖ లేదు. 18గంటలపాటు శ్రమించిరేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. కెసిఆర్ కుటుంబ నాయకుల మీద విరక్తి చెంది మా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారు. స్వేచ్ఛకోసం మా పార్టీలో జాయిన్ చేసు కోవడం లేదు అని ఆయనఅన్నారు. కొత్తగా జాయిన్ అయినవారికి రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పిన మా పార్టీ లో వచ్చి చేరుతున్నారని అన్నారు.

## రైల్వే లంచం కేసులో మరో 'పెద్దచేప'!

**విచారణ వేగవంతం చేస్తున్న సిబిఐ**

**గుంతకల్లు రైల్వే, జులై 9, ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలోనే సంచలనం సృష్టిస్తున్న గుంతకల్లు రైల్వే లంచం కేసు ఉదంతం రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతోంది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జనవరి వరకు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు అత్యున్నత అధికారిగా పని చేసిన ఓ అధికారి ప్రస్తుతం సెంట్రల్ రైల్వేలోని నాగ్ పూర్ డివిజన్‌లో అత్యున్నత అధికారిగా పని చేస్తున్నారు. అంతకు ముందు గుంతకల్లు డిఆర్‌ఎంగా పని చేసి అధికారి హయాంలో రైల్వే కాంట్రాక్టర్లకు సంబంధించిన అనేక బిల్లులు షెడ్యూల్ ఆఫ్ రేట్లకు అధజకంగా ఉన్నాయనే నెపంతో సదరు బిల్లులను ఆయన ఆమోదించలేదు. సరికదా షెడ్యూల్ రేట్ల మేరకు మాత్రమే ఆమోదిస్తానని ఆయన తెలపడంతో ఆ బిల్లులను అకౌంట్స్ విభాగానికి చెందిన ప్రస్తుతం సిబిఐ అరెస్టు చేసిన సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు ఏం చేయాలో తోచక మిన్నకుండిపోయారు. ఈ లోగా ఆయన కాల వ్యవధి పూర్తి కావడంతో రైల్వే బోర్డు ఆయనను బదిలీ చేసి, మరో అధికారిని గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమించింది. అతని హయాంలోనే పాతబడిన పెండింగ్‌లో ఉన్న అనేక బిల్లులను ఆమోదం పొందాయి. ఈలోపు ఆయనను కూడా రైల్వే బోర్డు అర్ధాంతరంగా సెంట్రల్ రైల్వేలోని నాగ్‌పూర్ డివిజన్‌కు బదిలీ చేయడంతో ఆయన నాగ్ పూర్ వెళ్లి పోయారు. కాగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఇటీవల సిబిఐ నిర్వహించిన దాడుల్లో డిఆర్‌ఎం వినీత్ సింగ్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి సహా మరో ఇద్దరు కింది స్థాయి సిబ్బందిని సిబిఐ అధికారులను అదుపులో తీసుకుని ప్రాథమిక విచారణ అనంతరం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచుగా న్యాయ స్థానం వారందరికి 14 రోజుల రిమాండ్ విధించింది. అయితే సిబిఐ విచారణలో నాగ్ పూర్‌కు బదిలీపై వెళ్లి అత్యున్నత అధికారి పాత్ర కూడా ఉందని తేలడంతో సిబిఐ అధికారుల బృందం నాగ్ పూర్ వెళ్లి ఆయనను కూడా విచారిస్తున్నట్లు సమాచారం ఈ విచారణ అనంతరం ఏం చర్యలు ఉంటాయోనని స్థానిక అధికారులు, సిబ్బంది క్షణం క్షణం బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు.

# 'ఆదిపర్వం' సాంగ్ లాంచ్

మంచులక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా ఆదిపర్వం. శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రావుల వెంకటేశ్వర రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతోపాటు కన్నడ, హిందీ, తమిళ, మలయాళంలో పీరియాడిక్ డ్రామాగా ఆదిపర్వం సినిమాను రూపొందిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ మోగోటి. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఆదిపర్వం సినిమా త్వరలో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సినిమా సాంగ్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, ఆదిపర్వం సినిమాకు తన పూర్తి సపోర్ట్ అందించిన రావుల వెంకటేశ్వరరావు గారికి, ఇతర సహ నిర్మాతలకు, ఘంటా శ్రీనివాసరావుకు థాంక్స్. ఆదిపర్వం లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా పూర్తి చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో వందలాది మంది కొత్త నటీనటులు నటించారు అన్నారు. నటుడు శివ కంఠమనేని మాట్లాడుతూ, ఆదిపర్వం సినిమాలో నేను క్షేత్రపాలకుడి పాత్రలో నటించాను. ఈ పాత్రలో నా మేకోవర్ కొత్తగా ఉంటుంది. రెండు, మూడు గంటలు పట్టేది పాత్ర కోసం సిద్ధమయ్యేందుకు. మంచు లక్ష్మి గారితో కలిసి వర్క్ చేయడం సంతోషంగా ఉంది అన్నారు. లిరిసిస్ట్ సాగర్ నారాయణ్ మాట్లాడుతూ, ఆదిపర్వంలో సాహిత్యాన్ని అందించే అవకాశం ఇచ్చిన నా డైరెక్టర్ సంజీవ్ గారికి థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ మాధవ్ సైబా మాట్లాడుతూ, నేనే ఆదిపర్వం సినిమాలో రెండు సాంగ్స్ చేశాను. నాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా ఇది ఫస్ట్‌మూవీ అన్నారు. నటుడు గూడ రామకృష్ణ మాట్లాడుతూ, ఆదిపర్వం సినిమాను ఒక చిన్న చిత్రంగా ప్రారంభించి ఇవాళ పాన్‌ఇండియా స్థాయికి తీసుకెళ్తున్నారు. ఈ సినిమాకు టీమ్ మొత్తం ఒక ఫ్యాషన్‌తో వర్క్ చేసింది అన్నారు. నటుడు బిఎన్ శర్మ మాట్లాడుతూ, ఆదిపర్వం సినిమా సాంగ్, మేకింగ్ విడియో చూశారు. డైరెక్టర్ గారు ఇతర టీమ్ అంతా ఎంత కష్టపడ్డారో మీకు ఈ విడియోస్‌తో అర్థమై ఉంటుంది. మూవీ చాలా బాగావచ్చింది అన్నారు. నటుడు వెంకట్ కిరణ్ మాట్లాడుతూ, ఆదిపర్వం సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సంజీవ్‌గారికి థాంక్స్ అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ, నేను నటుడిగా చాలా సినిమాల్లో నటించాను. ఆ సినిమాల్లో నేనున్నాను కానీ ఆదిపర్వం కథలో నేను భాగమయ్యాను. ఒక కథలో నేను భాగమయ్యే అవకాశం ఆదిపర్వంతో దక్కింది అన్నారు. నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ, ఆదిపర్వం లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా సిజీ వర్క్‌తో సహా కంప్లీట్ చేస్తారని నేను అనుకోలేదు. ఈ సినిమాకు ఒక భగీరథ ప్రయత్నం చేశారు మా దర్శకుడు సంజీవ్. ఆయనకు థాంక్స్ చెబుతున్నా. టీమ్ అంతా ప్యాషన్‌తో కష్టపడి పని చేశారు. నేను లాస్ట్ ఇయర్ మొత్తం గాలిలోనే రోప్స్‌పై స్టంట్స్ చేస్తూ ఉన్నాను. అంత యాక్షన్ చేయించారు ఈ సినిమాకు అన్నారు.



# ప్రేక్షకులను ఆకట్టుకునే మూవీ 'భారతీయుడు 2'

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జాయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదల కానుంది. ఈమూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ మీడియా సమావేశంలో కమల్ హాసన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులే నన్ను స్టార్‌ను చేశారు. తెలుగులోనే నాకు క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. భారతీయుడు 2లో సేనాపతి చెప్పే డైలాగ్స్ అన్నీ కూడా సమాజంలోంచి వచ్చినట్టే ఉంటాయి. రెండు వేళ్లు మడత పెట్టడం అంటే, ఒకటి ఓటు వేసేది, రెండేది మన బాధ్యతది చెప్పేది. సాంగ్ ఫైట్స్ ఉన్నాయా? అని డిస్ట్రిబ్యూటర్లు అడుగుతుంటారు. అవన్నీ ఇందులో ఉంటాయి. కానీ డిఫరెంట్‌గా ఉంటాయి. నేను గురువు అని సిద్ధార్థ్ ప్రతీ సారి చెబుతుంటాడు. అవే మాటలు నేను శివాజీ గణేశన్ గారికి చెబుతుండేవాడిని. సిద్ధార్థ్, నేను ఒక ఏకలవ్య శిష్యులం. ఇంకా కమల్ హాజన్ లాంటి వారు రావాలి. సిద్ధార్థ్ లాంటి వారు వస్తూ ఉండాలి. ఇండస్ట్రీకి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి. భారతీయుడు 2 చిత్రాన్ని అందరూ వీక్షించాలి. ఈ సినిమాలోని మెసెజ్ అందరికీ చేరాలి అని అన్నారు. శంకర్ మాట్లాడుతూ, భారతీయుడు టైంలో సీక్వెల్ తీస్తానని అనుకోలేదు. ఆమూవీ తర్వాత ఇన్నేళ్లలో ఎక్కడ లంచం తీసుకున్నారనే వార్తలు చదవినా నాకు సేనాపతి గుర్తుకు వచ్చేవాడు. కానీ స్టోరీ సెట్ అవ్వలేదు. 2.ఓ తర్వాత నాకు స్టోరీ కుదరడం, కమల్‌హాసన్ గారికి చెప్పడంతో ఈ సినిమా మొదలైంది అన్నారు. సిద్ధార్థ్ మాట్లాడుతూ, భారతీయుడు నా జీవితంలో ఎంతో ముఖ్యమైంది. సమాజంలో ఉన్న కరప్షన్‌ను చూసి కోపం వస్తూనే ఉంటుంది. భారతీయుడు 2 అనేది ఓ యాంటీ వైరస్‌లాంటిది. సమాజంలోని వైరస్‌ను తీసేందుకు శంకర్ తీసుకొచ్చిన అప్‌డేటెడ్ యాంటీ వైరస్ ఈ మూవీ అన్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ, ట్రైలర్ చూసిన వెంటనే శంకర్ గారీ నంబర్ కనుక్కుని మెసెజ్ చేశాను. కమల్ హాసన్ మన ఇండియన్ సినమా హద్దుల్ని చెరిపేస్తూ ముందుకు వెళ్తూనే ఉన్నారు. సోషల్ మెసెజ్ ఇస్తూ, ఎంటర్‌టైన్‌మెంట్ యాడ్ చేస్తూ తీసే సినిమాలు అద్భుతంగా ఉంటాయి. జెంటిల్‌మెన్ సినిమాఇప్పటికే ప్రభావం చూపిస్తూనే ఉంటుంది అన్నారు. బాబీ సింహా మాట్లాడుతూ, భారతీయుడు ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఇండియన్ కమ్ బ్యాక్ ఇస్తున్నాడు. ఈ చిత్రం కూడా పెద్ద హిట్ అవుతుంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడు శంకర్ గారికి థాంక్స్. సినిమాకు ఇంకో పేరు అంటే అది కమల్ హాసన్ మాత్రమే అన్నారు. రకుల్ ప్రీత్ మాట్లాడుతూ, భారతీయుడు సినిమా సీక్వెల్‌లో నేను నటిస్తానని కలలో కూడా అనుకోలేదు. ఇంత మంచి పాత్రను ఇచ్చిన శంకర్‌కి థాంక్స్. కమల్ హాసన్‌తో పని చేయడం అంటే కల నెరవేరినట్టే. సిద్ధార్థ్‌తో నటించడం ఆనందంగా ఉంది. యూనిట్ అంతా కూడా ఎంతో కష్టపడి ఈ సినిమాను చేశాం.



# 'అరి' ఫస్ట్ లుక్ రివీల్

ఆర్‌వి రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, శ్రీనివాస్ రెడ్డి, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పేపర్ బాయ్ చిత్రంతో సూపర్ హిట్ కొట్టిన జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే అరి సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. అరి సినిమా నుంచి చతుర్, వితుర్‌గా శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్‌ను రివీల్ చేశారు. వీరిద్దరు పండితుల వేషధారణలో సంభాషిస్తున్న స్టిల్‌ను పోస్టర్‌గా విడుదల చేశారు. చతుర్, వితుర్ అనే పేర్ల లోనూ నవ్వు ధ్వనిస్తోంది. శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర ఈ పాత్రల్లో వినోదాన్ని అందించబోతున్నారు. అవి మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. అరి రిలీజ్ డేట్‌ను అఫిషియల్‌గా మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.



# ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంటర్ ప్రభు మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై కల్పతి ఎస్ అఘోరం, కల్పతి ఎస్ గణేష్, కల్పతి ఎస్ సురేష్ ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆంధ్ర, తెలంగాణ డిస్ట్రిబ్యూషన్ రైటర్స్‌ని ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యుషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి సొంతం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్‌లో విజయ్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ యువన్ శంకర్‌రాజా మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధార్థ నుని డివొపి కాగ, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, వెంకట్ రాజన్ ఎడిటర్. నటీనటులు: విజయ్, ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షి చౌదరి, వైభవ్, యోగి బాబు, ప్రేమి అమరేన్, యుగేంద్రన్ వాసుదేవన్, అఖిలన్. రచన, దర్శకత్వం: వెంకట్ ప్రభు, సంగీతం: యువన్ శంకర్ రాజా, బ్యానర్: ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాతలు: కల్పతి ఎస్ అఘోరం, కల్పతి ఎస్ గణేష్, కల్పతి ఎస్ సురేష్, క్రియేటివ్ ప్రొడ్యూసర్:అర్చన కల్పతి, అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్: ఐశ్వర్య కల్పతి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.ఎం. వెంకట్ మాణికం, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సిద్ధార్థ నుని, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్, యాక్షన్: దిలీప్ సుబ్బరాయన్, ఎడిటర్: వెంకట్ రాజన్, పిఆర్వో: వంశీ శేఖర్.






# ఆగస్టు 2న 'ఉషా పరిణయం'

తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ దర్శకుల్లో కె.విజయ్ భాస్కర్ ఒకరు. విజయ్ భాస్కర్ అద్భుతమైన సృజనాత్మకత సామర్థ్యం ఉన్న డైరెక్టర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రా లు చేయడంలో ఆయనకు మంచి పేరుంది. విజయ్ భాస్కర్ తీసిన సిని మాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. తన దర్శకత్వంలో రూపొందిన నువ్వే కావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలు ప్రేక్షకులలో బాగా ప్రాచుర్యం పొందాయి. మళ్లీ ఆయన స్వీయ దర్శకత్వంలో మరో సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఉషా పరిణయం అనే టైటిల్‌తో మరో ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ను విడుదలకు సిద్ధం చేశారు. లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది చిత్రం ఉపశీర్షిక. ఈ చిత్రాన్ని కథానాయికగా క్రాఫ్ట్ ప్రొడక్షన్ సంస్థ నిర్మిస్తుంది. విజయ్ భాస్కర్ తన తనయుడు శ్రీ కమల్‌ను కథానాయకుడిగా పరిచయం చేస్తున్నాడు. ఈ చిత్రంలో కథానాయికగా తాన్వి ఆకాంక్ష అనే తెలుగమ్మాయి పరిచయం కాబోతోంది. ఆగస్టు 2 చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ సరికొత్త ప్రేమ కథతో అన్నీ ఎమోషన్స్‌తో ఉండే మంచి లవ్ స్టోరీ ఇది అందరికి నచ్చుతుంది అన్నారు. ఇటీవల విడుదలైన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది అన్నారు. శ్రీ కమల్, తాన్వి ఆకాంక్ష, సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెల కిశోర్, శివాజీ రాజా, ఆమని, సుధ, ఆనంద్, చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధుమణి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.




# 'షణ్ముఖ' పోస్టర్ రిలీజ్

మంచి కథాంశంతో ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ ఉంటుంది. ఆ నమ్మకంతోనే రూపొందుతున్న పాన్ ఇండియా డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగంసాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం విదితమే. పోలీస్ డ్రెస్‌తో ఆది పవర్‌ఫుల్‌గా కనిపిస్తుండగా, ఆయన వెనకాల షణ్ముఖ సుబ్రహ్మణ స్వామి కనిపించడం, పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలెట్‌గా ఉంటుంది అన్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.



# 'డార్లింగ్' ట్రైలర్‌తో ఇంప్రెస్ చేస్తున్న నభా నటేష్


గ్లామర్‌తో పాటు పర్ఫామెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్‌తో పాటు మంచి పర్‌ఫార్మర్ అనే పేరు తెచ్చుకుంది. ఆమె లేటెస్ట్ మూవీ డార్లింగ్ ట్రైలర్ రీసెంట్‌గా రిలీజైంది. ఈ ట్రైలర్‌లో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న అమ్మాయిగా నభా నటేష్ చూపిన నటన అందరి ప్రశంసలు అందుకుంటోంది. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో గెస్ట్‌గా వచ్చిన మీరో విశ్వక్ సేన్, డైరెక్టర్ అశ్విన్ రామ్ డార్లింగ్ సినిమా పట్ల నభా చూపించిన డెడికేషన్‌ను అప్రిషియేట్ చేశారు. రెండేళ్ల కిందట యాక్సిడెంట్‌కు గురైన నభా ఆ ప్రమాదం నుంచి తేరుకుని మళ్లీ స్క్రీన్ మీద అంతే ఎనర్జిటిక్‌గా కనిపించడం అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది కుంగిపోయిన భావనకు గురవుతారు. కానీ నభా ఆ ప్రమాదం నుంచి తేరుకున్న తీరు ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంది అన్నారు. దర్శకుడు అశ్విన్ రామ్ స్పందిస్తూ, డార్లింగ్ స్క్రిప్ట్‌ను కొందరు హీరోయిన్స్‌కు చెప్పినప్పుడు స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ క్యారెక్టర్ చేసేందుకు భయపడ్డారు. కమల్ హాసన్, విక్రమ్ లాంటి వాళ్లు ఇలాంటి పాత్రలతో మెప్పించారనేది వారి భయం. కానీ నభాకు స్టోరీ చెప్పినప్పుడు ఇంతేనా..చేసానతను అని చెప్పింది అన్నారు. నభా నటేష్ మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్‌లో డార్లింగ్ ఆఫర్ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి పాత్రలో నటించాలనేది నా డ్రీమ్ అని చెప్పింది. ప్రియదర్శి తో కలిసి నభా నటేష్ లీడ్ రోల్‌లో నటించిన డార్లింగ్ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు.



# సెప్టెంబర్ 7న 'లక్కీ భాస్కర్'!

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ మహానటి, సీతా రామం వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న దుల్కర్, ఇప్పుడు లక్కీ భాస్కర్ అనే మరో వైవిధ్యమైన పీరియడ్ డ్రామా చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. 1980-90ల కాలంలో అసాధారణ స్థాయికి చేరుకున్న ఒక సాధారణ బ్యాంకు క్యాషియర్ యొక్క ప్రయాణాన్ని లక్కీ భాస్కర్ చిత్రంలో చూడబోతున్నాం. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ సినిమాని సెప్టెంబర్ 7వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. లక్కీ భాస్కర్ చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రం కోసం నిర్మాతలు 80ల నాటి ముంబై నగరాన్ని హైదరాబాద్‌లో భారీ సెట్‌లతో పునర్నిర్మించారు. అలాగే ఆ కాలం నాటి బ్యాంకులను పోలి ఉండే భారీ బ్యాంకు సెట్‌ను కూడా రూపొందించారు. నాణ్యమైన కంటెంట్‌ను అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, లక్కీ భాస్కర్ విషయంలో కూడా వెనకడుగు వేయకుండా అత్యంత భారీ స్థాయిలో చిత్రాన్ని రూపొందిస్తోంది. ఈ క్రమంలో భారీ సెట్లను నిర్మించింది. ఈసినిమా పట్ల నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఉన్నారు. లక్కీ భాస్కర్ ప్రయాణం అందరినీ కట్టి పడేస్తుందని ప్రతి ఒక్కరూ భాస్కర్ యొక్క అసాధారణ ప్రయాణంలో లీనమైపోతారని తెలిపారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ విస్తృతంగా పరిశోధించి, అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రతి సెట్‌లో సహజత్వం ఉట్టిపడేలా చేసి, 80ల నాటి ముంబై నగరాన్ని అందంగా సృష్టించారు. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, శ్రీమతి గారు గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచేశాయి. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా మూవీతెలుగు, మలయాళం, హిందీ, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

సంగీతం: ఆర్‌ఆర్ ధ్రువన్, డిఒపి: సతీష్ ముత్యాల, ఎడిటింగ్: ఎమ్ ఆర్ వర్మ, దర్శకత్వం- నిర్మాత: కె.విజయ్ భాస్కర్. కుటుంబసమేతంగా చూడదగ్గలవ్‌స్టోరీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాకు



# చక్కెరతో ఎన్నో రకాల ఉపయోగాలు



నిత్య జీవితంలో చక్కెర పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే కేవలం ఆహార పదార్థాల్లోనే కాకుండా ఇతరత్రా వివిధ సందర్భాలలో చక్కెరను ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. తెలుసుకుందాం..

**మరకలు మాయం..** చేతులకు గ్రీజు అంటుకున్నప్పుడు ఒక్కోసారి ఎంత కడిగినా వదలదు. అలాంటప్పుడు లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లో కాస్త చక్కెర వేసి ఆ మిశ్రమంతో చేతుల్ని శుభ్రం చేసుకుంటే నగ్రీజు మరకలు పోతాయి. ఇక మనం గార్డెన్‌లో పని చేసునతన్న ప్పుడు దుస్తులకు మట్టిఅంటుకోవడం సహజం. దీన్ని సులభంగా వదిలించుకోవాలంటే గోరువెచ్చటి నీటిలో కాస్త చక్కెర వేసిపేస్ట్‌గా కలుపుకోవాలి.



దీన్ని మరక ఉన్న చోట పూసి గంట పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుంది,

**వెండి వస్తువులు మెరవాలంటే....** ఉప్పు గాలి, నీరు కారణంగా వెండి వస్తువులు కొన్ని రోజులకు మెరుపును కోల్పోతాయి. మరి, అలాంటి వాటిని తిరిగి మెరిపించడానికి చక్కెర ఉపయోగపడుతుంది. ఇందుకోసం.. ఒక పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల చక్కెర తీసుకొని అందులో టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ వేసి చక్కెర కరిగేంత వరకు బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులు కడగడానికి ఉపయోగిస్తే సరి. అవి తళతళా మెరిసిపోవడం ఖాయం.



**దుర్వాసనను పోగొట్టడానికి.....** మిక్సీ జార్లు, కాఫీ గ్రైండర్స్, ఇతర డబ్బాలు.. వంటివన్నీ ఎక్కువ రోజులు వాడకుండా మూతపెట్టె అలాగే ఉంచడం వల్ల కొన్ని రోజులకు వాటి నుంచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఆ వాసనను తొలగించడానికి చక్కెర బాగా ఉపయోగ పడుతుంది. ఇందుకోసం కాఫీ గ్రైండర్స్, మిక్సీ .జార్ల.. వంటి వాటిలో పావు కప్పు చక్కెర వేసి కాసేపు గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల అందులోని వాసనను చక్కెర గ్రహిస్తుంది. ఇక ఇతర డబ్బాల విషయంలో అయితే ఒక టీస్పూన్ చక్కెరను వాటిలో వేసి మూత పెట్టాలి, తరిగి ఆ బాక్కులను ఉపయోగించుకునే ముందు శుభ్రంగా కడిగితే వాటి నుంచి ఎలాంటి వాసన రాకుండా ఉంటుంది.

**తుప్ప వదలగొట్టండిల..** సామాన్లకు పట్టిన తుప్పును వదలగొట్టే శక్తి చక్కెరకు ఉంది. ఒక నిమ్మకాయ రసాన్ని తీసుకొని అందులో మూడు టేబుల్‌స్పూన్ల చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తుప్పు పట్టిన వస్తువులపై వేసి కడిగితే అవి సులభంగా శుభ్రపడతాయి.

**ఫ్లోర్‌పై మరకలు పడ్డాయా?...** టైల్స్ పై ఏదైనా మరక పడితే అంత సులభంగా వదలదు. అలాంటప్పుడు ఆ మరకను చక్కెరతో శుభ్రపరిస్తే సరి. ఇందుకోసం ఒక గిన్నెలో నాలుగు టేబుల్‌స్పూన్ల వెనిగర్, కద్దిగా చక్కెర తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి, మరక ఉన్న చోట రుద్దాలి. అంతే మరక ఇట్టే వదిలిపోతుంది.

**మరిన్నీ...**
- ఉల్లిపాయలు కట్ చేసిన తర్వాత చేతులకు అంటుకున్న వాసన పోవాలంటే.. టేబుల్‌స్పూన్ చక్కెరకు టీస్పూన్ లిక్విడ్ హ్యాండ్‌వాష్ కలిపి ఆ మిశ్రమంతో చేతుల్ని రుద్దుకోవాలి. ఫలితంగా చేతుల నుంచి వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.
- మూడు టేబుల్ స్పూన్ల చక్కెరకు టేబుల్ స్పూన్ బేకింగ్ పౌడర్ కలిపి కొన్ని నీళ్లు పోసి చిక్కగా చేసుకోవలి. ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రం చేస్తే అవి మరింతగా శుభ్రపడతాయి.

ఇది సహజసిద్ధమైన డిటర్జెంట్‌లా పనిచేసి వాటిని మెరిపిస్తుంది. ◻

# చూపు లేకున్నా ఫుట్‌బాల్ ఆడేస్తోంది!





ఆ స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడ జరుగుతోంది. అయితే ఆడేవాళ్లు కళ్లకి గంతలు కట్టుకుని ఉన్నారు. అయినా బడుపుగా బంతిని కాళ్లతో తోస్తూ గోల్ దిశగా నడిపిస్తున్నారు. వాళ్లలో ఒకరు.. 26 ఏళ్ల నిర్మా మనుభాయ్ ఠాకర్దా. ఆమె గాలిలో వస్తోన్న బంతి వేగాన్నీ నేలపై అది కదిలే శబ్దాన్నీ అంచనావేస్తూ సునాయాసంగా ఫుట్‌బాల్ ఆడేస్తోంది. సాధనతో కొద్దికాలంలోనే అంతర్జాతీయ క్రీడాకారిణిగా నిలిచింది.

గుజరాత్, సబర్‌కాంతా జిల్లాలోని రెహదా గ్రామంలో ఓ పేద కుటుంబంలో పుట్టింది నిర్మా. తండ్రి మనుభాయ్‌రైతు. తల్లి లఖూబెన్ గృహిణి. మనుభాయ్ పుట్టుకతోనే అంధురాలు. ఆమెకు చూపు తెప్పించడం కోసం ఆసుపత్రులన్నీ తిప్పారు. కంటిలోని రక్త నాళం దెబ్బ తినడంతో అది కష్టసాధ్యమని చెప్పారు వైద్యులు. దాంతో తీవ్ర వేదనకు గురయ్యారు తల్లి దండ్రులు. ఎలాగో గుండె దిటవు చేసుకుని చది వించాలని అనుకున్నారు. అందుకుని స్కూల్లో చేరుద్దామని తీసుకెళ్తే అంధులకి ప్రవేశం లేదన్నారు. గ్రామ సర్పంచి సిఫార్సు తో ప్రాథమిక పాఠశాలలో నిర్మాకు చోటిచ్చారు. స్కూల్‌లో తోటి విద్యార్థుల్లా బోర్డుపై అక్షరాలు చదవలేను. వినడం తప్ప రాయలేను. దీంతో చాలా ఇబ్బంది పడేదాన్ని. టీచర్ పాఠం చెబుతుంటే త్వరగా అర్థం చేసుకోలేకపోయేదాన్ని. దాంతో తోటిపిల్లలను అడిగి తెలుసుకుందామని ప్రయత్నించేదాన్ని. కానీ క్లాసులో వాళ్లెవరికీ నేనొకదాన్ని ఉన్నాన్న ఆలోచనే ఉండేది కాదు. కష్టంగా అనిపించేది. అప్పుడు నాలాంటి వారి కోసం నడుపుతున్న ఒక ఎన్జీవో గురించి కనుక్కున్నారు నాన్న. అది నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది అంటోంది నిర్మా.

**బ్రెయిలీ నేర్చుకున్నా....** నిర్మా ఉండే గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలో 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్' అనే ఓ సేవాసంస్థ ఉంది. అంధులు, వైకల్యం ఉన్నవారికి చేయూతని అందిస్తోన్న ఆ సంస్థలో ఆమెను చేర్చాడు తండ్రి. అక్కడే బ్రెయిలీ నేర్చుకుంటూ చదువు కొనసాగించి పదో తరగతి పాసయ్యా. ఆ తర్వాత అహ్మదాబాద్ వెళ్లి చదువుకున్నా. గుజరాత్ యూనివర్సిటీలో బిఎ పూర్తిచేశా. టీచర్ అవ్వాలనే కలతో బిఇడి చదువుతున్నా. మూడేళ్ల క్రితం నాన్న చనిపోతే, అమ్మ ఒంటరిగానే ఇంటి బాధ్యతలు చూసుకుంటూ నన్ను చదివిస్తోంది అంటుందీమె.

**ఫుట్‌బాల్ గురించి విని.....** కాలేజీలో తనలాంటి అంధ విద్యార్థి విష్ణు వఘేలా ఫుట్‌బాల్ ఆడుతున్నాడని తెలిసి, ఓసారి వివరాలు అడిగింది నిర్మా. ఫుట్‌బాల్ ఆడే విధానం నచ్చి, ఆసక్తి పెంచుకుంది. అప్పటివరకు ఫుడ్‌బాల్ గురించి తెలీదు. విష్ణుని నేర్పమని అడిగారు. తీరా పాస్, కిక్ నేర్చుకున్నప్పుడు కిందపడి దెబ్బలు తగలడం, తోటి క్రీడాకారుడిని ఢీకొనడం జరిగేవి. కంగారు పడేదాన్ని, మొత్తమ్మీద ఎలాగో నానా కష్టాలూ పడి ఈ క్రీడలో శిక్షణ తోసుకున్నా. బాగా ఆడగలను అని నా మీద నాకు నమ్మకం వచ్చాక పోటీల్లో పాల్గొంటున్నా. మూడేళ్ల నుంచి పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఆడాను. రోజూ దాదాపు నాలుగైదు గంటలు ఆట ప్రాక్టీస్ చేస్తా. అందులో భాగంగా యోగా, రన్నింగ్, వర్కవుట్లు తప్పనిసరిగా ఉంటాయి అని చెబుతున్న నిర్మా. 'ద ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఐబిఎస్ఎ)' ఛాంపియన్‌షిప్‌లో అయిదు మ్యాచ్‌లు ఆడింది. మాతృదేశం తరఫున ఇటీవల అంతర్జాతీయస్థాయి పోటీలకు ఇంగ్లండ్, జపాన్ వెళ్లింది. 'విమానమెలా ఉంటుందో కూడా తెలియని నేను విదేశాలకి వెళ్లడంకన్నా, దేశం కోసం ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని సాధించాలన్నదే నా లక్ష్యం అని చెబుతున్న నిర్మా కల నెరవేరాలని కోరుకుందాం. ◻

# వర్షాకాలంలో వ్యాధులు రాకుండా !

తొలకరితో వాతావరణం కాస్త చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.



**విటమిన్-డి' లోపం ..** ఎముకల దృఢత్వానికి విటమిన్ 'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఉదయాన్నే ఎండ వచ్చే రోజులు తక్కువ. ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులు దాడిచేయచ్చు. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్టగొడుగులు, ఛీజ్, కమలాఫలం..వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.




**దోమల నుంచి రక్షణకు ...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! వీటి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా.. వంటి వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో వీటి బారిన పడకూడదంటే ఇంట్లో దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటిప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్లు నిలవకుండా జాగ్రత్తపడడం, ఇంటి చుట్టూ క్రిమిసంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం, ఇంట్లో అక్కడక్కడా కొన్ని అత్యవసర నూనెలు, కర్పూరం, వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తగ్గించుకోవచ్చు.




**ఆహారం విషయంలోనూ.!,,,,,,,** బయట వర్షం పడుతుంటే. వేడివేడి స్నాక్స్‌పైకి మనసు లాగడం సహజమే. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయటతయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం.. వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే! పైగా ఈ కాలంలో జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది కాబట్టి తేలిగ్గా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం.. వంటివి తీసుకోవడం మంచిది. వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం, తాజా కాయగూరలు-పండ్లు, ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**సీజనల్ అలర్జీలకు దూరంగా..!** వాతావరణంలోని మార్పుల వల్ల జలుబు, దగ్గు..వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న వారిలో ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఉండే కంటికి కనిపించని క్రిమికీటకాలు కూడా ఇలాంటి సీజనల్ అలర్జీలకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. కాబట్టి వీటి బారిన పడకుండా ఉండేందుకు..ఇంట్లోని గాలిని శుద్ధి చేసే మొక్కల్ని పెంచుకోవాలి. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీ, స్పైడర్ ప్లాంట్.. వంటివి మేలు చేస్తాయి. అలాగే డాక్టర్ సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, పెరుగు, ఆకుకూరలు, మొదలైనవి తీసుకోవడం, ఆవిరి పట్టడం..వంటివి క్రమం తప్పకుండా పాటించడం వల్ల ఇలాంటి సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండచ్చు. వర్షాకాలంలో అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ◻

# అధరాల కోసం.. స్క్రబ్స్ !

చర్మం తేమను కోలోనపవడం వల్ల ఆ ప్రభావం పెదాలపై కూడా పడుతుంది. తద్వారా పెదాలు పొడిబారిపోయి నిర్జీవమైపోతాయి. అలాంటప్పుడు ఈ న్యాచురల్ లిప్ స్క్రబ్స్‌ని ఉపయోగిస్తే పెదాలు తిరిగి మెరుపును సంతరించుకుంటాయి.



- అర టీస్పూన్ చొప్పున దాల్చిన చెక్క పొడి, తేనె, ఆలివ్ నూనె తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై రాసి మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకొని లిప్ బామ్ రాసుకుంటే సరిపోతుంది.
- రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున కమలాఫలం తొక్కల పొడి, బ్రౌన్ షుగర్ తీసుకొని అందులో కొన్ని చుక్కల బాదం నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో 30 సెకన్ల పాటు పెదాలపై మర్దన చేసుకొని కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది.
- తేనె, బ్రౌన్ షుగర్.. వీటిని టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల లావెండర్ నూనె కలిపి పెదాలపై రాసుకోవాలి. రెండు నిమిషాల పాటు నెమ్మదిగా మర్దన చేసి ఆపై కడిగేసుకుంటే పెదాలు మృదువుగా మారతాయి.
- బరకగా ఉన్న కాఫీ పొడి, తేనె.. ఈ రెండింటినీ టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై నెమ్మదిగా మర్దన చేసుకొని రెండు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే పొడి బారిన పెదాలు మెరుపును సంతరాంచు కుంటాయి.
- కొన్ని గులాబీ రేకల్లో పచ్చి పాలు పోస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై కాసేపు మృదువుగా రుద్దుకొని కడిగేసుకుంటే ఇటు పెదాలు తేమను తిరిగి పొందడంతో పాటు అటు మంచి రంగులోకి వస్తాయి. ◻

# నిద్రలేమికి చెక్‌పెట్టే వాల్‌నట్స్

వాల్ నట్స్ మనదేశంలో పండే పంట కాదు కనుక. ఇంగ్లీష్ పేరుతోనే ప్రసిద్ధం. మన నిఘంటువుల్లో కొండగోగు, ఊలచెట్టు.. అన్నారు కానీ అలా చెబితే ఎవరికీ అర్థం కాదు. పేరు ఏదైతేనేం. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. బాదం పప్పుల్లా వీటిలో పోషకాలు అధికం. వాల్ నట్స్‌లో సోడియం, పీచు, క్యాల్షియం, ఐరన్ పొటాషియం, విటమిన్లు, గుడ్ కొలెస్ట్రాల్..ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రక్తపోటు తగ్గుతుంది. టైప్-2 డయాబెటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగాఉంటాయి. జీర్ణప్రక్రియ బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపు రాదు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. కురులు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం ఊబకాయం రాకుండా, తగినంత బరువు ఉండేలా సాయపడతాయి. శరీరంలో చేరిన హాని కలిగించే బ్యాక్టీరియాను నశింపచేసి, నారోగ్యాల పాలు కాకుండా కాపాడతాయి.క్యాన్సర్‌ను నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడదు, నిగారిస్తుంది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నిరోధిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారు వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ◻



# నేర్చుకుంటేనే గెలవగలం !

తమ కలల్ని నెరవేర్చుకుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందుకోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉండో లేదో చూసుకోండి. ఎందుకంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి. కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.



**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసుకోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడినప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు పదోన్నతులూ అందుకోగలుగుతారు. ◻

# కర్మ ఫలం

కర్మ ఫలం

కౌండిన్య మహర్షి ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. మార్గమధ్యంలో తాను చూపిన కొన్ని విచిత్ర దృశ్యాల గురించి శ్రీమహావిష్ణువు వద్ద ప్రస్తావించాడు. 'స్వామీ! ఒక మామిడిచెట్టు విరగ కాసింది. సమృద్ధిగా ఆకులు, ఫలాలున్నా దాని మీద ఒక్క పక్షీ లేదు. కొంత దూరం వచ్చాక ఓ ఆవు కనిపించింది. పచ్చని పొలంలో తిరుగాడుతూ కూడా.. అది గడిని తినలేకపోతోంది. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే గంతులేస్తున్న ఏనుగు, నేలపై దొర్లుతున్న గాడిద కనిపించాయి. వీటి అంతరార్థమేంటో బోధపడలేదు! మీరైనా చెప్పండి అన్నాడు. అప్పుడు ఆ వైకుంఠధాముడు మందహాసంతో మునివర్యా తమరు చూసిన మామిడిచెట్టు గత జన్మలో వేదవిద్వాంసుడు. అతడు పాండిత్యాన్ని తన వరకూ పరిమితం చేసుకున్నాడు. తన జ్ఞానాన్ని ఎవరితోనూ పంచుకోలేదు. అందుకే ఈ జన్మలో పక్షులు వాలని చెట్టుగా మిగిలాడు. ఆ ఆవు పూర్వజన్మలో బీడుభూమి ఎవరికీ ఉపయోగపడని కారణంగా, ఈజన్మలో ఆకుపచ్చని గడ్డి కళ్లెదురుగా ఉన్నా తినలేని దైన్యస్థితిలో ఉంది. ఏనుగు, గాడిదలు గతించిన జన్మలో విశృంఖల జీవనాన్ని గడిపిన ఉద్వేగ స్వభావులు. వారి తుంటరితనం, దుడుకు ప్రవర్తనల వల్ల ఈ జన్మలో ఇలా గంతులేస్తూ, రంకెలేస్తూ బతికాల్సి వచ్చింది. పరులకు ఉపయోగపడని జీవమైనా, జడపదార్థమైనా కర్మఫలాల్ని అనుభవించాల్సిందే అని వివరించాడు.




ఆధ్యాత్మికం

# చకా చకా తినేస్తారిక !



సెలవుల్లో ఇంట్లో ఉంటారు. ఇప్పుడు తినకపోతే మరికాసేపాగి తినపిస్తాం. అవి చేసిపెడతాం, ఇవి కొనిపెడతామని తాయిలాలిచ్చి.. కథలు చెప్పి బుజ్జగించో కడుపు నింపేస్తాం. మరి స్కూలు కెళితే? లంచ్‌బాక్స్ తెరవడానికే ఆలోచిస్తుంటారు. అందుకే వాళ్లకి నచ్చేలా ఇలాంటివి తీసుకోండి. ఒకేదానిలో రెండు మూడు రకాలు పెట్టేలా ఇప్పుడు బెంటో బాక్స్‌లు వస్తున్నాయి. వాటిని ఇపల్లలను ఆకర్షించేలా ఇలా భిన్న డిజైన్లలో తీసుకొస్తున్నారు. వాటిని ఎంచుకోండి. లేదూ ఇంకాస్త ప్రత్యేకంగా ఉండాలి అనిపించిందా.. పిల్లల పేర్లు, అభిరుచులకు తగ్గ స్టిక్కర్లు వేసిస్తున్న 'జామ్, టాట్‌డాట్, ఫొటోల్యాండ్ లాంటి సంస్థలు ఎలాగూ ఉన్నాయి. వాటినైనా ఆశ్రయించొచ్చు. చిన్నారులను ఊహాలోకంలో విహరిస్తూ తినేలా చేసే వీటిని తెచ్చేయాలని మీకూ అనిపిస్తోందా మరి? ◻






# వరల్డ్ సెకండ్ ర్యాంకర్ కోకో గాఫ్ ఓటమి



**ఢిల్లీ:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో మరో సంచలనం నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో ఇప్పటికే ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ పోలాండ్‌కు చెందిన స్వియాటెక్ ఇంటి ముఖం పట్టగా, తాజాగా ప్రపంచ రెండో ర్యాంకర్, రెండో సీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్ కూడా ఈ జాబితాలో చేరింది. గత ఏడాది యూ ఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గిన 20 ఏళ్ల కోకో గాఫ్‌కు వింబుల్డన్ టోర్నీ మరోసారి కలిసిరాలేదు. ఐదో ప్రయత్నంలోనూ ఆమె ప్రిక్వార్టర్ ఫైనల్‌ను దాటలేదు. అమెరికాకే చెందిన 23 ఏళ్ల ఎమ్మా నవారో ధాటికి కోకో గాఫ్ టోరీన నుండి నిష్క్రమించింది. 74 నిముషాల పాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 17వ ర్యాంకర్ ఎమ్మా నవారో 6-4, 6-3తో కోకో గాఫ్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. నెట్ వద్దకు దూసుకొచ్చిన 9 సార్లూ పాయింట్లు నెగ్గిన నవారో ప్రత్యర్థి సర్వన్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో నాలుగో సీడ్ కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా6-3, 3-0తో రష్యాకు చెందిన కలిన్‌స్కాయాపై 13వ సీడ్ లాతేవయాకు చెందిన ఓస్టాపెంకో 6-2, 6-3తో కజకిస్తాన్‌కు చెందిన పుతింత్‌సెవా, ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-2, 6-1తో చైనాకు చెందిన జిన్‌యువాంగ్‌పై గెలిపి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

# భారత్, పాక్ హై ఓల్టేజ్ మ్యాచ్ ఖరారు

## వచ్చే మార్చి 1న లాహోర్ వేదికగా ఢీ.. 8 దేశాలు, 15 మ్యాచ్‌లు




**ఢిల్లీ:** దాయాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్‌ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. దీనికి సంబంధించి పాకిస్థాన్ షెడ్యూల్ విడుదల చేసింది. దీని డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పంపించింది. ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనుంది. ఇందులో మొత్తం ఎనిమిది దేశాలు పాల్గొంటున్నాయి. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఎలో టీమిండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఆఫ్గనిస్థాన్‌లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్థాన్‌లోని మూడు ప్రాంతాల్లో నిర్వహించనుంది. లాహోర్, రావల్పిండి, కరాచీవేదికగా టోర్నమెంట్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 7 మ్యాచ్‌లు లాహోర్‌లో జర్గా, 3 కరాచీ, 5 రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ డిజైన్ చేసింది. సెమీ ఫైనల్స్‌కు కరాచీ, రావల్పిండి వేదికలుగా, ఫైనల్‌కు లాహోర్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగే మ్యాచ్‌ల్లో భారత్ సెమీ ఫైనల్స్, ఫైనల్స్ కాకుండా, మూడు దేశాలతో తలపడనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. భారత్, పాకిస్థాన్ మధ్య మార్చి 1వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. అలాగే ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌తో పాటు, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీప్రతిపాదిత షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఫిబ్రవరి 19వ తేదీన కరాచీలో న్యూజిలాండ్-పాకిస్థాన్‌కు మధ్య మ్యాచ్ జరగనుంది. అలాగే 20వ తేదీన లాహోర్‌లో బంగ్లాదేశ్-భారత్, 21న కరాచీలో ఆఫ్గనిస్తాన్- దక్షిణాఫ్రికా, 22న లాహోర్‌లో ఆస్ట్రేలియా-ఇంగ్లండ్, 23న లాహోర్‌లో న్యూజిలాండ్-భారత్, 24న రావల్పిండిలో పాకిస్థాన్-బంగ్లాదేశ్, 25న లాహోర్‌లో ఆఫ్గనిస్థాన్-ఇంగ్లండ్, 26న రావల్పిండిలో ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా, 27న లాహోర్‌లో బంగ్లాదేశ్-న్యూజిలాండ్, 28న రావల్పిండిలో ఆఫ్గనిస్థాన్-ఆస్ట్రేలియా, మార్చి 1వ తేదీన లాహోర్‌లో పాకిస్థాన్-భారత్, 2వ తేదీన రావల్పిండిలో దక్షిణాఫ్రికా-ఇంగ్లండ్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. అలాగే మార్చి 5వ తేదీన కరాచీలో సెమీ ఫైనల్స్-1, 6వ తేదీన రావల్పిండిలో సెమీ ఫైనల్స్-2, మార్చి 9వ తేదీన లాహోర్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే పాక్ పర్యటనకు టీమిండియా వెళ్లే అవకాశం లేదనేది ఇప్పటికే స్పష్టమైంది. దీంతో భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు హైబ్రిడ్ మోడల్ తదితన ప్రత్యమ్నాయ మార్గాలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దృష్టి సారించింది.

చివరిగా 1996లో పాక్ ఐసీసీ వన్డే వరల్డ్ కప్

పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై సమాలోచనలు జరుగుతున్నాయి.

# ఐసిసి బాస్ పోస్టుకు జై షా



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బాస్ పదవికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెక్రటరీ జై షా పోటీలోకి దిగనున్నారు. తన హయంలో భారత్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాకు తీసుకెళ్లే ప్రయత్నం చేసిన జైషా ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్ష పదవిపై కన్నేశారు. వాస్తవానికి వచ్చే నవంబరులో ఐసీసీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రస్తుత కార్యదర్శిగా వ్యవహరిస్తునన జై షా ఈ పదవికి బలమైన పోటీదారుగా పరిగణించారు. ఈ పదవికి జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్‌కు అత్యంత పిన్న వయస్కుడైన ప్రసిడెంట్‌గా గుర్తింపు లభించనుంది. కాగా గత నాలుగేళ్లుగా ఐసీసీ అధ్యక్ష పదవిని న్యూజిలాండ్ ఆటగాడు గ్రెగ్ బార్క్లే నిర్వహిస్తున్నారు. బార్క్లే మరో పర్యాయం అధ్యక్షునిగా కొనసాగడానికి అర్హులు. అయితే జై షా ఎన్నికల్లో పోట చేస్తే మాత్రం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరొక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడి పదవీ కాలాన్ని సవరించింది. గత మూడు పర్యాయాల నుండి ఐసీసీ అధ్యక్షుని పదవీ కాలాన్ని 3 సంవత్సరాలకు మార్చారు. అలాగే ఒకే అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రమే ఈ పదవిని చేపట్టే వీలుండేలా నిబంధనలను మార్చారు. జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షునిగా మూడేళ్ల పాటు కొనసాగనున్నారు.

# పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ నారంగ్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ గగన్ నారంగ్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ చెఫ్ దే మిషన్‌గా ఉన్న బాక్సర్ మేరీ కోమ్ స్థానంలో నారంగ్‌ను ఎంపిక చేస్తూ భారత్ ఒలింపిక్స్ సంఘం నిర్ణయం తీసుకుంది. నారంగ్ గత ఒలింపిక్స్‌లో నాలుగు పతకాలు సాధించాడు. అలానే ఈ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని చేతపట్టి ముందు వరుసలో నడిచే గొప్ప అవకాశాన్ని పివి సింధు కూడా దక్కించుకుంది. భారత్ జట్టు తరపున మహిళా ఫ్లాగ్ బేరర్‌గా సింధు వ్యవహరించనుంది. పురుషుల్లో శరత్ కమల్ కూడా ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించనున్నాడు ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిటి ఉష వెల్లడించారు.

# టీమిండియా కోచ్ నుండి వైదొలగిన రాహుల్ ద్రవిడ్



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ పదవి నుడి రాహుల్ ద్రవిడ్ వైదొలగాడు. టీమిండియాకు వరల్డ్ అందించడంలో సఫలమైన కోచ్‌గా ప్రశంసల మధ్య తన పదవి నుండి తప్పుకున్నాడు. రవిశాస్త్రి తర్వాత 2021 నంబరులో టీమిండియాకు కోచ్‌గా వచ్చిన ద్రవిడ్ తన మార్క్ చూపించాడు. రొటేషన్ పద్దతిలో కుర్రాళ్లను ప్రోత్సహిస్తూ లైనప్‌ను పటిష్టం చేశాడు. అంతే కాదు రోహిత్ శర్మతోతో సమన్వయంతో జట్టును ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఆ తర్వాత శ్రీలంక గడ్డపై ఆసియా కప్ విజేతగా నిలిపాడు. అయితే సొంతగడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ సేన ఆఖరి మెట్టుపై తడబడి ఆస్ట్రేలియాకు ట్రోఫీ అప్పగించింది. ఆ ఓటమితో ద్రవిడ్ ఇక కోచ్‌గా ఉండకూడదని డిసైడ్ అయ్యాడు. అతడి పదవీ కాలం 2023 వన్డే ప్రపంచ కప్ వరకూ ఉండేది. అయితే టీ 20 ప్రపంచ కప్-2024 దృష్ట్యా అతడిని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీనికి రాహుల్ కూడా అంగీకరించాడు. టీ 20 ప్రపంచ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న దదుపరి ద్రవిడ్ పదవీ కాలం ముగుస్తోంది. ఇక ఆ తర్వాత రోహిత్, ద్రవిడ్ అనుకున్నట్లుగానే కరేబియన్ గడ్డపై టీ 20 వరల్డ్ కప్ గెలిచి చూపించారు. దీంతో హెడ్ కోచ్ పదవి నుండి గౌరవంగా వైదొలగాడు. ఇక కొత్త హడ్ కోచ్ కోసం ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంటర్వ్యూలు నిర్వహించింది. హెడ్ కోచ్ పదవికి దాదాపు ఎంపిక చేసినా, ఇంకా దాన్ని ప్రకటించ లేదు.

# లంక టూర్‌కు హార్ధిక్, రాహుల్‌కు టీమిండియా పగ్గాలు!

## 27 నుండి అగస్టు 7 వరకూ టి20, వన్డేలు



**ఢిల్లీ:** టీమిండియా ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలో పర్యటిస్తోంది. ఇది ముగిసిన వెంటనే భారత్ జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 27వ తేదీన జరగనున్న టీ 20తో శ్రీలంకలో భారత్ టీమిండియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిథ్య శ్రీలంక జట్టుతో మూడు టీ 20లు, మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ క్రమంలో శ్రీలంక టూర్‌కు రెండు వేర్వేరు జట్లను వచ్చే వారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ముఖ్యంగా లంకతో వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, క్రికెటర్లు విరాట్ కోహ్లి, జస్ప్రిత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. దీంతో లంకతో టీ 20ల్లో హార్ధిక్ పాండ్యాకు, వన్డే సిరీస్‌లో కెఎల్ రాహుల్‌కు టిమిండియా పగ్గాలు అప్పగించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కెప్టెన్సీ పోటీలో శుభమాన్ గిల్ కూడా ఉన్నాడు. కాగా సిరీస్‌లో భాగంగా మొదట టీ 20 జూలై 27వ తేదీన, చివరి రెండు మ్యాచ్‌లు జూలై 28, 30 తేదీల్లో జరుగుతాయి. ఈ టీ 20 సిరీస్ అనంతరం అగస్టు 2, 4, 7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడనుంది. టీ 20 సిరీస్‌లో భాగంగా ఫస్ట్ మ్యాచ్ జూలై 27వ తేదీన, సెకండ్ మ్యాచ్ 28వ తేదీన, థర్డ్ మ్యాచ్ 30వ తేదీన, వన్డే సిరీస్‌లో భాగంగా అగస్టు 2వ తేదీన మొదటి మ్యాచ్, 4వ తేదీన రెండవ మ్యాచ్, 7వ తేదీన మూడో వన్డే మ్యాచ్ జరగనున్నాయి. భారత్ కాలమాన ప్రకారం టీ 20 మ్యాచ్‌లన్నీ సాయంత్రం 7.30 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఆరు మ్యాచ్‌లకు వేదికలను ప్రకటించాల్సి ఉంది. శ్రీలంక జట్టుక వనిందు హసరంగా కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఇక భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. శ్రీలంకతో తలపడే టీమిండియా జట్టుకు హార్ధిక్ పాండ్యా, శుభమాన్ గిల్, రాహుల్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.

# పెరిగిన జీవితబీమా ప్రీమియంలు!

**ముంబై, జూలై 9:** దేశంలో బీమా చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. దాదాపు ప్రతి దానికి బీమా ఉంది. దీంతో బీమా రంగంలోకి అనేక కంపెనీలు అడుగుపెడుతున్నాయి. అయితే పాలసీ ప్రీమియాలను కూడా కంపెనీలు పెంచుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం దాదాపు 23శాతం పెరిగింది. జీవిత బీమా కంపెనీలలో, దేశంలోని అతిపెద్ద కంపెనీ ఎల్ఐసి కొత్త వ్యాపార ప్రీమియంలో అత్యధికంగా 28శాతం పెరిగింది. ప్రభుత్వరంగ ఎల్ఐసితో పాటు ప్రైవేట్ రంగ జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం కూడా 14.6శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల మొదటి సంవత్సరం ప్రీమియం వార్షిక ప్రాతిపదికన దాదాపు 23శాతం పెరిగింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం, న్యూ బిజినెస్ ప్రీమియం వార్షిక ప్రాతిపదికన 22.91 శాతం పెరిగింది. ఇది 2025 మొదటి త్రైమాసికంలో రూ.89,726.7 కోట్లకు పెరిగింది. ఇది 2024 మొదటి త్రైమాసికంలో రూ.73,004.87 కోట్లుగా ఉంది. గ్రూప్ ప్రీమియం పెరుగుదల ఆధారంగా జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 28.11 శాతం పెరుగుదలతో రూ.57,440.9 కోట్లు ఆర్జించింది. గ్రూప్ ఇన్సూరెన్స్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఎల్ఐసి, 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో గ్రూప్‌సింగిల్ ప్రీమియం ద్వారా రూ.44,671.86 కోట్లు ఆర్జించినట్లు డేటాను బట్టి తెలుస్తోంది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 33.49శాతం పెరిగింది. ఇంకోవైపు ప్రైవేట్ బీమా కంపెనీల న్యూ ఇయర్ ప్రీమియం 14.62 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో 28,167.66 కోట్ల రూపాయల నుంచి 32,285.8 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం 13శాతం పెరిగి 7,032.69 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా 23.5 శాతం పెరిగి రూ.3,768.55 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 9.19శాతం, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ 17.78శాతం, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ 11.87శాతం వృద్ధిని నమోదు చేశాయి. బీమా రంగంలో ప్రస్తుతం ఎల్ఐసి మార్కెట్ వాటా 64శాతంగా ఉంది.





# హల్దీరామ్స్‌లో బ్లాక్ స్టోన్ వాటా కొనుగోలు!

**ముంబై, జూలై 9:** ప్రముఖ పెట్టుబడి సంస్థ బ్లాక్ స్టోన్ దేశంలోని అతి పెద్ద సావరీస్, స్నాక్స్ కంపెనీ హల్దీరామ్స్‌లోవాటా కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. రూ.70వేల కోట్ల విలువతో ఉన్న వ్యాపారంలో నియంత్రణ వాటా కోసం చర్చలు జరుగుతోన్నాయని కూడా తెలుస్తోంది. బ్లాక్‌సోన్, కన్సార్టియం భాగస్వాములు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, సింగపూర్‌కు చెందిన జిఐసి-బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఫండ్స్ మద్దతుదారులు గత కొన్ని నెలలుగా హల్దీరామ్స్ యజమానులైన అగర్వాల్ కుటుంబానికి చెందిన ఢిల్లీ, నాగ్‌పూర్‌కు చెందిన సభ్యులతో చర్చలు జరుపుతున్నారు. ఈ కొనుగోలుకు సంబంధించిన డీల్ ఖరారైతే, హల్దీరామ్ రూ.70వేల కోట్ల విలువను పొందవచ్చు. ఇంతకుముందు ఖరీదైన వాల్యుయేషన్ కారణంగా చర్చలు ప్రారంభమయ్యాయి. బ్లాక్‌స్టోన్ కన్సార్టియం స్నాక్ మేకర్‌లో 76శాతం వరకు వాటాను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోందని ఒక సంస్థ మే 14న నివేదించింది. గత కొన్ని వారాలుగా హల్దీరామ్ ప్రమోటర్లు, బ్లాక్‌స్టోన్ మధ్య చర్చలు మరోసారి ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఒక ఒప్పందం కార్యరూపం దాల్చినట్లయితే, ఇది ఇప్పటివరకు భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ కొనుగోలు అవుతోంది. హల్దీరామ్ ప్రమోటర్లు కూడా ఐపిఓ ద్వారా వాటాలను విక్రయించే ఆలోచనలో ఉన్నందున బ్లాక్‌స్టోన్‌తో చర్చలు విచ్ఛిన్నం కావచ్చని తెలుస్తోంది. హల్దీరామ్ స్నాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హల్దీరామ్ ఫుడ్స్ ఇంటర్నేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లను హల్దీరామ్ స్నాక్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం చేస్తున్నారు. కొత్త కంపెనీలో ఢిల్లీ బ్రాంచ్ 56శాతం వాటాను కలిగి ఉండగా, నాగ్‌పూర్ బ్రాంచ్ 44శాతం వాటాను కలిగి ఉంటుంది. ఈ విలీనానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుంది. గత నెలలో అగర్వాల్ కుటుంబం కూడా తన వ్యాపారం ఐపిఓను తీసుకు రావాలని ఆలోచిస్తున్నట్లు కూడా తెలిసింది.



# మారుతి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు

**ముంబై, జూలై 9:** దేశంలోని అతి పెద్ద ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకీ స్టాక్ మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో భారీగా పెరిగింది. జూలై 9, 2024 సెషన్‌లో మారుతి సుజుకి స్టాక్ 7శాతం పెరిగి రూ.856 పెరిగి రూ.12,959.59కి చేరుకుంది. హైబ్రిడ్ కార్ల రిజిస్ట్రేషన్‌పై పన్నుకు సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మారుతి స్టాక్ పెరిగింది. ఉత్తరప్రదేశ్‌లో పర్యావరణానికి మేలు చేసే హైబ్రిడ్ కార్లపై రిజిస్ట్రేషన్ పన్నును పూర్తిగా రద్దు చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉత్తర ప్రదేశ్‌లో హైబ్రిడ్ కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాష్ట్రంలో విక్రయించే చిన్న నుంచి పెద్ద హైబ్రిడ్ కార్ల ధరలు రూ.50 వేల నుంచి రూ.3.50 లక్షల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హైబ్రిడ్ కార్లపై ఎక్కువ దృష్టిసారించిన మారుతి సుజుకికి పెద్ద ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. కంపెనీకి చెందిన హైబ్రిడ్ కార్లు చౌకగా ఉంటే, అమ్మకాలు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో కంపెనీ లాభాలు పెరిగే అవకాశం కూడా ఉంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మారుతి సుజుకి స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. గత సెషన్‌లో ఈ షేరు రూ.12,104 వద్ద ముగిసింది. ఇది మంగళవారం సెషన్‌లో రూ.12,325 వద్ద ప్రారంభమై, 7శాతం పెరిగి రూ.12,960కి చేరుకుంది. మారుతి సుజుకి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు దాటింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో మార్కెట్లో ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోకి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 391.26 పాయింట్లు పెరిగి 80,351.64 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 112.65 పాయింట్లు పెరిగి 24,433.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీల షేర్లు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 85.47, బంగారం ఔన్సు ధర 2370 డాలర్ల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

# రైల్వే స్టాక్స్ రయ్..రయ్

**ముంబై, జూలై 9:** కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిసారిస్తోంది. ముఖ్యంగా రవాణాకు సంబంధించి రోడ్లు, రైల్వేలపై ఖర్చు పెడుతోంది. దీంతో రైల్వేసంబంధిత కంపెనీల స్టాక్స్ జోరుగా ట్రేడవుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) షేర్లు భారీగా పెరిగాయి. 15శాతంకంటే ఎక్కువగా పెరిగింది. ఐఆర్ఎఫ్‌సి షేరు తొలిసారిగా రూ.200పైన కొనసాగింది. జూలై 23, 2024న సమర్పించే బడ్జెట్‌లో ప్రభుత్వం రైల్వేలకు భారీ నిధులు కేటాయించే అవకాశం ఉందని వార్తలు రావడంతో రైల్వే స్టాక్‌ల్లోర్యాలీ కనిపిస్తోంది. మంగళవారం ట్రేడింగ్ అన్ని ప్రభుత్వ పిఎస్‌యు రైల్ స్టాక్స్ పెరుగుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ స్టాక్ 16శాతం కంటే ఎక్కువనే పెరిగి రూ.568 వద్ద జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఒక నెలలో 50శాతం, ఆరు నెలల్లో 200శాతానికి పైగా స్టాక్ పెరిగింది. మూడు సంవత్సరాలలో స్టాక్ 16 రెట్లు పెరిగింది. ఐఆర్ఎఫ్‌సి స్టాక్‌లో కూడా బలమైన పెరుగుదల కనిపిస్తోంది. తొలిసారిగా ఐఆర్ఎఫ్‌సి షేర్లు రూ.200దాటి రూ.206కు చేరాయి. ఐఆర్ఎఫ్‌సి షేర్లు 2024లో 101 శాతం రాబడిని ఇచ్చాయి. రెండు సంవత్సరాల్లో స్టాక్ 9 రెట్లు పెరిగింది. ఇర్కాన్ ఇంటర్నేషనల్ షేర్లు జీవిత కాల గరిష్టస్థాయి రూ.334 వద్ద కొనసాగింది. బిఇఎంఎల్ 3.36 శాతం పెరిగి 5236 రూపాయల వద్ద, రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 3.28 శాతం వృద్ధితో కొనసాగుతోంది. టెక్స్‌మాకో రైల్‌షేర్ 4.50 శాతం పెరుగుదలతో 285 రూపాయల వద్ద ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను జూలై 23న సమర్పించనున్నారు. ఈ సంవత్సరం 10వేల కొత్త రైలు కోచ్‌లతో పాటు 2500 ప్యాసింజర్ కోచ్‌లను తీసుకు రానున్నట్లు రైల్ మంత్రి ప్రకటించిన విషయం విదితమే.



# ఫండ్స్‌లోకి రూ.40వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూలై 9:** గతకొద్ది కాలంగా మార్కెట్లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. అధిక రాబడి, ఇన్వెస్ట్ చేసిన అమౌంట్ వేగంగా రెట్టింపు కావడం, పెట్టుబడి ప్రాసెస్ కూడా సులభంగా ఉండడంతో ప్రజలు పెద్దఎత్తున ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) జూలై 9న విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరుకున్నాయి. అంతకుముందు మే నెలలో ఇన్‌ఫ్లోల విలువ రూ.34,697 కోట్లుగా ఉంది. అదే ఏప్రిల్ నెలలో రూ.18,917 కోట్లుగా నమోదయ్యాయి. మొత్తంగా జూన్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.61.16 లక్షల కోట్లకు చేరాయని డేటా చూపించింది. అదే సమయంలో డెట్ మ్యూచువల్ ఫండ్స్ పరంగా, మేలో రూ.42,295 కోట్ల ఇన్‌ఫ్లోతో పోలిస్తే మొత్తం అవుట్‌ఫ్లో రూ.1,07,357 కోట్లుగాఉంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ల ప్రజలకు అవగాహన ఉండడం, పరిశ్రమల వృద్ధి, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల కంటే బాగా రాణిస్తుండడం, మార్కెట్లుర్యాలీ చేస్తుండడం వల్ల లాంగ్ టర్మ్‌లో అధిక రాబడి కోసం ప్రజలు ఈక్విటీ ఫండ్స్‌లోకి పెద్ద ఎత్తున నికర పెట్టుబడులు పెడుతున్నారని కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్ నేషనల్ హెడ్, సేల్స్, మార్కెటింగ్ అండ్ డిజిటల్ బిజినెస్ మనీష్ మెహతా అన్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.